శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తిక మాసం సందర్భంగా సోమవారం రాత్రి కోటమండపం వద్ద ఆకాశదీపాన్ని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సంకల్పం చేయగా ఇఓ కె వి సాగర్‌బాబు దీపం వెలిగించి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి సతీమణి బియ్యపు వాణి టెంకాయ కొట్టి ఆకాశ దీపం కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కార్తిక మాసం శివుని ఆలయంలో దీపం పెడితే మంచిదనే నమ్మకం ఉంది. దాంతో మొదటి రోజు నుంచే ఆల యంలో దీపాలు వెలిగించటం మొదలు పెట్టారు. సోమవారం రావటంతో ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది. కార్తీకమాసం శివకేశవులకి ప్రీతిపాత్రం ఈమసంలో దేశంలో నలుమూలలా ఉన్న ఆలయాల్లో రుద్రాభిషేకాలు, లక్షబిల్వార్చనలు, రుద్రపూజలు విశేషంగా జరుపుతారు. విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు అనుగ్రహించి వారి అభీష్టాలు నెరవేర్చుతాడని నమ్మకం. అందుకే స్వామికి 'అశుతోషుడు' అన్న పేరు వచ్చింది. 'అభిషేక ప్రియ శివః' శివునికి అలంకారాలతో రాజోపచారాలతో, నైవేద్యములతో పనిలేదు. మనస్సులో భక్తి ఉంచుకుని శివుడిని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతిపాత్రుడవుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలిగిస్తుంది. ఈమాసంలో శివార్చన చేసే వారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివునిని బిల్వపత్రాలు(శ్రీవృక్ష పత్రములు)తో పూజించిన స్వర్గంలో లక్ష సంవత్స రాలు జీవించవచ్చును ప్రతీతి. ప్రదోషకాలంలో పరమేశ్వరుడు, ఏకకాలంలో రెండు రూపాలని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతీ, కుడిభాగాన పరమేశ్వర రూపంగా అర్ధనారీశ్వరునిగా దర్శనమిచ్చే సమయమే ప్రదోషకాలంగా చెప్పబడుతుంది. తులసీ దళాలతో శ్రీమహా విష్ణువుని కార్తీకమాసంలో పూజిస్తే ముక్తిదాయకం. ఈమాసంలో విష్ణువు దామోదర నామంతో పిలవబడుతాడు. 'కార్తీక దామోదర ప్రీత్యర్థం' అని ఈ మాసాన వ్రత దీక్ష ఆచరించాలి. తులసి చెంత హరిపూజ పుణ్యప్రదం. సత్యనారాయణవ్రతం, విష్ణుసహస్రనామపారాయణం చేయడం శ్రేష్టం. శివానుగ్రహానికి, విష్ణువు అనుగ్రహానికి ఈమాసం ఎంతో మంచిది. ఈమాసం మొదటి నుంచి సూర్యోదయానికి పూర్వమే నదీస్నానం అత్యంత ఫలప్రదం. కార్తీకనదీ స్నాన విషయంలో ఆరోగ్యసూత్రం కూడా ఇమిడి ఉంది. నదీజలాలు కొండలలోను, కోనలలోను, చెట్టుపుట్టలను తాకుతూ ప్రవహిస్తాయి. అలా ప్రవహించడం ద్వారా ఎన్నో వనమూలికల రసం నదీ జలాల్లో కలుస్తుంది. ఈమాసంలో గృహిణులు, యువతులు వేకువనే స్నాం చేసి తులసికోట ముందు దీపారాధన చేసి గౌరీదేవిని పూజిస్తే ఈశ్వరాను గ్రహంతో సౌభాగ్యాన్ని, సకల శుభాలను పొందుతారు.

కార్తీకమాసం మొదలు నుంచే 'ఆకాశదీపం' ప్రారంభమవుతుంది. ఉభయ సంధ్యలలో గృహమునందు, పూజా మంది రంలోను, తులసి సన్నిధిలోను, ఆలయాల్లోను దీపా రాధన, ఇహ, పర సౌఖ్యాలను కలగ జేస్తుంది. ఈమాసం దీపారాధనకి ప్రశస్త్యం. దీపమందు ఆవునెయ్యి ఉత్తమం. మంచి నూనె మధ్యమం. ఏకాదశి అత్యంత విశేషమైనది. ఉత్థానైకాదశి కార్తీకశుద్ధ ద్వాదశి కార్తీక పౌర్ణమి వంటి రోజులు ఎంతో ప్రసిద్ధి.

## తిరుమల సమాచారం



### కల్పవృక్షవాహనసేవలో కళాబృందాల విన్యాసాలు

**తిరుపతి,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారికి జరుగుతున్న కార్తీకమాస బ్రహ్మోత్సవాల్లో సోమవారం కల్పవృక్షవాహనం ముందు వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమతమ అద్భుత విన్యాసాలను ప్రదర్శించారు. టిటిడి డిపిపి ఆధ్వర్యంలో 11 కళాబృందాల్లోని కళా కారులు సంగీత, నృత్యప్రదర్శనలతో అలరిం చారు. తిరుపతి ఎస్వీసంగీత నృత్యకళాశాల విద్యార్థులు వివిధ దేవతామూర్తుల అలంకరణలతో, పలు అన్నమయ్య సంకీర్తనలకు చక్కటి కూచిపూడి నృత్యప్రదర్శన చేశారు. తిరుపతికి చెందిన మహిళలు కోయడాన్స్(ఎరుకుల సానివేషధారణలో),
నెల్లూరు గురుకృప కళాక్షేత్రంకు చెందిన కళాకారులు లక్ష్మీకాంతం నృత్యరూపకం ,తమిళనాడు సేలంకు చెందిన కళాకారులు వీరనాట్యం, గోపికనృత్యం, మేల విన్యాసం, వైలాట్యం, రిబ్బన్‌డ్యాన్స్, నెమలి డ్యాన్స్‌తో భక్తులను ఆకట్టుకున్నారు.

### నేడు లక్ష్మీకాసుల హారం ఊరేగింపు

**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం నుండి దేవేరి పద్మావతిఅమ్మవారికి లక్ష్మీకాసుల హారం పంపే శోభాయాత్ర ఊరేగింపు మంగళవారం ఉదయం తిరుమల నుండి మొదలవుతుంది. ప్రతి ఏటా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో గజవాహనం, గరుడవాహనసేవలకు సాక్షాత్తు శ్రీనివాసుడికి ఉన్న ఆభరణాల్లో విశిష్టమైనది, ప్రత్యేకత వున్న లక్ష్మీకాసుల హారాన్ని అమ్మవారికి పంపి అలంకరించడం పరిపాటి. ఈ సంప్రదాయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు పాటిస్తూ మంగళవారం ఉదయం ఆలయంలో శ్రీనివాసుడి మూల విరాట్టు పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 8గంటలకు తిరుమల ఆలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి తిరుచానూరుకు చేరుతారు. ఇక్కడ టిటిడి అధికారులు ఈ లక్ష్మీకాసులహారాన్ని పద్మావతి



అమ్మవారికి చేర్చి పద్మావతిఅమ్మవారికి నేటిరాత్రికి జరిగే గజ వాహనం,రేపు రాత్రికి జరిగే గరుడవాహనంలోఅలంకరిస్తారు.



### ఆల్ ఇండియా మెడికల్ సైన్స్ ఫలితాల్లో 304 ర్యాంక్ సాధించిన పవిత్ర

**రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి గ్రామానికి చెందిన ముప్పన పవిత్ర ఆల్ ఇండియా మెడికల్ సైన్స్ (ఎయిమ్స్) ఎం.డి.ఎంట్రన్స్ పరీక్షల్లో ఈనెల 11 తేదీన వెలువడిన ఫలితాల్లో 99.5 మార్కులను సాధించి ఆల్ఇండియాలో 304 ర్యాంక్‌తో ప్రతిభను చాటింది. హైద్రాబాద్ ఉస్మానియా వైద్య కళాశాలలో యం.బి.బి.యస్.చదువు పూర్తి కావడం జరిగిందని ముప్పన కేశవ్ తెలిపారు. డిల్లీ ఎయిమ్స్ వైద్య కళాశాలలో గైనకాలజీ చదవడం తన ఆశయమని పవిత్ర అన్నారు. రాజవొమ్మంగి గ్రామ రైతు కుటుంబమైన ముప్పన అమర్నాథ్, హైమావతి దంపతుల మొదటి సంతానమైన పవిత్ర ప్రాథమిక విద్యాభ్యాసం రాజవొమ్మంగిలో జరిగింది. తదుపరి రాజహేంద్రవరంలో చదువు కొనసాగింది. మండలంలో అన్ని గ్రామాలవారికి ముప్పన వారి కుటుంబం సుపరిచితులు. పవిత్రకు మండలంలో పలువురు అభినందనలు తెలిపారు.

## నేటి నుండి శతకోటి లలిత కుంకుమార్చనతో మహాశక్తి యాగం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :** మండలంలోని రమణయ్యపేట శ్రీపీఠంలో కొలువైన శ్రీ ఐశ్వర్యాంబికా సమేత సుందరేశ్వర స్వామి గోశాల ప్రాంగణంలో పూజ్యశ్రీ దయానంద స్వామి ఆశీస్సులతో స్వామి పరిపూర్ణానంద ఆధ్వర్యంలో దేశ చరిత్రలో మొట్ట మొదటిసారిగా కార్తీకమాసం చివరి వరకూ మహాశక్తి యాగం నిర్వహిస్తున్నట్లు స్వామి పరిపూర్ణానంద పేర్కొన్నారు. సోమవారం యాగశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో స్వామి పరిపూర్ణానంద యాగం యొక్క విశిష్టతను, సుమారు పదివేల భక్తులచే నిర్వహించే శతకోటి లలిత కుంకుమార్చన గురించి వివరాలను విలేఖరులకు వెల్లడించారు. ఈ సమావేశంలో స్వామిజీ మాట్లాడుతూ శ్రీ పీఠం వేదికగా వందకోట్ల కుంకుమ అర్చన దేశంలోనే జరగడం, బగలాముః దేవతను దేశచరిత్రలో ఇది ఒక మైలు రాయిగా నిలుస్తుందన్నారు. ముప్పై రోజుల పాటు అమ్మవారి దీక్ష తీసుకుని ఉదయం 8గంటల నుండి మహాశక్తి యాగం మొదలుపెట్టి అమ్మవారికి 27 నక్షత్రాలకు శాంతి, అతి రుద్రయాగం జరుగుతుందని, అమ్మవార్లను ఆవాహనం చేసి జపం, తర్పణం, హోమాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతీరోజూ సాయంత్రం 7గంటల నుండి 8గంటల వరకు బగలామాత అమ్మవారికి 41 రకాల వనమూలికలతో హోమం నిర్వహిస్తామని తెలిపారు. కార్తీకమాసం ముప్పై రోజుల పాటు ప్రతీరోజూ సాయంత్రం గోమయంతో ప్రత్యేకంగా తయారు చేసిన ప్రమిదలను ఉపయోగించి కోటి దీపార్చన దృఢ సంకల్పంతో చేసున్నామని తెలిపారు. ప్రతీరోజూ కుంకుమార్చన అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాదాన్ని వితరణ చేయడం జరుగుతుందన్నారు. ఈ యాగంలోరాష్ట్రం నలుమూలల నుండి పీఠాధిపతులు, స్వామీజీలు పాలొంటారన్నారు. దేశ ంలోని ఏడుపాయల నుండి సేకరించిన గంగను తీర్థప్రసాదంగా భక్తులకు ఇచ్చేందుకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు.

మానవ ప్రయత్నాలకు అతీతంగా మానవాళికి మేలు జరగాలని ఈ కోటి కుంకుమ అర్చన యాగం చేయాలని సంకల్పించమని అన్నారు.

దైవ బలంతో మాత్రమే ఈ యాగం పూర్తి స్థాయిలో సఫలీకృతం అవుతుందన్నారు. ఈ యాగం కాకినాడలో నిర్వహించడం కాకినాడ ప్రజలు చేసుకున్న పూర్వజన్మ సుకృతం అన్నారు.

మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు కాకినాడ భానుగుడి సెంటర్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి ఊరేగింపుగా ఉత్సవ మూర్తులను తీసుకుని రావడం జరుగుతుందన్నారు.

లోక కళ్యాణార్థం,
సకల దోష నివారణకు, అఖండ శక్తి ప్రాప్తికి నిర్వహించే శతకోటి లలిత కుంకుమార్చన ,

మహాశక్తి యాగంలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.

## నేటి నుంచి శ్రీకాళహస్తిలో కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన - కార్తీక దీపం ఏర్పాటు

**శ్రీకాళహస్తి,నవంబర్ 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నేటి నుంచి (మంగళవారం) స్వయంభుగా వెలసిన వాయులింగేశ్వరునికి కోటి బిల్వార్చన,దేవేరిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి కోటి కుంకుమార్చన, సాయంత్రం కార్తీక దీపం వెలిగించటం జరుగుతుందని ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు సోమవారం తెలిపారు. సోమవారం కార్తీక మాసం ప్రారంభానికి ముందు సామూహిక కేదార గౌరీ వ్రతం నిర్వహించటం ఆనవాయితి అని ఈ మేరకు సోమవారం నిర్వహించిన సామూహిక కేదార గౌరీ వ్రతానికి భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారని, మహిళా భక్తులు మనోభావాలకు అనుగుణంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో చేపట్టామని వేల మంది భక్తులు వచ్చిన ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనాలు జరిగాయని వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పంచ భూతలింగాల్లో మనిషికి ఆయువు పట్టు అయిన వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంగా విరాలజిల్లుతుందన్నారు. 12 సంవత్సరాల క్రితం ఈ ఆలయంలో స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి లక్ష కుంకుమార్చన చేపట్టుటకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఆలయంలో నిత్యం ధార్మికతతో పునీతం కావాలన్న లక్ష్యంతో చైర్మెన్ ఆదేశాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నామని ఇఓ వివరించారు. సాధారణంగా కార్తీక మాసంలో శివాలయాలకు భక్తులు విశేషంగా వస్తారని అంతేకాక శివాలయంలో దీపం వెలిగిస్తే ఎంతో పుణ్యం వస్తుందని, ప్రయోజనకరంగా ఉంటుందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆది నుంచి దీపాలు వెలిగించే సంప్రదాయం ఉందన్నారు. ఈ ఏడాది కార్తీక మాసం పురస్కరించుకొని స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చనలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ మేరకు మంగళవారం నుంచి ఆలయంలో స్వామి అమ్మవార్లకు కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చన నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 12న స్వర్ణమ్మకు నదీ హారతులివ్వటానికి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నదీ హారతులను స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో అమలు చేస్తున్నామని ఈ ఏడాది భారీ ఎత్తున నిర్వహించుటకు చర్యలు చేపట్టినట్లు ప్రతిపాదించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో 2012లో స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చన నిర్వహించినట్లు రికార్డుల్లో ఉందని చైర్మెన్ వివరించారు. అయితే చైర్మెన్ శ్రీనివాసులు ప్రతిపాదనపై స్పందించిన ఆలయార్చకులు, స్థలపతి,ప్రధానార్చకులు సూచిస్తూ ఈ మహత్తర కార్యక్రమం జరగాలంటే కనీసం వందమంది రుత్వికులు కావాలని అలాగే వేదపండితుల సారధ్యంలో పది రోజులు పడుతుందని వివరించగా అందుకు ఇఓ కెవి సాగర్ బాబు ఆమోదించారు. కార్తీక మాసం మహిళా భక్తు లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తెల్లవారు జాము 4గంటల నుంచే దర్శనాలు, మహిళా భక్తులకు కార్తీక దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక స్థలం కేటాయించాలని చైర్మెన్ సూచించారు. ఈ నెల 17న నాగుల చవితి సందర్భంగా ఆలయం ప్రత్యేక కార్య క్రమాలు ఏర్పాటు చేసినట్లు చైర్మెన్ వివరించారు.

## విజయవాడలో దీపావళికి హాల్‌చల్ చేసిన బంగారు మిఠాయిలు

**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** జిహ్వా కో రుచి,ఉంటే ఆహార పదార్థాల తయారీదారులు ఆ అభిరుచికి అనుగుణంగా వ్యాపార ప్రపంచంలో వింతలు సృష్టిస్తారు. కొనుగోలుదారులను ఆకట్టుకుంటారు. ప్రస్తుతం గత రెండు రోజులనుంచి విజయవాడ నగరంలో దీపావళి సందర్భంగా స్వీట్స్‌కు ఉండే డిమాండ్‌కు అనుగుణంగా మిఠాయి వ్యాపారులు నగరంలో నూతన తీపి పదార్థాన్ని అందుబాటులోకి తెచ్చారు.అవి బంగారం స్వీట్లు. వీటి రూ.వేలల్లో ఉన్నా,తీపి ప్రియులు వీటిపై ఆసక్తి చూపారు. దీపావళికి బాణా సంచాతో పాటు తీపి పదార్థాలకు డిమాండ్ ఉంటుంది.
బంధువులకు,మిత్రులకు తీపి పదార్థాలను అంటే స్వీట్లు ఇస్తారు.విజయవాడలో దీపావళికి రకరాల స్వీట్లును మిఠాయి వ్యాపారులు అందుబాటులో ఉంచుతారు.కీలకంగా వారు తయారు చేసే మిఠాయిలు ఏటా ఒక ప్రత్యేకత ఉంటుంది.ఇందుకోసం ఉత్తరాది రాష్ట్రాలనుంచి స్వీటుతయారీదారులను ఇక్కడకు రప్పిస్తారు. వారిలో కీలకంగా బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుంచి వచ్చేవారు అధికంగా ఉంటారు.ఈ ఏడాది వినూతన్నంగా బంగారు స్వీట్లు తీసుకుని వచ్చారు.


## CSB Bank

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders in general are hereby informed that on account of non-repayment of Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non- recourse" basis through e-auction portal https://gold.samil.in on 20th November 2023 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed off by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 09-11-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 601 | JAGGAMPETA | GADDE RAMBABU | 4492697 | 1 | 96633.41 | 21 |
| 602 | JAGGAMPETA | SAIK AHMED VALLI | 4494468 | 2 | 211819.94 | 45.8 |
| 603 | JAGGAMPETA | VADLAPATI JAYABABU | 4494537 | 1 | 97892.17 | 21.3 |
| 604 | JAGGAMPETA | PAVIDISHETTI SAI CHANDRA | 4495842 | 1 | 36240.18 | 8 |
| 605 | JAGGAMPETA | KUPPA DURGAPRASAD | 4499364 | 2 | 96291.66 | 20.9 |
| 606 | JAGGAMPETA | VALLI MANGA | 4500008 | 1 | 17818.28 | 3.9 |
| 607 | JAGGAMPETA | KAKKALA DEVI | 4501259 | 1 | 49138.42 | 11.1 |
| 608 | JAGGAMPETA | VATTIKUTI SEETHA MAHALAXMI | 4505144 | 1 | 78546.25 | 17.6 |
| 609 | JAGGAMPETA | KODUKULAPUDI PRUDVI | 4505985 | 1 | 96031.52 | 21 |
| 610 | JAGGAMPETA | GEDDAMURI VENKATESWARARAO | 4507403 | 1 | 291800.85 | 63.2 |
| 611 | JAGGAMPETA | SREEMANTHULA VISHNUMURTY | 4510435 | 2 | 254793.67 | 55.1 |
| 612 | JAGGAMPETA | ALUGOLU NAVEEN KUMAR | 4511396 | 2 | 162169.55 | 35.3 |
| 613 | JAGGAMPETA | MUNTA ESWARARAO | 4514403 | 1 | 65508.14 | 14.5 |
| 614 | JAGGAMPETA | PANDI VEERA VENKATESWARARAO | 4518151 | 1 | 100307.61 | 21.6 |
| 615 | JAGGAMPETA | SURLA CHINNA NAGARJUNA DORA | 4519573 | 1 | 113796.83 | 24.8 |
| 616 | JAGGAMPETA | JOKA VIJAY | 4543193 | 1 | 108121.72 | 23.5 |
| 617 | JAGGAMPETA | DUNNA SURESH | 4545339 | 1 | 285525 | 62 |
| 618 | JAGGAMPETA | RAYUDU ASHOK KUMAR | 4564854 | 1 | 14538.43 | 3.2 |
| 619 | JAGGAMPETA | MANCHIKANTI VENKATESWARARAO | 4568179 | 1 | 74718.92 | 16.3 |
| 620 | JAGGAMPETA | KANTAMREDDY VEERABABU | 4586969 | 1 | 24491.71 | 5.5 |
| 621 | JAGGAMPETA | KORRAPU CHINNAYYA | 4595906 | 1 | 123310.5 | 26.5 |
| 622 | JAGGAMPETA | SHAIK ABDUL RAHEEM | 4596207 | 1 | 144367.46 | 31.4 |
| 623 | JAGGAMPETA | GANDI VEERA VENKATA LAKSHMI | 4597090 | 1 | 25542.95 | 5.5 |
| 624 | JAGGAMPETA | MARRI CHITTIMMA | 4597528 | 2 | 200799.17 | 45.7 |
| 625 | JAGGAMPETA | CHEVA VEERA BHADRARAO | 4598411 | 1 | 55546.11 | 12 |
| 626 | JAGGAMPETA | DIDDI MURALI KRISHNA | 4599247 | 1 | 74333.52 | 16 |
| 627 | JAGGAMPETA | THAMMANA LAKSHMANUDU | 4599281 | 2 | 287905.17 | 62.56 |
| 628 | JAGGAMPETA | KATTU RAJA | 4601228 | 1 | 58723.7 | 12.8 |
| 629 | JAGGAMPETA | THAGARAMPUDI BRAHMALAKSHMI | 4602093 | 1 | 330046.43 | 71.3 |
| 630 | JAGGAMPETA | KOTA PREM SAGAR | 4602643 | 1 | 111736.83 | 24.3 |
| 631 | JAGGAMPETA | YALLA SURESH | 4606134 | 1 | 45333.9 | 9.8 |
| 632 | JAGGAMPETA | GUBBALA NAGARJUNA | 4606975 | 1 | 90042.56 | 19.5 |
| 633 | JAGGAMPETA | PADUCHURI DURGA PRASAD | 4609792 | 3 | 333741.97 | 73.4 |
| 634 | JAGGAMPETA | ATHAM VENKATESH | 4615591 | 1 | 40662.22 | 8.9 |
| 635 | JAGGAMPETA | JEERI SIVA PARVATHI | 4616176 | 1 | 54863.12 | 12 |
| 636 | JAGGAMPETA | DIMMITHI RAJU | 4616234 | 4 | 167749.63 | 36.3 |
| 637 | JAGGAMPETA | BATTULA GANGADHAR | 4617060 | 1 | 67919.58 | 14.8 |
| 638 | JAGGAMPETA | MEKA JOHN SUDHAKAR | 4617080 | 1 | 72257.71 | 15.7 |
| 639 | JAGGAMPETA | BASHAPANGU RAMESH | 4620076 | 1 | 87410.16 | 19.5 |
| 640 | JAGGAMPETA | PITHANI SARATH | 4620958 | 1 | 94943.02 | 20.5 |
| 641 | JAGGAMPETA | KOLAMURI VEERABHADRARAO | 4620969 | 1 | 54658.63 | 11.8 |
| 642 | JAGGAMPETA | THOTA BHASKARARAO | 7401135 | 1 | 27666.8 | 6 |
| 643 | JAGGAMPETA | BANDARU VISHNU | 7427022 | 2 | 214550.22 | 47 |
| 644 | JAGGAMPETA | THOTTIPUDI NAGESWARA RAO | 7444012 | 2 | 307810.1 | 66.7 |
| 645 | JAGGAMPETA | KANDULA LOVA GANGADHAR | 7447787 | 1 | 70616.88 | 15.3 |
| 646 | JAGGAMPETA | THOTTIPUDI VENKATA LAVANYA | 7494416 | 2 | 507528.88 | 109.8 |
| 647 | JAGGAMPETA | THOLETI VENKATA LAKSHMI | 7497522 | 1 | 62687.24 | 13.7 |
| 648 | JAGGAMPETA | KANAKALA LOVARAJU | 7520441 | 1 | 388644.92 | 84.1 |
| 649 | JAGGAMPETA | VANAPALLI NAGAMANI | 7531134 | 2 | 154744.8 | 33.8 |
| 650 | JAGGAMPETA | KAVUMKAL LILLEN SUNNY | 7533081 | 2 | 246470.47 | 53.3 |
| 651 | JAGGAMPETA | MANDAPAKA VEERABABU | 7538682 | 1 | 220328.93 | 56.8 |
| 652 | JAGGAMPETA | TOGARA CHINNARAO | 7543630 | 1 | 34501.46 | 7.5 |
| 653 | JAGGAMPETA | SAMMITI GANGADHARA RAO | 7545042 | 1 | 1687067.58 | 368.7 |
| 654 | JAGGAMPETA | BRAHMAJI SRIMANTHULA | 7551131 | 2 | 1008868.97 | 219.6 |
| 655 | JAGGAMPETA | VANASETTI VASU | 7555156 | 1 | 36997.84 | 8.1 |
| 656 | JAGGAMPETA | ANUPOJU PADMA | 7566009 | 2 | 104101.41 | 22.7 |
| 657 | JAGGAMPETA | ANUPOJU KAMTARAO | 7566336 | 3 | 518461.6 | 112.2 |
| 658 | JAGGAMPETA | MALLA NAGA KRISHNA SAI TEJA | 7566478 | 1 | 16805.19 | 3.6 |
| 659 | JAGGAMPETA | MEESALA DURGA | 7568063 | 1 | 792906.39 | 172.1 |
| 660 | JAGGAMPETA | THADI MANIKANTA | 7569319 | 1 | 12321.91 | 2.8 |
| 661 | JAGGAMPETA | MUDDU KUSUMA DEVI | 7579049 | 1 | 1230990.26 | 266.7 |
| 662 | JAGGAMPETA | GURRAM VEERA VENKATA RAMANA | 7579686 | 2 | 175813.29 | 38.1 |
| 663 | JAGGAMPETA | VENGALADASU VEERA KUMAR | 7581197 | 1 | 361393.15 | 78.8 |
| 664 | JAGGAMPETA | AMARADI SESHARAO | 7585329 | 1 | 571211.9 | 145.9 |
| 665 | JAGGAMPETA | DIBBIDI SUBRAMANYAM | 7616636 | 2 | 1156911.74 | 253.1 |
| 666 | JAGGAMPETA | MANUGULA APPALARAJU | 7617655 | 2 | 1967991.25 | 445.6 |
| 667 | JAGGAMPETA | MULLAPUDI VEERA BHADRA VARA PRASAD | 7623539 | 2 | 134808.71 | 29.4 |
| 668 | JAGGAMPETA | YALIDINDI BABURAO | 7644363 | 1 | 309552.06 | 67.5 |
| 669 | JAGGAMPETA | PENUMARTHI VENKATA RAMANA CHOWDARY | 7675002 | 1 | 42281.94 | 9.2 |
| 670 | JAGGAMPETA | NALLAGONDA APPARAO | 7678239 | 1 | 30619.07 | 6.7 |
| 671 | JAGGAMPETA | MUYYETI RAJU | 7678788 | 1 | 227255.68 | 48.9 |
| 672 | JAGGAMPETA | KATTA RAJAKUMAR | 7681257 | 1 | 66448.27 | 14.3 |
| 673 | JAGGAMPETA | KUTCHU BALA TRIPURA SUNDARI | 7683990 | 1 | 92885.12 | 20.1 |
| 674 | JAGGAMPETA | MUDUPUGANTI CHINNIBABU | 7685308 | 1 | 539592.37 | 116.6 |
| 675 | JAGGAMPETA | THOTA JANAKI | 7685696 | 1 | 265891.57 | 57.7 |
| 676 | JAGGAMPETA | GOLLAPALLI UMADEVI | 7688172 | 3 | 1342893.6 | 301.7 |
| 677 | JAGGAMPETA | YARLAGADDA RAJA CHOWDARY | 7691201 | 1 | 1712833.6 | 376.8 |
| 678 | JAGGAMPETA | GANJI KRISHNAKUMARI | 7693879 | 1 | 587123.03 | 127.5 |
| 679 | JAGGAMPETA | PENTAPATI ARJUN | 7695502 | 1 | 357015.39 | 77.7 |
| 680 | JAGGAMPETA | KANDULA NARESH | 7697563 | 1 | 543681 | 118.5 |
| 681 | JAGGAMPETA | KATTA RAMALAXMI | 7698439 | 1 | 258189.03 | 56.3 |
| 682 | JAGGAMPETA | REPALLI RAJABABU | 7699365 | 2 | 139994.63 | 30.4 |
| 683 | JAGGAMPETA | SAMANTHULA VIJAYAKUMAR | 7701096 | 1 | 110432.09 | 24 |
| 684 | JAGGAMPETA | CHODAPALLI SUBBALAKSHMI | 7706184 | 1 | 38218.09 | 8.3 |
| 685 | YELESWARAM | MUVVA ARJUN | 4390496 | 1 | 192694.81 | 41.8 |
| 686 | YELESWARAM | PASAGADUGULA VENKATA SATYANARAYANA | 4393414 | 2 | 365332.33 | 81 |
| 687 | YELESWARAM | KOSIREDDY SURYANARAYANA SURYANARAYANA | 4404662 | 3 | 223138.05 | 53.8 |
| 688 | YELESWARAM | EEPI SWAMY | 4585485 | 1 | 98686.16 | 22.5 |
| 689 | YELESWARAM | ADABALA LOVARAJU | 4593461 | 1 | 70350.95 | 16 |
| 690 | YELESWARAM | KODURI SRAVN KUMAR | 4596860 | 1 | 48305.52 | 11.3 |

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 09-11-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 691 | YELESWARAM | KASULA SIVA PRASAD | 4600358 | 1 | 193647.89 | 43 |
| 692 | YELESWARAM | MATLA NOOKA RATNAM | 4601799 | 1 | 199007.87 | 44.9 |
| 693 | YELESWARAM | ARJAMPUDI SRINIVASARAO | 4607177 | 1 | 67892.01 | 15 |
| 694 | YELESWARAM | BOOTUKURI BALA KRISHNA | 4610487 | 1 | 130368.27 | 28.5 |
| 695 | YELESWARAM | CHIKATLA PRAVEEN RAJENDHRA KUMAR | 4610593 | 1 | 147429.5 | 32.1 |
| 696 | YELESWARAM | DURGADA CHINA RAJULU | 4610751 | 1 | 156156.66 | 34.2 |
| 697 | YELESWARAM | MAGAPU SIVA GANGADAR | 7418028 | 1 | 49336.86 | 13 |
| 698 | YELESWARAM | DALLE NAVEEN | 7419210 | 1 | 35885.07 | 8 |
| 699 | YELESWARAM | RAMISETTI SAI DURGARAJ KUMAR | 7420161 | 1 | 312674.52 | 74 |
| 700 | YELESWARAM | YANAMALA VARALAKSHMI DEVI | 7434195 | 1 | 65466.11 | 15 |
| 701 | YELESWARAM | KANDA RAMANA BABU RAMANA BABU | 7436387 | 1 | 126219.53 | 27.5 |
| 702 | YELESWARAM | KOPPANA MADHAVARAO | 7436968 | 2 | 250292.13 | 54.8 |
| 703 | YELESWARAM | ATAM RUPAVANI | 7447279 | 1 | 39305.78 | 9 |
| 704 | YELESWARAM | PANTHAM VEERA SIVA | 7450666 | 2 | 352670.79 | 78.2 |
| 705 | YELESWARAM | YALLA PADMA RAJU | 7455389 | 1 | 135289.8 | 31.2 |
| 706 | YELESWARAM | PADALA VEERASWAMY | 7467521 | 1 | 272448.29 | 59.3 |
| 707 | YELESWARAM | GANDHAM GANESH BABU | 7468134 | 1 | 122316.01 | 30 |
| 708 | YELESWARAM | KAKARAPARTHI BHAVANI | 7474572 | 1 | 102272.33 | 22.7 |
| 709 | YELESWARAM | GURRAM SURIBABU | 7475483 | 1 | 178855.21 | 39 |
| 710 | YELESWARAM | VIJANAGIRI NAGA SURENDRA | 7478726 | 1 | 78490.26 | 18 |
| 711 | YELESWARAM | DARLANKA GANGARAO | 7479057 | 2 | 225365.05 | 54.6 |
| 712 | YELESWARAM | SARIKI NAGADURGA | 7504474 | 3 | 247526.54 | 59.7 |
| 713 | YELESWARAM | MURUKURTHI RAMALAKSHMI | 7523473 | 1 | 43474.16 | 10.5 |
| 714 | YELESWARAM | CHAPPA SRI ANJANEYULU | 7525774 | 1 | 51867.92 | 12 |
| 715 | YELESWARAM | REDDY RAJA | 7534326 | 1 | 80978.58 | 17.5 |
| 716 | YELESWARAM | PAMULURI SIVASUBRAMANYAM SUBRAMANYAM | 7538664 | 1 | 109733.51 | 26 |
| 717 | YELESWARAM | KOTTA RAMESH | 7543512 | 1 | 159856.82 | 37 |
| 718 | YELESWARAM | AVALA SANTHOSHI | 7545235 | 1 | 278000.42 | 64.1 |
| 719 | YELESWARAM | MUDRAGADA VEERENDRA KUMAR | 7545279 | 2 | 451277.49 | 98.8 |
| 720 | YELESWARAM | KUTHA VENKATARAMANA | 7556390 | 1 | 88333.82 | 21 |
| 721 | YELESWARAM | YALAMANCHILI SEKHAR | 7565110 | 1 | 498593.57 | 108.1 |
| 722 | YELESWARAM | PALIVELA RAMBABU | 7579188 | 1 | 427042.81 | 103.5 |
| 723 | YELESWARAM | SEVA RAJASEKHAR | 7583883 | 1 | 130536.77 | 29.5 |
| 724 | YELESWARAM | DOKULA VEERA KRISHNA | 7642732 | 1 | 33120.94 | 8 |
| 725 | YELESWARAM | CHALLA SIVA | 7646272 | 1 | 16533.4 | 3.8 |
| 726 | YELESWARAM | MANUPATI GOWTHAMI | 7647396 | 1 | 16778.89 | 3.8 |
| 727 | YELESWARAM | GAADE SIVA | 7665411 | 2 | 64816.55 | 15.7 |
| 728 | YELESWARAM | JUVVALA ADI NAGA LAKSHMANA SWAMY | 7683449 | 1 | 242094.33 | 55 |
| 729 | YELESWARAM | NARIM LINGESWARA RAO | 7686174 | 2 | 241486.06 | 52.8 |
| 730 | YELESWARAM | MADA MALLIKHARJUNARAO | 7686218 | 2 | 307544.61 | 70.3 |
| 731 | YELESWARAM | ARJAMPUDI ACCHIRAJU | 7686373 | 3 | 457552.26 | 100.9 |
| 732 | YELESWARAM | SAKIREDDY SURRAJU | 7689615 | 2 | 171163.48 | 37.5 |
| 733 | YELESWARAM | DONEPUDI VEERA VENKATA LAKSHMI | 7694502 | 1 | 431736.57 | 94 |
| 734 | YELESWARAM | CHIKKAM DORABABU | 7694604 | 1 | 125169.8 | 28.5 |
| 735 | YELESWARAM | MENTA VIDYA SAGAR | 7695838 | 1 | 331303.31 | 74.5 |
| 736 | YELESWARAM | BODDU JAMES VICTOR BABU | 7697021 | 2 | 89361.1 | 20.7 |
| 737 | YELESWARAM | TAMARALA CHINNA SRINU | 7697721 | 2 | 217897.36 | 48.5 |
| 738 | YELESWARAM | RAMANAM NAGAJYOTI | 7699370 | 1 | 81176.1 | 18.3 |
| 739 | YELESWARAM | TEKIMUDI VEERABABU | 7699690 | 1 | 126947.26 | 28.9 |
| 740 | YELESWARAM | MADINE GANGADHARA RAO | 7702151 | 3 | 1708233.16 | 375.5 |
| 741 | YELESWARAM | PABBU NARAYANA MURTHY | 7702705 | 1 | 31795.61 | 7.3 |
| 742 | DOWLESWARAM | PILLI RAMANA | 4029737 | 1 | 248574.68 | 56 |
| 743 | DOWLESWARAM | PARVATANENI ANIL KUMAR | 4152958 | 1 | 176205.49 | 38 |
| 744 | DOWLESWARAM | CHIPPADA PADMAVATHI | 4498741 | 1 | 62874.79 | 13.5 |
| 745 | DOWLESWARAM | AVASARALA SRI VENKATA SESHA SANTHOSHI JAYA LAKSHMI | 4507073 | 1 | 71114.5 | 15.4 |
| 746 | DOWLESWARAM | NOCHARLA LAKSHMI | 4518156 | 1 | 179344.36 | 39 |
| 747 | DOWLESWARAM | KUM KAMPUDI DURGARAO | 4523274 | 1 | 75349.35 | 17.6 |
| 748 | DOWLESWARAM | KUMKAMPUDI NAGAMANI | 4524021 | 1 | 190894.64 | 44 |
| 749 | DOWLESWARAM | RAYUDU SRIRAMA VENKATA SATYANARAYANA RAO | 4561147 | 1 | 81662.69 | 17.6 |
| 750 | DOWLESWARAM | SYAMALA DEVI RAYUDU | 4561150 | 1 | 132631.59 | 28.6 |
| 751 | DOWLESWARAM | JANAPALA SRINIVASA RAO | 4570801 | 1 | 115910.31 | 25 |
| 752 | DOWLESWARAM | INTI VEERABABU | 4575392 | 1 | 89542.79 | 19.3 |
| 753 | DOWLESWARAM | SARANGU RAGHAVENDRA NAGA ADITYA | 4581826 | 1 | 163957.52 | 35.4 |
| 754 | DOWLESWARAM | KARANAM ANIL KANTH | 4587362 | 1 | 38206.59 | 8.2 |
| 755 | DOWLESWARAM | NULU LEELA MANOHAR | 4597986 | 1 | 85505.67 | 18.6 |
| 756 | DOWLESWARAM | NAGA RAJESWARI KARRI | 4598715 | 1 | 11210.45 | 2.4 |
| 757 | DOWLESWARAM | PAMPANA ARJUNARAO | 4600339 | 1 | 122132.49 | 26.3 |
| 758 | DOWLESWARAM | PAGADALA VARALAKSHMI | 4600656 | 1 | 87506.1 | 18.8 |
| 759 | DOWLESWARAM | MADDALA SUDHA | 4600690 | 1 | 149537.83 | 32.2 |
| 760 | DOWLESWARAM | KUPPILI HARICHANDRA KUMAR | 4600754 | 1 | 16795.23 | 3.6 |
| 761 | DOWLESWARAM | PATNALA PREMAVATHI | 4601393 | 1 | 22207.67 | 4.8 |
| 762 | DOWLESWARAM | GANDHARI MANASA | 4602338 | 2 | 271272.59 | 58.8 |
| 763 | DOWLESWARAM | CHANDRA LAKSHMI KUNA | 4602938 | 2 | 387285.79 | 83.6 |
| 764 | DOWLESWARAM | MIDDE PUJITA SRI APRNA | 4605005 | 1 | 11154.71 | 2.4 |
| 765 | DOWLESWARAM | YEDIDA DURGA PRASAD | 4606623 | 2 | 108556.47 | 23.6 |
| 766 | DOWLESWARAM | MARICHERLA GANESH KUMAR | 4608272 | 1 | 34266 | 7.4 |
| 767 | DOWLESWARAM | GENJI RAJU | 4609809 | 2 | 345965.86 | 75.2 |
| 768 | DOWLESWARAM | TATAPUDI KENNEDY | 4610789 | 1 | 72738.02 | 15.8 |
| 769 | DOWLESWARAM | GANDHAM SATYAVENI | 4610823 | 1 | 61764.2 | 13.4 |
| 770 | DOWLESWARAM | KOPPISETTI DURGAMMA | 4611544 | 1 | 131961.33 | 28.7 |
| 771 | DOWLESWARAM | RAGHUNATH GANDHARI | 4611616 | 1 | 207054.62 | 44.9 |
| 772 | DOWLESWARAM | KANTIPUDI SIVA SAI KUMAR | 4612078 | 2 | 353820.23 | 76.5 |
| 773 | DOWLESWARAM | SAYYADH UNUS ALI | 4612717 | 1 | 148338.67 | 32.2 |
| 774 | DOWLESWARAM | GUNTUR SURAJKUMAR | 4613216 | 1 | 108287.03 | 23.5 |
| 775 | DOWLESWARAM | PASALA LAKSHMI LAVANYA | 4613256 | 1 | 23201.36 | 5 |
| 776 | DOWLESWARAM | KOLLA SRINUVASA KUMAR | 4614037 | 1 | 71417.29 | 15.5 |
| 777 | DOWLESWARAM | AKULA MEENA KUMARI | 4614274 | 1 | 34125.01 | 7.5 |
| 778 | DOWLESWARAM | NADAGANI CHINNA BUJJAMMA | 4614727 | 1 | 36421.72 | 7.9 |
| 779 | DOWLESWARAM | KANTIPUDI DIVYA | 4618420 | 1 | 199129.53 | 42.9 |
| 780 | DOWLESWARAM | KANTIPUDI PRASAD | 4618422 | 1 | 28427.95 | 6.1 |
| 781 | DOWLESWARAM | GUNDAVARAPU NAGA VENKATA SOMA SEKHAR KUMAR | 4618471 | 1 | 353547.27 | 76.3 |
| 782 | DOWLESWARAM | JADDU ANANTHA LAKSHMI | 4622222 | 1 | 34361.93 | 7.4 |
| 783 | DOWLESWARAM | CHODIPILLI BHARAT | 4623153 | 1 | 39846.08 | 8.6 |
| 784 | DOWLESWARAM | NITCHENAKOLLA ARJUNARAO | 4623645 | 1 | 217634.22 | 47.1 |
| 785 | DOWLESWARAM | MATCHA BALAGANGADHAR TILAK | 4623756 | 1 | 85488.43 | 18.5 |
| 786 | DOWLESWARAM | SAVADA SIVA SANKAR REDDY | 4625028 | 1 | 92544.55 | 20.1 |
| 787 | DOWLESWARAM | DUDI RAMAKRISHNA | 7349455 | 2 | 586782.88 | 126.8 |
| 788 | DOWLESWARAM | MATTA DURGARJUNA | 7526137 | 1 | 642169.16 | 139.5 |
| 789 | DOWLESWARAM | MANDAPALLI RAJEEV | 7539497 | 1 | 11346.84 | 2.8 |
| 790 | DOWLESWARAM | KALYANAM VEERA VENKATA DURGA VARA PRASADA RAO | 7541029 | 1 | 131907.97 | 32.8 |
| 791 | DOWLESWARAM | AKULA VENKATA DURGA NAGENDRA PRASAD | 7542873 | 5 | 539233.66 | 117.4 |
| 792 | DOWLESWARAM | KARRI SIVA | 7579547 | 1 | 129908.96 | 30 |
| 793 | DOWLESWARAM | KOMMU SURESH | 7629825 | 1 | 171366.23 | 40.4 |
| 794 | DOWLESWARAM | MAMIDAPALLI SURESH | 7667123 | 1 | 89281.78 | 19.3 |
| 795 | DOWLESWARAM | POLAVARAPU SRINIVAS RAO | 7667617 | 1 | 202364.88 | 43.5 |
| 796 | DOWLESWARAM | KAKARA RAJESH | 7679365 | 1 | 228571.99 | 49.1 |
| 797 | DOWLESWARAM | KOTHAPALLI UDAY KUMAR | 7681367 | 1 | 745846.8 | 160.7 |
| 798 | DOWLESWARAM | MANCHIMSETTI RATNAM | 7681492 | 2 | 698638.87 | 150.5 |
| 799 | DOWLESWARAM | MUVVA JAYALAKSHMI | 7681829 | 1 | 348490.27 | 75.1 |
| 800 | DOWLESWARAM | CHANDRAPAATI SATISH KUMAR | 7684015 | 2 | 876875.6 | 189.3 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

**Authorised Officer**
**CSB Bank**

EAST GODAVARI 14 NOVEMBER 2023

వార్త

ఏ ఆలోచనా తట్టని సమయంలో ఒక చల్లని మాట పరిస్థితిని చక్కబరుస్తుంది.

-గోథే

# కప్పదాట్లు ఇంకెంత కాలం?

'ఎప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తు రది యెట్లన్నన్, దెప్పలుగ చెరువు నిండిన గప్పలు పదివేలు చేరు గదరా సుమతీ'. ఏనాడో అన్నాడు సుమతీ శతకకారుడు. ఆనాటి కాలమాన పరిస్థితుల్లో కూడా ఈ సంప్రదాయం ఉండేదేమోకానీ దానిని దృష్టిలో ఉంచుకొని సుమతీశతకకారుడు అలా వ్యాఖ్యానించి ఉండవచ్చు. కానీ నేటి రాజకీయ పరిస్థితులకు అది అద్దంపడుతున్నది. అదేమి దురదృష్టమోకానీ పార్టీ సిద్ధాంతాలను, అంతకుముందు తాము చేసిన వాగ్దానాలను ప్రజలకు చెప్పిన మాటలను వదిలి రాత్రికిరాత్రే పార్టీలు మార్చేస్తున్నారు. చొక్కాలు మార్చినంత సులభంగా పార్టీలను మార్చగలుగుతున్నారు. రానురాను ఈ సంస్కృతి పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. అసలు ప్రజాస్వామ్యానే అపహాస్యం చేసే పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. దాదాపు అన్ని పార్టీలు ఈ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయి. ఈ ఫిరాయింపులను నిరోధించేందుకు ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని నిబంధనలు పెట్టుకున్నా వీటన్నింటిని మించి పార్టీలపరంగా పసుపుబియ్యం ప్రమాణాల ఒట్లు పెట్టించుకున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను ఆధారం చేసుకొని నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి పార్టీ ఫిరాయింపులు యధేచ్ఛగా జరుగుతున్నాయి. వారూవీరు అని కాదు. పేర్లు పెట్టి ఇబ్బంది పెట్టడం ఎందుకు కానీ ఒకనాడు ఉత్తర భారతంలోనే ఉన్న ఆయారాం,గాయారంలా సంప్రదాయం ఇప్పుడు మన రెండు తెలుగు రాష్ట్రాల్లో జోరందుకున్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో అదుపు లేకుండాపోతున్నాయి. కేవలం పార్టీ ఎన్నికల్లో పోటీకి అవకాశం ఇవ్వలేదనే ఏకైక కారణంగా ఈ ఫిరాయింపులు జరుగుతున్నాయి. వారితోపాటు వారి అనుచరులను కూడా ఫిరాయింపులకు ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం ఐదు రాష్ట్రాలకు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పార్టీలు మారుతున్న నేతలను చూసి ప్రజాస్వామ్యవాదులు విస్తుపోతున్నారు. తెలంగాణలో కూడా తక్కువగా ఏమీ లేవు. ఎన్నికల సందర్భంలోనే కాదు ఆ తర్వాత అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా అందులోకి మూకుమ్మడిగా పార్టీలు మారే సంప్రదాయం నెలకొంటున్నది. పార్టీ నేతలు కూడా దీనిని ప్రోత్సహిస్తున్నారు. అభివృద్ధికోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారంలో ఉన్న పార్టీలోకి మారుతున్నట్లు పైకి ఎన్ని మాటలు చెప్తున్నా ఎందుకు మారుతున్నారో, లోపాయికారీగా ఉన్న ఒప్పందాలు ఏమిటో గ్రహించలేని అమాయకులు కాదు ప్రజలు. కప్పదాట్లను చూస్తే ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. ఈ ఫిరాయింపులు ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కాకపోవచ్చు. ఏనాటి నుంచో ఉన్న విషయం అందరికి తెలిసిందే. అయితే గతంలో పార్టీని అంతసులభంగా మార్చేవారు కాదు. ముందు,వెనుక ఆలోచించేవారు. ముఖ్యంగా తమను ఎన్నుకున్న ప్రజలకు, కార్యకర్తలకు ఎలా జవాబు చెప్పుకోవాలో అనే జంకు ఉండేది. అంతేకాదు ఆనాడు పార్టీ మారే నేతలు సిద్ధాంతాలపరంగా పార్టీని వదిలివెళ్లి మరో పార్టీలో చేరేవారు. గతంలో ఉన్న పార్టీ ద్వారా వచ్చిన పదవులకు రాజీనామా చేసి కొత్త పార్టీలో చేరి ఆ పార్టీ విధానాలతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లేవారు. ఇందిరాకాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఈ సంప్రదాయం కొంతమేరకు పెరిగిందనే చెప్పొచ్చు. ఆనాడు ఉన్న పరిస్థితుల్లో ఇందిరాకాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఎవరూ అంచనా వేయలేకపోయారు. అందరి ఊహలను తలకిందు చేస్తూ అనూహ్యంగా అధికారంలోకి రావడంతో ఆనాడే అధికార పార్టీలోకి వలసలు పెద్దఎత్తున ఆరంభమయ్యాయి. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం పిదప ఆ పరిస్థితులు ఊపందుకున్నాయి. ఎన్నికల ముందు తెలుగుదేశం ఒక డ్రామా కంపెనీఅని, తీవ్ర పదజాలాలతో విమర్శలు గుప్పించిన పెద్దలెందరో ఆ తర్వాత తెలుగుదేశం గూటిలోకి చేరుకున్నారు. తెలుగుదేశం ప్రారంభ సమయంలో ఉన్నవారి కంటే ఫిరాయింపులదారులదే పార్టీ అన్నట్టు క్రమేపీ తయారైంది. తలదూర్చే సందిస్తే గుడారాన్నంతా ఒంటే ఆక్రమించుకున్నట్టే ఈ ఫిరాయింపుదారులదే పై చేయి అయిపోతున్నది. టిఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత కూడా ఈసంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. వాస్తవంగా చూస్తే తెలుగు దేశంపార్టీలో ఉన్న ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆనాడు టిడిపి వదిలి తెలంగాణ ఉద్యమంలోకి వెళ్తున్న సమయంలో ఆ పార్టీ ద్వారా వచ్చిన డిప్యూటీ స్పీకర్ పదవితో సహా ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేసి మళ్లీ అక్కడి నుంచే భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆ తర్వాత ఆయన కూడా ఫిరాయింపులను ప్రోత్సహించారు. ఆయన ఒక్కరే కాదు పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ ఫిరాయింపులను ఆ నాయకులు భారీగానే ప్రోత్సహించారు. ప్రజావసరా లను,సమస్యలను గుర్తించి అవి పరిష్కరించి వారి హృద యాల్లో చోటు సంపాదించుకునే ప్రయత్నం చేయాలే తప్ప ఈ ఫిరాయింపులను ప్రోత్సహించడం ప్రజాస్వా మ్యంపై విశ్వాసం ఉన్న నాయకులు చేయగలిగిన పని కాదు. కొందరు నాయకులకు రాజకీయమే జీవనం. ఒక్కరోజు పదవిలేకుండా గడపలేని పరిస్థితి. కనీసం తమకు వెంటనే పదవి రాకపోయినా అధికారంలో ఉండే పార్టీలో ఉంటే కొంత మేరకైనా దర్పం ప్రదర్శించుకోవచ్చనే దురాశ కొందరి నాయకులను ఫిరాయింపులవైపు నడిపిస్తున్నది. ఇదొక విచిత్రమైన పరిస్థితి. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే తప్ప ఈ కప్పదాట్లను నియంత్రించలేం. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు.

మంచి మాటయే గొప్ప అలంకారం. ఆభరణాలన్నీ నశిస్తాయి. కాని వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.



భర్తృహరి

యజమానికి, నాయకుడికి మాటల్లో తేడా ఉంటుంది. యజమాని 'ఇక మీరు వెళ్లవచ్చు' అని అంటాడు. నాయకుడైతే 'ఇక మనం వెళదాం' అంటాడు.



జార్జ్‌షిన్

## ప్రజావాక్కు



### మోడీ ప్రధానా, ముఖ్యమంత్రా?

ఏదైనా రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రానికి చెందిన నాయకులకే ఎక్కువ బాధ్యత ఉంటుంది. వారే ప్రచారం చేస్తుంటారు. అంతేకాని చీటికి మాటికి ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రిహోదాలో ఉన్నవ్యక్తి రాష్ట్రాలకు వెళ్లి తిరగడం ప్రచారం చేయడం, జరగదు. కానీ నరేంద్రమోడీచేస్తున్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఆ మధ్య కర్ణాటకలో విస్తృతంగా పర్యటించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని తానే అన్నట్టుగా ప్రసంగాలు చేశారు. ఇప్పుడు తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలోను అలానే ప్రచారం చేస్తున్నారు. తాను ఒక్కడే కాక తన మంత్రివర్గ సహచరులను బిజెపి పాలిత ముఖ్యమంత్రులను కూడా ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలకు పంపుతున్నారు. గతంలో పని చేసిన ఏ ప్రధాన మంత్రి ఇలా చేయలేదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### స్కూల్ ఫీజుల భారం

తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వారు ప్రతిసంవత్సరం వారి ఇష్టానుసారంగా స్కూల్ ఫీజులను పెంచుతున్నారు. ప్రస్తుతం మనదేశంలో విద్యావిధానం మొత్తం వ్యాపారంగా మారింది. దీనిపై ప్రభుత్వ నియంత్రణ అనేది లేదు. పిల్లల తల్లిదండ్రులు పనిచేసి సంపాదించే సంపాదన మొత్తంవిద్యకే ఖర్చు చేయాల్సి వస్తోంది. దీనివల్ల దిగువ మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు. తీసుకుంటున్న ఫీజులకు అనుగుణంగానైనా అందరికీ నాణ్యమైన విద్యను అందించడం లేదు. ఎంతసేపు ఎక్కువ మార్కులు, మంచిర్యాంకుల వేటలోనే చదువులు కొనసాగుతున్నాయి. అందువల్ల పిల్లల్లో మానసిక ఒత్తిడి పెరిగి అనారోగ్యానికి గురవుతున్నారు. మరికొంత మంది విద్యార్థులు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వారు అనుసరిస్తోన్న విధానాలే ఇందుకు కారణం.

-కూరపాటి సిరిచందన, లింగంపల్లి, జనగామ జిల్లా

### మహిళా బిల్లును అమలు పరచాలి

కేంద్ర ప్రభుత్వం, పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదింపచేయడం శుభసూచకం. అలాగే అన్ని ప్రభుత్వరంగ సంస్థల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు పెంచాలి. మహిళల అభ్యున్నతే మనదేశానికి రక్షణ. ఈ పార్లమెంట్ ఎలక్షన్ల నుంచే మహిళా రిజర్వేషన్ అమలు పరిస్తే బాగుంటుంది. ప్రధాని మోడీ, రాష్ట్రపతి ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### మెరుగైన వైద్యం అందించాలి

పేద ప్రజలందరికి ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో రెండు దశాబ్దాల క్రితమే ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వం ప్రతిసంవత్సరం దీనికోసం కొన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చుచేస్తున్నా ఆశించినంత ఫలితం రావడం లేదు. ఎందుకంటే తెలంగాణరాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వైద్య సదుపాయాలు ఉండడం లేదు. రోగనిర్ధారణ చేసే సిటీ, ఎమ్ఆర్ఐ, వంటి సౌకర్యాలు లేక ప్రజలు మళ్లీ ప్రైవేట్ హాస్పిటళ్లను ఆశ్రయించాల్సి వస్తోంది. దీన్నే ఆసరాగా తీసుకొని ప్రైవేట్ హాస్పిటల్స్ వారు టెస్టుల పేరుతో అధిక మొత్తంలో డబ్బులనువసూలు చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ సమస్యలన్నీ తెలిసినా కూడా అన్ని పార్టీల రాజకీయ నాయకులందరూ ఉచిత పథకాల పేరుతో ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయమని అడగడం సిగ్గుచేటు. ప్రస్తుతం పెరిగిన వైద్య ఖర్చులకు సామాన్య ప్రజల సంపాదన మొత్తం వైద్యానికే వెచ్చించాల్సి వస్తోంది.

-నేరెళ్ల రవికుమార్, కొండాపూర్, జనగామ జిల్లా

### సర్వేలు చేపట్టాలి

ఈ నెల 30న తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు, 2024లో పార్లమెంటు నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల కోసం జాతీయ, ప్రాంతీయ, రాజకీయ పార్టీలు ఎవరికివారు సొంత సర్వేలతో మేమే అధికారంలోకి వస్తామని చెప్పుకుంటున్నాయి. కొన్ని ప్రైవేట్ సంస్థలు కూడా కొన్ని పద్ధతుల్లో సర్వేలు నిర్వహిస్తున్నాయి. పల్లె నుండి పట్నం వరకు, గల్లీ నుండి ఢిల్లీ వరకు పంచాయతీ నుండి పార్లమెంటు వరకు జరిగే ఎన్నికల కోసం ఓటర్ మహాశయుల మనోభావాలను మనసులోని ఆలోచనలను అభిప్రాయాలను ప్రజలను అడిగితెలుసుకోవాలి. ప్రజల సర్వేలు అసలు సిసలైన నిజమైన ఎన్నికల సర్వేలుగా పరిగణించాలి. .

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### విర్రవీగడం మంచిదికాదు

పెద్ద సింహాన్ని చిన్న కుందేలు పిల్ల బోల్తా కొట్టిస్తుంది. బావిలో పడి చచ్చేలా చేస్తుంది. బలమైన వారిని ఓడించడానికి వారిని పతనం చేయడానికి కావలసింది బుద్ధి బలమని ఈ కథ నిరూపిస్తుంది. తాము బలమైన వారమని తమ చేతిలో అధికారం ఉన్నదని విర్రవీగుతున్న ప్రభుత్వాలకు కూడా ఏదో ఒకనాడు సింహానికి పట్టిన గతే పడుతుంది. కనుక అధికారంలో ఉన్ననేతలు విర్రవీగడం మంచిది కాదు.

-మిథునం, హైదరాబాద్

# గవర్నర్లు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి

రాష్ట్ర శాసనసభల ఆమోదం పొందిన బిల్లులను ఎటూ తేల్చకుండా వాటి విషయంలో గవర్నర్లు నాన్చివేత ధోరణిని అవలంబించడం సరైనది కాదు. గవర్నర్లు ఆ అలసత్వాన్ని విడనాడాలి. గవర్నర్లు ఈ రకమైన సంస్కృతికి ముగింపుపలకాలి అని సుప్రీంకోర్టు ప్రత్యేకంగా పేర్కొనడం గమనార్హం. గవర్నర్ల వ్యవహారతీరుపై ఇంత హెచ్చుతీవ్రతతో ఈ రకంగా సుప్రీంకోర్టు ఘాటుగా ప్రతిస్పందించడాన్ని బట్టిచూస్తే ఆయా గవర్నర్ల రాజకీయ వ్యవహారాలను సమూలంగా ప్రక్షాళన చేసే దిశగా అడుగు ముందుకుపడినట్లుగానే భావించవచ్చు. అందు వలన ఇకనైననూ ఆయా గవర్నర్లు తమ తమ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామిక దృక్పథంతో రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాల్సిన తక్షణ కర్తవ్యం ఎంతైనా ఉంది.



జె.జె.సి.పి. బాబూరావు

స్వాతంత్ర్య భారతదేశంలో నాటి నుండి నేటి దాకా కొన్ని రాష్ట్రాల్లోని గవర్నర్లు రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించడం తమ ఇష్టారాజ్యాంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనాలు సాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఒక రకంగా సమాంతర ప్రభుత్వాలని నడిపిస్తున్నారు. ఆ విధంగా వ్యవహరించే ఆయా గవర్నర్ల రాజకీయ ఆధిపత్య ధోరణులు ప్రజాస్వామ్యంలో ఏమాత్రం సహేతుకం కావు. అంతిమంగా గవర్నర్ల అప్రజాస్వామిక విధానాలు ప్రజాస్వామ్య మనుగడకు తీవ్ర ప్రతిబంధకాలుగా నిలువనుండడం విచారకరం. ఇలాంటి సంకుచిత పరిస్థితుల్లో గవర్నర్ల విధి విధానాలపై ఆడపాదడపా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. గవర్నర్లు తమ అధికారాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు అనేక సందర్భాలలో వెలువెత్తుతూనే ఉన్నాయి. గవర్నర్ వ్యవస్థ రాజ్యాంగబద్ధమైనదే అయిననూ కూడా ఆయా గవర్నర్లు రాజ్యాంగానికి అతీతంగా ఆయా రాజకీయ పార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని రాష్ట్రాలలోని కొందరు గవర్నర్లు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ గవర్నర్ పదవికి తీవ్ర కళంకం తీసుకువస్తున్నారు అనే విషయాన్ని సకల ప్రజానీకం అడపాదడపా ఆవేదనను వెలిబుచ్చడాన్ని చాలా సునిశితంగా గమనించవచ్చు. గవర్నర్ల అప్రజాస్వామిక కళంక ఘటనలను పరిశీలిస్తే గతంలో తమిళనాడు రాష్ట్రంలో దాదాపు 20 బిల్లులను గవర్నర్ తొక్కిపెట్టిన క్రమంలో గవర్నర్ ఆర్.ఎన్. రవి, ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ మధ్య ఘర్షణలు మరింతగా చోటు చేసుకున్న పరిణామాలు సంభవించాయి. ఒక దశలో తమిళనాడు అసెంబ్లీ నుండి ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవి సభ నుండి అర్థాంతరంగా నిష్క్రమించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడమే కాకుండా ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చగా మిగిలింది. ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్‌కి, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. అలాగే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి, గవర్నర్‌కి మధ్య సఖ్యత కొరవడింది. అదేవిధంగా కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, తెలంగాణ గవర్నర్ తమిళిసై మొదలైన వారు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో వైరాలు కొని తెచ్చుకుంటున్నారు. ఇలా ఇంకా దేశంలోని అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి విధేయులుగా వ్యవహరిస్తుండడం వల్ల తరుచూ వివాదాలు చెలరేగుతున్నాయి. తెలంగాణలో గత సంవత్సరం సెప్టెంబర్ నుండి పెండింగ్‌లో ఉన్న బిల్లుల్ని గవర్నర్ చాలా ఆలస్యంగా ఆమోదిస్తున్న వ్యవహారతీరుపై ఈ యేడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టుజోక్యం చేసుకోవడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. ముఖ్యంగా తెలంగాణ గవర్నర్ తమిళిసై అనుసరిస్తున్న నిరంకుశ అప్రజా



స్వామిక విధానాలని నిరసిస్తూ గతంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ చలో రాజ్‌భవన్‌కి పిలుపునిచ్చి ఏకంగా గవర్నర్ వ్యవస్థని రద్దు చేయాలని నినదిస్తూ పోరుబాట పట్టిన ఘటన ఇంకా తెంగాణ ప్రజల కళ్లముందు కదలాడుతూనే ఉన్నాయి. పంజాబ్ శాసనసభ ఆమోదించిన బిల్లుల్ని గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ ఏకంగా ఏడు కీలక బిల్లులకు ఆమోదం తెలుపకుండా కావాలని కాలయాపన చేస్తున్నారంటూ ఆమ్ ఆద్మీపార్టీ నేతృత్వంలోని పంజాబ్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పటిషన్ దాఖలు చేయగా దీనిపై కేసును విచారించిన ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని న్యాయమూర్తులు జె.బి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య బెంచ్ విచారణ జరిపిన సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం చాలా తీవ్రంగా స్పందించడాన్ని గమనించవచ్చు. కేరళ, తమిళనాడు ప్రభుత్వాల నుంచి ఇదే విధమైన పిటిషన్స్ రావడం గమనార్హం. శాసనసభ ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలపడంలో కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఎడతెగని జాప్యం చేయడం అందరికి విదితమే. ప్రభుత్వ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం విషయంలోనూ ఆయా గవర్నర్లు అనుసరిస్తున్న వైఖరిని ఎత్తిచూపుతూ పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో ఇప్పటికే పిటిషన్లు దాఖలు చేయడాన్ని సైతం స్పష్టంగా గమనించవచ్చు. ఈ ఘటనలను నిశితంగా పరిశీలిస్తే ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయస్థానాల తలుపు తట్టేవరకూ గవర్నర్లు ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదుఅని చాలాస్పష్టంగా విదితమవుతుంది. దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి మనం ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉన్నాం. ఇలాంటి వ్యవహారాలను గవర్నర్లు, ముఖ్యమంత్రులే పరిష్కరించుకోవాలి. ప్రత్యేకంగా కోర్టుదాకా రావాల్సిన అవసరం ఎందుకొచ్చింది. అని ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ ప్రశ్నించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. నిజానికి ఆయా గవర్నర్లు కావాలని సమస్యలు సృష్టించకుండా ప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఏవిధమైన సమస్యలు ఉత్పన్నం కానేకావు. పైగా కోర్టులకు రావలసిన అవసరం ఎంత మాత్రం ఉండదు అని నిస్సందేహంగా చెప్పవచ్చు. గవర్నర్లు ప్రజలచేత ఎన్నుకోబడిన వారు కాదు అనేవిషయాన్ని వారు గుర్తెరిగి వ్యవహరిస్తే మంచిది. గవర్నర్లు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరించాలే తప్ప కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి ఏవిధంగాను విధేయులుగా వ్యవహరించకూడదు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తీర్మానాలను లేదా బిల్లులను గవర్నర్లు ఆమోదించి తీరాలి. లేదా సవరణలు అవసరం అని భావించిన పక్షంలో వాటిలో సవరణలను ప్రతిపాదించాలి. కానీ అవేమీ చేయకుండా నెలలతరబడి లేదా అనేక ఏళ్లతరబడి వాటిని ఆమోదించకుండా పెండింగ్‌లో పెడుతూ గవర్నర్లు కాలయాపన చేస్తుండడం ఇటీవలి కాలంలో హెచ్చుమీరుతుంది. ఈరకంగా రాష్ట్రశాసనసభల ఆమోదం పొందిన బిల్లులను ఎటూ తేల్చకుండా వాటివిషయంలో గవర్నర్లు నాన్చివేత ధోరణిని అవలంబించడం సరైనది కాదు. గవర్నర్లు ఆ అలసత్వాన్ని విడనాడాలి. గవర్నర్లు ఈ రకమైన సంస్కృతికి ముగింపుపలకాలి అని సుప్రీంకోర్టు ప్రత్యేకంగా పేర్కొనడం గమనార్హం. గవర్నర్ల వ్యవహారతీరుపై ఇంత హెచ్చు తీవ్రతతో ఈ రకంగా సుప్రీంకోర్టు ఘాటుగా ప్రతిస్పందించడాన్ని బట్టిచూస్తే ఆయాగవర్నర్ల రాజకీయ వ్యవహారాలను సమూలంగా ప్రక్షాళనచేసే దిశగా అడుగు ముందుకుపడినట్లుగానే భావించవచ్చు. అందువలన ఇకనైననూ ఆయా గవర్నర్లు తమ తమ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామిక దృక్పథంతో రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి. ●

# బిసిల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం!



సాధం వెంకట్

ఎడ్లు ఎన్ని వచ్చాయన్నది కాదు, వడ్లు ఎన్ని పండయాన్నది లెక్క అన్నచందంగా ఉంది నేటి రాజకీయాల స్థితి. ఏమి చేసాం అన్నది కాదు బుల్లెట్ దిగిందా లేదా అనే పరిస్థితి నెలకొని ఉంది. రెండు రెండ్లు నాలుగు అన్నది ఎంత నిజమో ఈ దేశంలో బిసిలు 65శాతం దాకా ఉన్నది కూడా అంతే నిజం. రాజకీయంగా బిసి వర్గాలను పక్కనెట్టి పాలక కులాలు తమ రాజకీయ ప్రభను వెలిగించుకోవడం ఏ రకమైన సామాజిక న్యాయం? ఏరకమైన సహజ న్యాయం? చట్టబద్ధ న్యాయం బిసిల రాజ్యాధికారం చట్టుబండలు అవుతున్నవేళ బిసిసంఘాల పగటి వేషాలు, ప్రజలకు ఉండే సామాజిక ఆర్థిక వెనుకబాటుతనం శాపంగా మారుతున్నాయి. రాజ్యాధికారం కోసం బిసిలు కులాల సమూహాన్ని ఐక్యం చేయాలి. అధికారం, హక్కులు విధులు మీద చైతన్యం చేయాలి. వార్డు,గ్రామస్థాయి నుంచి రాష్ట్ర కార్యస్థానం దాకా బిసిలకు జరుగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ దోపిడీ, ఓటు విలువ ఒక్కసారి ఓటువేసి వందసార్లు బిసిలు పాలక కులాల కాడ ఎందుకు చేతులు కట్టుకోవాలి? వివిధ వ్యవస్థలతో ప్రజాసంబంధాలు ఎలా ఉండాలి? ఇప్పుడు కల్పిస్తున్న హక్కులు లాక్కుంటే వస్తున్నవే' ఈ అరకొర అవకాశాలు పాలక కులాల వాళ్ల ముఖ్యమంత్రి కావడానికి బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకోవడానికి కల్పించే అవకాశాలే తప్ప మరొకటికాదు. ఎన్నికలే ధ్యేయంగా జిల్లాకు ఒకటి రెండు ఎమ్మెల్యే సీట్లు గెలుపించుకోవడం కోసం దృష్టిపెట్టడం, గెలవటం లేదా సమీప అభ్యర్థులుగా ఓడిపోవడం, బిసిలు గెలవటం కన్నా ఓడించడంలోనే బిసిల రాజకీయంగా చర్చకి వస్తారు. అప్పుడే రాజకీయ భవిష్యత్తు కూడా ఉంటుంది. రాష్ట్రం మొత్తం మీద 5.6లక్షలు ఓట్లు చీల్చడం, బిసిలనినాదం హైలైట్ కావడం కోసం వంద నుండి వెయ్యి నామినేషన్స్ చందాలతో అయినా వేసి, ఆ నామినేషన్స్‌తో రాజ్యాధికారాన్ని దేశం, ప్రపంచస్థాయిలో నిలబెట్టాలి. దానికి గ్రామపంచాయతీ కేంద్రం కావాలి. పగటి వేషాలు వేయని కాన్సీరామలాంటి బిసి నాయకులు నాయకత్వం ఉండాలి. ఐదు శాతం ఉన్న కులాలకు భయపడి 60శాతంటికెట్స్ ఇస్తున్నారు. 60 శాతం ఉన్న బిసిలకు ఐదు నుంచి 15 శాతం చట్టసభల్లో పాలక కులాలు అవకాశం ఇస్తున్నాయి. ఇది ఉల్టా అయితేనే వడ్డించే కాడ మనవాళ్లు ఉంటారు. దానికి ఏమి చేద్దాం? ఇప్పుడు చేసే దానికి వెయ్యి రెట్లు చేసినా తక్కువే. తెలంగాణ కల సాకారానికి 65 ఏళ్లు పట్టింది. మూడువేల మంది చనిపోయారు. బిసిల రాజ్యాధికార నినాదాన్ని భోజనాల కాడ, చాయ్ బిస్కెట్స్ ముచ్చటగా చేశారు. ఇదేవిధంగా ఉంటే ఈ కల సాకారానికి వందేళ్లు పట్టినా ఆశ్చర్యం లేదు. బిసిలు 125 కులాలు ఉన్నప్పటికీ ఐదు కులాల్లోనే 95శాతం జనాభా ఉంది. బిసిలలో ఐదారు కులాలు ఐక్యమైనా రాజ్యాధికారం బిసిలదే. కానీ కుర్చీ కాపాడుకునేవాడు, కుర్చీని కోరుకునేవాడు, బిసిలను ఎంబిసిలుగా విడదీసి కుట్రలకు బలవుతున్నారు. బిసిలంటేనే ఐక్యతలేదు. ఎంబిసిలుగా విడదీసే పాలకకులాల మాయలో బిసిలు పడొద్దు. పాలక కులాల సంఖ్య తక్కువ. వాటిని పెంచలేరు. అందువల్ల ఎక్కువఉన్న బిసిలను విడదీసే కుట్రలు పన్నుతున్నారు. స్వామికార్యం పేరుతో స్వకార్యం చేసుకుంటూ వేలాది కోట్లకు అధిపతులు అవుతున్నారు. మూగజీవులైన బిసిలు తాము ఏమీ కోల్పోతున్నామో తెలీకుండా సాంఘిక, సామాజిక, వెనుకబాటుకు గురై ఐక్యత లోపించడంవల్ల నిత్యం మోసానికి గురవుతున్నారు. అన్ని బిసిలు కులాలు ఐక్యంగాఉండి ఎవరు ఎంతో వారికిఅంతా అనే శాస్త్రీయ విధానానికి, పవిత్రమైన ఆలోచనకు రావాలి. అలా జరగకపోతే బిసిలు నిరంతరం మోసపోతూనే ఉంటారు. పాలక కులాలు క్యాస్ట్, క్యాష్ ఉన్న కులాలకు ఓటు బ్యాంకు కోసం వాళ్ల ముఖ్యమంత్రి కావడం కోసం ఇలాంటివి చేస్తారు. ఎవరి కులం దామాషాలో వారికి వాటా దక్కనప్పుడు బిసి, ఎంబిసి అనే వైరుధ్యాలు ఎందుకు? ఇతర కులాలకు ఎంపి, ఎమ్మెల్యే టికెట్స్ ఇస్తున్నారంటే ఎవరి మీద సానుభూతితోకాదు. వాళ్ల జనసంఖ్య ఎక్కువ ఉన్నకులాలకు, పాలక కులాలకు ఓటు బ్యాంకుగా మార్చు కునేందుకు వీరి క్యాస్ట్, క్యాష్‌చూసి ఎన్నికల్లో సీట్లు ఇస్తారు. ఇచ్చినా ఎవరికివారి కుల దామాషా దక్కదు. పాలకుల ప్రయోజ నం కోసం మనం విడిపోయి కొట్లాడడం ఎందుకు అనే భావన బిసి మేధావుల్లో ఉంది. దాన్నిబుచిగా చూపించి ఆకులానికి, ఈ కులానికి సీట్లు వచ్చాయని రెచ్చగొడుతుంటారు. తాము ఏమీ కోల్పోతున్నారో తెలియని మూగజీవులు వైరివర్గాలుగా బిసిలు విడిపోవటం వల్ల రాజకీయంగా ఊహించని నష్టం జరుగుతుంది. ప్రజాస్వామ్యం గెలవాలంటే 60 శాతంపైగా ఉన్న బిసిలకు రాజ్యాధికారం దక్కాలి. ●





# ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదు

దుంగ జయరాం

సమస్యలకి ఆత్మహత్యే పరిష్కారం అయితే ఏనాడో ఈ భూమిపై మానవ జాతి అంతరించిపోయి ఉండేది. ఆత్మహత్య చేసుకునే వారే కాదు ఆత్మహత్యలను ప్రోత్సహించే వారు కూడా చట్టం దృష్టిలో నేరస్తులే. పుట్టింది పూర్తి ఆయుష్షు వరకు బతకడానికేగాని మధ్యలో ప్రాణం తీసుకోవడానికి కాదు. సమస్యలకు ఎదురెళ్లి పోరాడాలి. కాని ఆత్మహత్య పరిష్కారం కాదు. కానీ ఆత్మహత్యలు ఆగడం లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం యేటా ప్రపంచవ్యాప్తంగా ఏడు లక్షలకుపైగానే బలవంతంగా వారి ప్రాణాలను తీసుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారి గణాంకాలు పరిశీలిస్తే 15–29 ఏళ్ల మధ్య వయస్సుగల వారిలో మరణానికి కారణం ముఖ్యంగా ప్రేమ పెళ్లిళ్లు, చదువులో ఫెయిల్ కావడం, మద్యం మత్తుపదార్థాలకు బానిసకావడం, మోసపోవడం తదితర కారణాలుగా చెప్పొచ్చు. మొత్తం జనాభాలో ప్రతిసంవత్సరం సుమారుగా 1.3శాతం మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలలో 77శాతం అల్ప,మధ్య ఆదాయ దేశాలలో జరుగుతున్నాయి. మిగిలిన 23 శాతం అధిక ఆదాయ దేశాల్లో కొనసాగుతున్నాయి. మనదేశంలో నేషనల్ క్రైమ్‌రికార్డ్స్ బ్యూరో ఆత్మహత్యలకు సంబంధించిన వివరాలను విడుదల చేసింది. 2022 ఆగస్టు నెలలో విడుదల చేసిన నివేదిక ప్రకారం మనదేశంలో యేటా ఒక లక్షకుపైగా ప్రజలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 2017 సంవత్సరంలో 1,29,887 మంది, 2018 సంవత్సరంలో 1,34,516 మంది, 2019 సంవత్సరంలో 1,39,123 మంది, 2020 సంవత్సరంలో 1,53,052 మంది, 2021 సంవత్సరంలో 1,64,033 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనిని బట్టి చూస్తే 2021వ సంవత్సరంలో నమోదైన ఆత్మహత్యలు మొదటి సంవత్సరం కంటే 7.2 శాతం ఎక్కువగా ఉంది. రాష్ట్రాలపరంగా చూస్తే అధికంగా ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రంగా మహారాష్ట్ర 22,207 (13.5శాతం) మందితో ప్రథమ స్థానంలో ఉంది. ఆ తరువాత స్థానాలలో తమిళనాడు 18,925 (11.5శాతం) మంది, మధ్యప్రదేశ్ 14,965 (9.1 శాతం) మంది, పశ్చిమ బెంగాల్‌లో 13,500 (8.2శాతం) మంది కర్ణాటకలో 13,056 (8.0 శాతం) మంది ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రాలుగా నిలుస్తున్నాయి. దేశం మొత్తం మీద ఈ ఐదు రాష్ట్రాలలోనే సుమారుగా 50.4 శాతం మంది ఆత్మహత్య చేసుకున్నట్లుగా నివేదికలు తెలుపుతున్నాయి. మిగిలిన 49.6 శాతం మంది 23 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్నారు. గమనించవలసిన విషయం ఏమిటంటే దేశం మొత్తం మీద జనాభాలో 16.9శాతం మంది ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నారు. కానీ ఆత్మహత్యల శాతం 3.6 శాతంగా ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో 4.8శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 4.9 శాతం గుజరాత్‌లో 5.4 శాతం, కేరళలో 5.8శాతం, తెలంగాణలో 6.2 శాతం, మహారాష్ట్రలో 13.5 శాతం మిగిలిన రాష్ట్రాల్లో 19.0శాతంగా నమోదయ్యాయి. మన తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌లో 8,067 మంది, తెలంగాణలో 10,171 మంది



ఆత్మహత్య చేసుకున్నారు. కేంద్రపాలిత ప్రాంతాల్లో చూస్తే ఢిల్లీలో 2840 మంది ఆత్మహత్యలు చేసుకోవడంతో ప్రథమ స్థానంలో ఉంది. తరువాత పుదుచ్చేరి 504 మందితో తర్వాత స్థానంలో నిలిచింది. ఒక లక్ష మంది జనాభాలో ఎంత మంది ఆత్మహత్య చేసుకున్నారో ఆ సంఖ్యను ఆత్మహత్య రేటుగా పరిగణిస్తారు. దీని ప్రకారం చూసుకుంటే 2021వ సంవత్సరంలో మనదేశంలో ఈ రేటు 12గా ఉంది. అండమాన్ నికోబార్ అత్యధికంగా 39.7గా ఉంది. దాని తరువాత సిక్కిం 39.2, పుదుచ్చేరి 31.8, తెలంగాణ 26.9, కేరళ 26.9 ఆత్మహత్య రేట్లుగా ఉన్నాయి. ఈ రేట్లలో తెలంగాణ 7వస్థానంలో, ఆంధ్రప్రదేశ్‌లో 17వ స్థానంలో ఉన్నాయి. చిట్టచివరి రాష్ట్రంగా బీహార్ 0.7 రేటుతో ఉంది. లింగపరంగా చూస్తే 2021 సంవత్సరంలో 72.5 శాతం మంది పురుషులు, 27.4 శాతం మంది మహిళలున్నారు. ఇదే2020లో తీసుకుంటే పురుషులు 70.9 స్త్రీలు, 29.1 శాతంతో ఉన్నారు. ఎక్కువగా మహిళలు ఆత్మహత్య చేసుకోవడానికి కారణం కట్నకానుకల వేధింపులకు సంబంధించిన సమస్యలే. వయస్సుపరంగా చూస్తే 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉన్నవారు 34.5 శాతంగా30 నుండి 40సంవత్సరాల మధ్యఉన్నవారు 31.7శాతం ఉన్నారు. ఆ ఆత్మహత్యలకు కారణాలు చూసుకుంటే కుటుంబ సభ్యులతో 33.2శాతం, అనారోగ్య కారణాల వలన 18.6శాతం, మాదకద్రవ్యాలకు బానిస అయిన వారు 6.4 శాతం, వైవాహిక సమస్యలతో 4.8శాతం, ప్రేమకు సంబంధించిన వ్యవహారాలతో 4.6 శాతం దివాలా తీయడం, అప్పులు తీర్చలేనివారు 3.9 శాతం నిరుద్యోగంతో 2.2శాతం, నైపుణ్యం, వృత్తిపరమైన సమస్యలతో 1.6శాతం దగ్గరివారి మరణవేదన భరించలేక 1.2శాతం, పేదరికం వలన 1.1 శాతం, ఆస్తితగాదాల వల్ల 1.1శాతం, పరీక్షలలో తప్పినవారు 1.0శాతం, పరువుపోయిందని 0.5 శాతం, అక్రమ సంబంధాల వలన 0.4 శాతం, సంతానం లేదని 0.2 శాతం కారణాలు తెలియని సమస్యలతో 9.7శాతం, ఇతర సమస్యలతో 9.2 శాతం ఆత్మహత్యలు చేసుకున్నారు. సమస్యలతో బాధపడేవారిని గుర్తించి ముందుగా మిత్రులు, కుటుంబ సభ్యులు ధైర్యం ఇవ్వాలి. తల్లిదండ్రులు వారి పిల్లల చదువులలో ఒత్తిడిపెట్టరాదు. చదువంటే కేవలం ఐఐటిల్లో ఇంజినీర్లు, ఎయిమ్స్‌లో డాక్టర్లే కాదని గుర్తెరగాలి. విద్యార్థుల స్థాయి, ఇష్టాలను బట్టి ఇవి మారుతాయి. కుటుంబ సమస్యలు వచ్చినప్పుడు సమస్య పరిష్కారం కోసం పెద్దవారిని ఆశ్రయించాలి. వేధింపులకు గురవుతున్న మహిళలు ధైర్యంగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలి. ఇప్పుడు చట్టాలు కూడా గట్టిగానే ఉన్నాయి. అనారోగులకు వైద్యులు ధైర్యం చెప్పాలి. మేజర్లయితే ప్రేమికుల వివాహానికి పెద్దలు అడ్డుచెప్పకూడదు. అలాగే విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులు ఎంత కష్టబడి చదివిస్తున్నారో ఆలోచించాలి. మాదకద్రవ్యాలు తీసుకుంటున్న వారిని తల్లిదండ్రులు రేహాబిలిటేషన్ కేంద్రానికి తీసుకువెళ్లి వైద్యం చేయించాలి. సంతానం లేని వారు అనాథ పిల్లల్ని పెంచుకోవాలి. కళాశాలల్లో యూనివర్సిటీలతోపాటుగా సామాన్య ప్రజలకి అవగాహన కలిగించడానికి కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. చివరగా దేనికైనా చావు పరిష్కారం కాదని గుర్తెరగాలి. అప్పుడే ఆత్మహత్యలు లేని ప్రపంచాన్ని చూడగలం. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఢిల్లీలో మరింత పెరిగిన కాలుష్యం

**న్యూఢిల్లీ, నవంబర్ 13:** ఇప్పటికే కాలుష్య కోరల్లో చిక్కుకున్న దేశ రాజధాని ఢిల్లీని దీపావళి వేడుకలు మరింత కష్టాల్లోకి నెట్టాయి. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో కాలుష్యం తీవ్రస్థాయికి చేరింది. తేలికపాటి వర్షంతో నగరంలో పరిస్థితి కాస్త మెరుగుపడిన విషయం తెలిసిందే. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేసి ఢిల్లీ వాసులు దీపావళి సందర్భంగా టపాసులు పేల్చడంతో రాజధాని ప్రాంతంలో మరోసారి దట్టమైన పొగ అలుముకుంది. దీంతో ఎక్యూఐ అత్యంత ప్రమాదకరస్థాయికి పెరిగింది. ఆదివారం రాత్రి ఏకంగా 680కి పెరిగినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా, దీపావళి ఎఫెక్ట్‌తో దేశంలోని మరో రెండు నగరాలు కూడా ఢిల్లీ సరసన చేరాయి. ప్రపంచంలోనే 10 అత్యంత కాలుష్య నగరాల జాబితాను స్విస్ గ్రూప్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ తాజాగా విడుదల చేసింది. ఆ జాబితా ప్రకారం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో దేశరాజధాని ఢిల్లీ అగ్రస్థానంలో నిలిచింది. ఇక మరో రెండు భారతీయ నగరాలు కూడా టాప్ 10లో నిలిచాయి. దీపావళి కారణంగా పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా, మహారాష్ట్ర రాజధాని ముంబై నగరాలు కూడా తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్నాయి. సోమవారం ఉదయం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 420గా నమోదైంది. ఇది ప్రమాదకర కేటగిరీ కిందకి వస్తుంది. ఇక ఇదే జాబితాలో ఎయిర్ క్వాలిటీ సూచిక 196తో కోల్‌కతా నాలుగో

## ఆ వరుసలోనే మరో రెండు నగరాలు కూడా..



స్థానంలో ఉంది. ఎయిర్ క్వాలిటీ సూచిక 163తో ముంబై 8వ స్థానంలో నిలిచింది. ఎక్యూఐ సూచిక 400 నుంచి 500 మధ్య నమోదైతే వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు. ఈ స్థాయిలో ఉండే వాయు కాలుష్యం ఆరోగ్యవంతమైన వ్యక్తులపై కూడా ప్రభావం చూపుతుంది. ఇప్పటికే ఏదైనా వ్యాధులతో బాధపడుతున్నవారికి ఇది అత్యంత ప్రమాదకరం. ఎయిర్ క్వాలిటీ సూచిక 150 నుంచి 200 మధ్య నమోదైతే అస్తమా, ఊపిరితిత్తులు, గుండె సమస్యలతో బాధపడుతున్న వారు అస్వస్థతకు గురయ్యే అవకాశాలు ఎక్కువ. ఎక్యూఐ 0 నుంచి 50 మధ్య ఉంటే మాత్రమే పరిస్థితులు మెరుగ్గా ఉన్నట్లు. ఇదిలా ఉండగా దేశరాజధానిలో ఈ కాలుష్యం రాజకీయ విమర్శలకు దారితీసింది. ఆప్, బిజెపి ఒకదానిపై ఒకటి ఆరోపణలు చేసుకున్నాయి. గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న వేళ ప్రజలు టపాసులు కాల్చేలా బిజెపి నేతలు రెచ్చగొట్టారని ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ ఆరోపించారు. కొన్ని ప్రాంతాల్లో ఉద్దేశపూర్వకంగా టపాసులు కాల్చడం కనిపించింది. గాలి నాణ్యత దిగజారి పోకూడదని ఢిల్లీ ప్రజలు కోరుకున్నారు. కానీ ప్రజలు టపాసులు కాల్చేలా బిజెపి రెచ్చగొట్టింది. ఇప్పుడు ఆ పార్టీ నేతల ప్రవర్తనకు ఢిల్లీ మూల్యం చెల్లిస్తోంది. టపాసులు కాల్చకపోయుంటే ఢిల్లీ వాతావరణం శుభ్రంగా ఉండేది అని ఆప్ నేత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆప్ విమర్శలను బిజెపి ఖండించింది. ప్రజలు తక్కు వమోతాదు ధ్వని ఉన్న టపాసులు మాత్రమే పేల్చారు. ప్రజలు దీపావళి జరుపుకోవడం పట్ల కాంగ్రెస్‌తో సహా కొన్ని పార్టీలకు ఇబ్బందిగా ఉంది. రెండు రోజుల క్రితం నగరంలో వర్షం కురిసింది. వర్షానికి ముందు వరకు వాయు నాణ్యత సూచీ ఎంతుంది? ఇప్పుడు ఎంతకు చేరింది? అని విమర్శలను తోసిపుచ్చింది. కొద్దిరోజుల క్రితం పోల్చుకుంటే ఎక్యూఐ మెరుగ్గానే ఉన్నట్లు చెప్పింది. గత వారాంతంలో ఢిల్లీలో మోసర్తు వర్షాలు కురవడంతో వాయు నాణ్యత సూచీ కాస్త మెరుగుపడింది. ఆదివారం సాయంత్రం ఎక్యూఐ 218గానే నమోదైంది. కాలుష్య పరిస్థితుల దృష్ట్యా ఢిల్లీలో టపాసులు వినియోగంపై సుప్రీం కోర్టు పూర్తి నిషేధం విధించినప్పటికీ చాలా చోట్ల అర్ధరాత్రి వరకు బాణసంచా మోత మోగింది. దీంతో సోమవారం ఉదయానికి ఢిల్లీలో గాలి నాణ్యత మళ్లీ క్షీణించింది. దాంతో నిషేధాన్ని అమలు చేయడంలో ఢిల్లీ అధికారులు విఫలమయ్యారని నెటిజన్లు దుయ్యబడుతున్నారు.

# హమాస్ కమాండర్ అహ్మద్ సియామ్ హతం



**గాజా,నవంబరు 13 :** గాజా ఆస్పత్రిలో వెయ్యి మందిని బందీచేసి హమాస్ ఉగ్రవాది, కమాండర్ అహ్మద్ సియామ్ హతమయ్యారు. ఫైటర్ జెట్ దాడిలో అతను ప్రాణాలు కోల్పోయినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. గాజాలో ఉన్న ప్రజలు తరలింపు ప్రక్రియను అహ్మద్ సియామ్ అడ్డుకున్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ దళాలు పేర్కొన్నాయి. హమాస్ సీనియర్ కమాండర్ అహ్మద్ సియామ్‌ను హతమార్చినట్లు ఇజ్రయెల్ మిలిటరీ తెలిపింది. అయితే అతను సుమారు వెయ్యి మంది వ్యక్తుల్ని గాజా ఆస్రత్రిలో బంధించినట్లు తెలుస్తోంద. గాజాలో ఉన్న ప్రజల తరలింపు ప్రక్రియను అహ్మద్ సియామ్ అడ్డుకున్నట్లు ఇజ్రాయిల్ డిఫెన్స్ దళాలు పేర్కొన్నాయి. రంతిసి ఆస్పనరతిలో బందీలను దాచిపెట్టినట్లు ఐడీఎఫ్ తెలిపింది. హమాస్‌కు చెందిన నాసిర్ రద్వాన్ కంపెనీ కమాండరే అహ్మద్ సియామ్. గాజా సిటిలో ఉన్న అల్ బురాక్ స్కూల్‌లో దాచుకున్న సమయంలో జరిగిన ఫైటర్‌జెట్ దాడిలో సియామ్ హతమయ్యాడు. అతనితో పాటు హమాస్ ఆపరేటివ్స్ కూడా ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. షిన్ బెట్, మిలటరీ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ ఇచ్చిన సమాచారం ఆధారంగా ఐడీఎఫ్ ఆ దాడి చేసినట్లు తెలుస్తోంది. ద గివాటీ బ్రిగేడ్ టూప్స్ ఫైటర్ జెట్‌ను ఆపరేట్ చేశాయి. హమాస్ ఉగ్రవాదులు నక్కి ఉన్న ప్రాంతాన్ని పేల్చేశాయి.

## బందీల విడుదలకు హమాస్‌తో ఒప్పందానికి ఇజ్రాయెల్ ఓకే?



**జేరూసలెం,నవంబరు 13 :** హమాస్‌తో పోరు వేళ..బందీల విడుదలకోసం ఇజ్రాయెల్ ఒప్పందం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మాటలను బట్టి ఈ విషయం వెల్లడవుతుంది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకర పోరు జరుగుతోంది. దాంతో గాజా పౌరుల బతుకు ఛిద్రమవుతోంది. ఇదే సమయంలో అంతర్జాతీయంగా పలు దేశాలు కాల్పుల విరమణ కోసం డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బందీలను విడిపించుకునేందుకు ఇజ్రాయెల్ కాస్త పట్టు సడలిస్తోందా? బందీల కోసం హమాస్‌తో ఒప్పందం దిశగా అడుగులు వేస్తోందా? అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒప్పందం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు సూచనప్రాయంగా వెల్లడించడమే ఇందుకు కారణం. బెంజమిన్ యూఎస్ మీడియాతో మాట్లాడుతూ. మేం ఆ ఒప్పందం చేసుకుంటాం. ఈ ఒప్పందం చేసుకుంటామంటూ ఎన్నో ఉహాగానాలు వినిపించాయి. కానీ మేం గాజలో భూతల దాడులు ప్రారంభించిన కొద్దిసేపటికే అంతా మారిపోయింద్ని అని వ్యాఖ్యానించారు. అయితే బందీలను విడిపించుకోవడానికి ఏదైనా ఒప్పందం జరిగే అవకాశం ఉంటుందా..? అని ప్రశ్నించగా.. ఉండొచ్ఛు అని ప్రధాని బదులిచ్చారు. దాని గురించి వివరాలు వెల్లడించడానికి మాత్రం నిరాకరించారు. నేను దాని గురించి ఎంత తక్కువ మాట్లాడినే.. అది కార్యరూపం దాల్చడానికి అన్ని అవకాశాలు ఉంటాయ్ను అని తెలిపారు. అలాగే బందీలు విడుదల కాకుండా గాజాలో కాల్పుల విరమణ ఉండదని నెతన్యాహు స్పష్టం చేస్తున్నారు. హమాస్ చెరలో ఉన్నవారిని విడిపించేందుకు వీలైనన్నీ ప్రయత్నాలు చేస్తామని వెల్లడించారు. మరోవైపు..బందీల విడుదల కోసం సంప్రదింపులు జరుగుతున్నాయని, వాటి గురించి బయటకు ఎంత తక్కువగా చెప్తే, అంత మంచిదని శ్వేతసౌధ ప్రతినిధి జూన్ కిర్బీ అన్నారు. ఉత్తర గాజాలో ఉన్న పలు ఆసుపనరతులను ఐడీఎఫ్ దళాలు చుట్టుముట్టాయి. వీటిలో గాజాలో అతి పెద్దదైన ఆల్-షిపా, రెండో అతిపెద్దదైన ఆల్ ఖుద్స్ ఉన్నాయి. దీంతో ఆసుపత్రుల్లో వైద్యపరికరాలు, మందులసరఫరా కష్టతరం అవుతోంది. గాజా ప్రధాన ఆసుపరతి ఆల్ షిపా వద్ద భీకరంగా పోరు జరుగుతోంది. మరో పక్క తాము 20 మంది హమాస్ ఉగ్రవాదుల్ని బంధించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. దర్యాప్తు నిమిత్తం వారిని ఇజ్రాయే తరలించినటులన పేర్కొంది. భూతల దాడుల వల్ల తాము 44 మంది సైనికులన కోల్పోయినట్లు వెల్లడించింది.

# భారత్ విద్యార్థుల చూపు అమెరికా వైపే

## 35 శాతానికి పెరిగిన ప్రవేశాలు!



**లండన్, నవంబరు 13:** ఓపెన్ డోర్స్ నివేదిక ప్రకారం.. 2022-23 విద్యా సంవత్సరానికి అమెరికా యూనివర్సిటీల్లో చేరిన అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 12 శాతం పెరిగింది. అమెరికా యూనివర్సిటీల్లో ఉన్నత చదువుల కోసం విదేశీ విద్యార్థుల తాకిడి పెరుగుతోంది. తాజాగా అది కరోనా మహమ్మారి మునుపటి స్థితికి చేరుకున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అమెరికా విదేశాంగ శాఖ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఓపెన్ డోర్స్ అనే స్వచ్ఛంద సంస్థ గణాంకాల ప్రకారం 2022-23 విద్యా సంవత్సరానికి అమెరికా యూనివర్సిటీల్లో చేరిన అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 12 శాతం పెరిగింది. గత 40 యేళ్లలో ఈ స్థాయిలో పెరగడం ఇదే గరిష్టం. ఈ యేడాది విదేశీ విద్యార్థుల్లో భారత్ నుంచి వచ్చిన వారిలో 35 శాతం పెరుగుదల కనిపించడం గమనార్హం.

**భారత్ నుంచి భారీగా:** అమెరికా యూనివర్సిటీల్లో నమోదు చేసుకున్న విదేశీ విద్యార్థుల్లో చైనా అగ్రస్థానంలో కొనసాగుతోంది. చైనా నుంచి దాదాపు 2.9లక్షల మంది (27 శాతం) నమోదు చేసుకోగా రెండో స్థానంలో ఉన్న భారత్ నుంచి 2,69.000మంది (25 శాతం) అమెరికాలో ఉన్నత చదువుల కోసం వివిధ యూనివర్సిటీల్లో నమోదు చేసుకున్నారు. ఈ రెండు దేశాల నుంచే 53శాతం మంది ఉంటున్నారు. భారత్ నుంచి యేటా ఈ సంఖ్య క్రమంగా పెరుగుతుండగా.. చైనా నుంచి గత మూడేళ్లుగా తగ్గుముఖం పట్టినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. చైనా, భారత్‌ల తర్వాత దక్షిణ కొరియా, కెనడా, వియత్నాం, తైవాన్, నైజీరియా దేశాలు ఉన్నాయి. ఈ యేడాది మాత్రం బంగ్లాదేశ్ (28 శాతం), కొలంబియా, ఘనా (32శాతం), భారత్ (35శాతం), ఇటలీ,నేపాల్ (28శాతం), పాకిస్థాన్ (16శాతం), స్పెయిన్ నుంచి అమెరికా బాట పట్టిన విద్యార్థుల్లో భారీ పెరుగుదల కనిపించింది. అమెరికా గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో విదేశీ విద్యార్థులు ఎక్కువగా సైన్స్, టెక్నాలజీ, బిజినెస్ విభాగాల్లోనే నమోదు చేసుకుంటున్నారు. కొంతకాలంగా ఈ ప్రోగ్రామ్‌లలో 21 శాతం పెరుగుదల కనిపించగా. అండర్‌గ్రాడ్యుయేట్లలో ఒకశాతం పెరిగింది. గణితం, కంప్యూటర్ సైన్స్ ప్రోగ్రామ్‌లలో చాలా పురోగతి కనిపిస్తోంది. ఈ తర్వాత ఇంజినీరింగ్, బిజినెస్ విభాగాలు ఉన్నాయి. ఇక అంతర్జాతీయ విద్యార్థులకు గమ్యస్థానంగా ఉన్న ఇలినోయ్, టెక్సాస్, మిషిగాన్‌లు సహా 24రాష్ట్రాల్లో చైనా కంటే భారతీయ విద్యార్థులే అధికంగా ఉండటం విశేషం.

కొవిడ్‌కంటే ముందు (2018)లో అమెరికా ఉన్నత విద్య కోసం నమోదు చేసుకునే అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య (2015-16 నుంచి) యేటా సుమారు 11 లక్షలుగా ఉంటోంది. కొవిడ్ తర్వాత రెండేళ్లపాటు ఈ సంఖ్య తగ్గింది. తాజాగా క్రమంగా పెరుగుతూ ఈ యేడాది మళ్లీ 11 లక్షలకు చేరవయ్యింది. ఇలా విదేశీ విద్యార్థులను గణనీయంగా ఆకర్షిస్తున్నప్పటికీ.. స్థానిక విద్యార్థులను రప్పించడంలో అమెరికా ఉన్నత విద్యాసంస్థలు కష్టాలు పడుతున్నట్లు నివేదికలు చెబుతుండటం విశేషం. ఇలా విదేశాల్లో ఉన్నత చదువు కోసం ప్రయత్నించే అంతార్జాతీయ విద్యార్థులకు గత వందేళ్లుగా 'అమెరికానే గమ్యస్థానంగా ఉందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ సిఇఒ అల్లాన్ ఇ.గుడ్‌మ్యాన్ పేర్కొన్నారు. విద్య విషయంలో భారత్‌తో అమెరికా బలమైన భాగస్వామ్యం కలిగి ఉందని.. ఇది మరింత బలోపేతం అవుతోందని విదేశాంగ శాఖ విద్యవిభాగానికి చెందిన మారియిఎన్ అభిప్రాయపడ్డారు.

# 'ఇక ప్రపంచం మౌనంగా ఉండదు'..

## గాజా ఆస్పత్రి పరిస్థితులపై డబ్ల్యూహెచ్ఒ ఆవేదన

**గాజా,నవంబరు 13 :** ఇజ్రాయెల్ -హమాస్ పోరు కారణంగా గాజాలోని ఆల్-షిఫా ఆస్పత్రిలో నెలకొన్న భయానక పరిస్థితులపై డబ్ల్యూహెచ్‌వో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తక్షణమే కాల్పుల విరమణ జరగాలని అత్యంత పిలుపునిచ్చింది. హమాస్ నెట్‌వర్క్ లక్ష్యంగా ఇజ్రాయెల్ సాగిస్తున్న భీకర భూతల పోరులో గాజాలోని అతి పెద్ద ఆస్పత్రి అల్‌షిఫా వద్ద హృదయ విదారకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఆస్పత్రి అల్‌షిఫా వద్ద హృదయ విదారక పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఆస్పత్రి కింద హమాస్ ప్రధాన కమాండ్ సెంటర్ ఉందని అనుమానిస్తున్నా ఇజ్రాయెల్ దళాలు చుట్టుముట్టాయి. దీంతో ఈ హాస్పిటల్‌లో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. వైద్యపరికారాలు, మందుల సరఫరాకు కూడా తీవ్ర ఆటంకం ఏర్పడంతో రోగుల ప్రాణాలు కోల్పోతూన్నరు. ఈ పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం. వ్యక్తం చేసింది. ఇక ప్రపంచం మౌనంగా ఉండబోదని.. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని అత్యవసర పిలుపు నిచ్చింది. గాజాలోని అల్-షిఫా ఆస్పత్రి ఆరోగ్య నిపుణులను సప్రదించగలిగాం. అక్కడ పరిస్థితులు ప్రమాదకరంగా భయంకరంగా ఉన్నాయి. మూడు రోజులుగా విద్యుత్, నీటి సరఫరా లేదు. ఇంటర్నెట్ కనెక్షన్ కూడా అంతంత మాత్రంగానే ఉంది. దీనివల్ల ఆ ఆస్పత్రికి మేం అత్యవసర సాయం అందించలేకపోతున్నాం. ఈ ప్రాంతంలో నిరంతరంగా కొనసాగుతున్న కాల్పులు, బాంబు దాడులు ఇప్పటికే సంక్షిష్టంగా ఉన్నపరిసితులను మరింత తీవ్రం చేశాయి. రోగుల మరణాలు గణనీయంగా పెరుగుతుండటం విచారకరం. ప్రస్తుతం ఆ ఆస్పనరతి.. ఎలాంటి వైద్యసేవలు అందంచలేకపోతుంది. ప్రజలకు సరక్షిత ప్రాంతాలుగా ఉండాల్సిన ఆస్పత్రుల్లో మరణాలు నిరాశ, నిస్పృహాలతతో కూడిన దృశ్యాలు కన్పిస్తున్నాయి. ఇక, ఈ ప్రపంచ మౌనంగా ఉండదు. కాల్పుల విరమణ.. తక్షణమే జరగాలి అని డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్ ఆధానమ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హమాస్ సొరంగాలను లక్ష్యయంగా చేసుకుని ఉత్తర గాజాలో చాలా దూరం చొచ్చుకొచ్చిన ఇజ్రాయెల్ దళాలు భీకర దడులు కొనసాగిస్తున్నాయి. ఐరాస మానవతా సంస్థ గణాంకాల ప్రకారం ఈ ప్రాంతంలోని 36 ఆస్పత్రుల్లో 20 హస్పిటళ్లు ఇప్పుడుపనిచేయడం లేదు. మరోవైపు, నిరంతరంగా సాగుతున్న బాంబు దాడులతో ఉత్తర



గాజాలో చాలామంది అల్‌షిఫా ఆసుపత్రి వద్ద ఆశ్రయం పొందుతూన్నారు. ఇప్పుడు ఆ ప్రాంతాన్ని ఐడీఎఫ్ చుట్టు ముట్టడంతో అనేకమంది సామాన్యపౌరులు అందులో చిక్కుకు పోయారని అంతర్జాతీయ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయతే, ఈ ఆస్పనరతిని హమాస్ తమ రక్షణ కవచంగా వాడుకుంటోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది.



# కేబినెట్‌లో మార్పులు చేసిన బ్రిటన్ ప్రధాని

## ఇంటీరియర్ మంత్రి సుయెల్లా బ్రేవర్మన్‌పై వేటు

## ఆమె స్థానంలో జేమ్స్ క్లేవర్లీ నియామకం

## కొత్త విదేశాంగమంత్రిగా మాజీ ప్రధాని డేవిడ్ కామెరాన్

**లండన్, నవంబరు 13:** బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఆ దేశ హోమ్‌మంత్రి సెయెల్లా బ్రేవర్మన్‌ను పదవి నుంచి తొలగించారు. కొద్దిరోజుల క్రితం లండన్‌లో పాలస్తీనా మద్దతుదారులు చేపట్టిన ర్యాలీని నియంత్రించడంలో పోలీసుల తీరును విమర్శిస్తూ సుయెల్లా బ్రేవర్మన్ ఒక కథనాన్ని ప్రచురించారు. దీనిపై సర్వత్రా తీవ్ర విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఆమె ఇతరులను రెచ్చగొట్టేలా కథనాన్ని ప్రచురించారని, దానివల్లే పాలస్తీనా మద్దతుదారులు పెద్దఎత్తున లండన్ వీధుల్లోకి వచ్చారని, ఆమెను పదవి నుంచి తొలగించాలని డిమాండ్లు పెరిగాయి. ఈ నేపథ్యంలో బ్రేవర్మన్‌ను మంత్రి పదవి నుంచి తొలగిస్తూ సోమవారం ప్రధాని సునాక్ నిర్ణయం తీసుకున్నారు. బ్రిటన్ కేబినెట్‌లో సుయెల్లా సీనియర్ మంత్రి. గతంలో మాజీ ప్రధాని లిజ్‌ట్రస్ మంత్రివర్గంలోనూ ఆమె పనిచేశారు. అప్పట్లో లిజ్‌ట్రస్ ప్రభుత్వం గందరగోళ సమయాన్ని ఎదుర్కొంటోందని విమర్శలు చేశారు. అదే సమయంలో వలసల అంశంపై అధికారిక పత్రాలకు సంబంధించి నిబంధనలను ఉల్లంఘించినందుకు బాధ్యత వహిస్తూ..ఆమె తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం రిషి సునాక్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఆమెకు మద్దతుగా నిలిచి, ఇంటీరియర్ మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. తాజా ఆమె ప్రచురించిన కథనం వివాదాస్పదం కావడంతో మరోసారి పదవి కోల్పోయారు. గతంలో ఆమె వలదారులపై చేసిన విమర్శలు తీవ్ర దుమారం రేపాయి.

**డేవిడ్ కామెరాన్‌కు విదేశాంగ శాఖ:** మరోవైపు, మంత్రివర్గంలో ప్రధాని రిషిసునాక్ కీలక మార్పులు చేశారు. సుయెల్లా బ్రేవర్మన్ స్థానంలో జేమ్స్



క్లేవర్లీకి హోంమంత్రిత్వ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు ఆయన విదేశాంగ మంత్రిగా ఉన్నారు. ఇక, విదేశాంగ శాఖ బాధ్యతలను మాజీ ప్రధాని డేవిడ్ కామెరాన్‌కు అప్పగించారు. కాగా.. ఓ మాజీ ప్రధాని, చట్టపసభల్లో లేని నేతకు ఇలా మంత్రివర్గంలో స్థానం కల్పించడం యుకె రాజకీయాల్లో అరుదైన సందర్భంగా, త్వరలోనే ఆయనను ఎగువ నామినేట్ చేయనున్నట్లు బ్రిటన్ ప్రభుత్వం వెల్లడించింది. కామెరాన్ 2010 నుంచి 2016 వరకు బ్రిటన్ ప్రధానిగా వ్యవహరించిన విషయం తెలిసిందే.



# కాంగ్రెస్ పతనానికి కౌంట్‌డౌన్ షురూ

## ముంగేలి ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ

**రాయ్‌పూర్, నవంబరు 13:** చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ నిష్క్రమణకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. తొలి దశ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అంతం ఖాయమైందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 17న మలి విడత పోలింగ్‌కు ముందు సోమవారం ముంగేలిలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. కాంగ్రెస్ దౌర్భాగ్య పాలనకు చత్తీస్‌గఢ్ ప్రజలు చరమగీతం పాడనున్నారని చెప్పారు. ఐదేళ్ల పాటు మిమ్మల్ని దోచుకున్న కాంగ్రెస్ పాలకులను సాగనంపే సమయం ఆసన్నమైందని అన్నారు. కాంగ్రెస్‌పార్టీని ప్రజలు ఇక ఎంతమాత్రం కోరుకోవడంలేదు. చత్తీస్‌గఢ్ సిఎం భూపేష్ బఘేల్ రాష్ట్రంలో అవినీతి పాలనతో కోట్లు దండుకున్నారని దుయ్యబట్టారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అవినీతి నేతలపై చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. చత్తీస్‌గఢ్ సిఎం తన నియోజకవర్గంలో ఓడిపోతారని మీడియా మిత్రులు తనకు చెప్పారని వివరించారు. మహదేవ్ బెట్టింగ్ యాప్ స్కామ్‌లో కాంగ్రెస్ నేతలకు సంబంధం ఉందని ప్రధాని మోడీ ఆరోపించారు. మహదేవ్ యాప్ స్కామ్‌లో రూ. 508 కోట్ల అవినీతి జరిగిందని, కేసులో పెద్ద మొత్తంలో నగదును దర్యాప్తు సంస్థలు స్వాధీనం చేసుకున్నాయని చెప్పారు. చత్తీస్‌గఢ్ సిఎంకు అత్యంత సన్నిహితుడు ఈ కేసులో జైలులో ఉన్నారని గుర్తు చేశారు. ఈ స్కామ్‌లో సిఎంకు ఎంత డబ్బు ముట్టింది, పార్టీ నేతలు ఎంత తీసుకున్నారు, ఢిల్లీకి ఎంత డబ్బు చేరిందనే వివరాలను కాంగ్రెస్ వెల్లడించాలని ప్రధాని మోడీ డిమాండ్ చేశారు.

# తమిళనాడులోని ఆ ఏడు గ్రామాల్లో.. నిశ్శబ్ద దీపావళి

**చెన్నై,నవంబర్ 13:** తమిళనాడుఈ రోడ్‌లోని ఏడు గ్రామాల్లో ఏటా 'నిశ్శబ్ద' దీపావళి చేసుకుంటారు. దీపావళి పర్వదినంవేళ దివ్వెల వెలుగు లేకాదు. బాణసంచా మోత కూడా సాధారణమే కానీ తమిళనాడు ఈరోడ్ జిల్లాలోని ఆ ఏడు గ్రామాల్లో మాత్రం ఈ పండగను నిశ్శబ్దం చేసుకుంటారు. కేవలం దీపాలకే పరిమితమవుతారు. కారణం ఆ పల్లెలకు సమీపంలో ఓ పక్షుల సంరక్షణకేంద్రం ఉండటమే. దేశవిదేశాలనుంచి వలస వచ్చేవేలాది పక్షులు టపాలసుల శబ్దంతో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందకు ఈజాగ్రత్తలు తీసుకుంటారు. దాదాపు 22 ఏళ్ల నుంచి ఈ పద్ధతినే పాటిస్తున్నారట. ఈ రోడు జిల్లాలోని సెల్లప్పం పాళయం, వడముగమ్ వెల్లోడ్, సెమ్మదం పాలయం, కరుక్కనకట్టు వాలాసు పుంగపాడి తదితర ఏడు గ్రామాలు ఈ రోడ్ జిల్లాలోని వెలోడ్ల్ పక్షుల సంరక్షణ కేంద్రానికి సమీపంలో ఉంటాయి. అయితే .. అక్టోబరు నుంచి జనవరి మధ్యకాలంలో విదేశానికి చెందిన వేలాదిపక్షులు ఈ కేంద్రానికి వలసవచ్చి గుడ్డు పెట్టి పొదుగుతాయి. ఈ నేపథ్యంలో పక్షులకు



అనువైన వాతావరణం కల్పించేందకు, వాటిని భయపెట్టకుండా ఉండేందకుగానూ పక్షుల కేంద్రానికి చుట్టుపక్కల నివసించే 900లకు పైగా కుటుంబాలు బాణాసంచా పెల్చొద్దని నిర్ణయం తీసుకున్నాయి. గత 22 ఏళ్లుగా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నాయి. దీపావళి పండుగ సందర్భంగా ఇక్కడ కుటుంబాలు తమ పిల్లలకు నూతనవస్త్రాలు కొనివ్వడమే గాకుండా. టపాకాయలకు బదులు కాకరపువ్వొత్తుల వంటివి మాత్రమే కాల్చేందుకు అనుమతిస్తాయని ఓ వార్తాసంస్త తెలిపింది. ఈ ఏడాది కూడా ఇక్కడి గ్రామస్థులు తమదైన రీతిలో దీపావళిని ఆనందంగా చేసుకుని తమ నిశ్శబ్ద సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది. దీంతో ఈ రెండు రోజుల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు నమోదు కాలేదని చెప్పింది.



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
14 మంగళవారం, నవంబర్ 2023 

### తాళ్ళరేవు మండలంలో

# ఘోర రోడ్డు ప్రమాదం

## అక్కడికక్కడే ముగ్గురి మృతి

**కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం నవంబర్ 13, ప్రభాతవార్త:**

తాళ్లరేవు మండలం 216 జాతీయ రహదారిపై లచ్చిపాలెం వద్ద ఘోర రోడ్డుప్రమాదం జరిగింది.రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న ఇటుకల లోడుతో ఉన్న ట్రాక్టరును కాకినాడ వైపుకు వెళుతున్న మోటారు సైకిలు ఢీకొట్టడంతో మోటారు సైకిలుపై ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులలో ముగ్గురు సంఘటనా స్థలంలోనే మృతిచెందారు.మరొక వ్యక్తికి తీవ్రమైన గాయాలయ్యాయి.గాయపడిన వ్యక్తిని తాళ్ళరేవు ఆసుపత్రికి తరలించారు.మృతి చెందిన వారిలో తాళ్ళరేవు మండలం తాళ్లరేవు పంచాయతీ రచ్చవారిపేటకు చెందిన ఓలేటి శ్రీను, వైదాడి రాజు కాగా ,ఐ. పోలవరం మండలం ఎదుర్లంక జగనన్న కాలనీకి చెందిన పాలెపు ప్రసాద్ ఉన్నారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రచ్చ శ్రీను తాళ్ళరేవు బైపాస్ లోనే ఒక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్య నిమిత్తం కాకినాడ కి తరలించారు. నలుగురు పెయింటింగ్ పనులు చేసుకుంటుండగా, నలుగురు ఒకే బండిపై వెళ్తూ ఆగి ఉన్న ట్రాక్టర్ ను బలంగా ఢీకొట్టి ఊహించని ప్రమాదానికి గురయ్యారు.తమ బిడ్డలు కళ్లెదురుగా విగత జీవులు పడి ఉండడంతో వారి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. సంఘటన స్థలానికి కాకినాడ డి.ఎస్.పి పి మురళీకృష్ణ రెడ్డి, సిఐ కె శ్రీనివాస్ చేరుకుని ప్రమాదానికి గల కారణాలను విచారించారు. ఈ ఘటనపై కోరంగి ఎస్సై రవి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## జనవరిలోగా అర్హులందరికీ ఇళ్లపట్టాలు -ఎమ్మెల్యే జక్కంపూడి.

**రాజమహేంద్రవరం నవంబర్ 13 ప్రభాతవార్త.**

నియోజకవర్గంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికీ జనవరిలోగా ఇళ్లపట్టాలు అందిస్తామని రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలో మునికూడలి గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా విజ్ఞప్తులను పరిశీలిస్తూ వాటిని పరిష్కరించాలంటూ అదేశాలిచ్చారు. పలుచోట్ల మహిళలు ఎమ్మెల్యే రాజాకి హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలనా సౌలభ్యం కోసం, ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉండడంకోసం సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి దేశ చరిత్రలో ఒక గొప్ప సువర్ణధ్యాయాన్ని తీసుకొచ్చిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు. రాష్ట్రంలో ఇళ్లస్థలలు పెద్ద ఎత్తున అందించిన ఘనత కూడా తమ పార్టీదేనని అన్నారు. మండలంలో గత నాలుగేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఇంకా ఎవరికైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడంకోసం గడపగడపకూ కార్యక్రమం అని అన్నారు. రహదారి విస్తరణ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతూన్నాయని అన్నారు. అర్హుడైన ప్రతీ లబ్ధిదారునికీ ఇళ్లస్థలాలను జనవరిలోగా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ఎంపిపి గుర్రాల జ్యోస్న, గంటా శ్రీనివాసరావు, పెదపాటి రమేష్ బాబు, పిచ్చికల రవికుమార్, కొల్లి చిరంజీవి, పిచ్చికల విజయ్ కుమార్, సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు..



# నేటినుండి శతకోటి లలిత కుంకుమార్చన తో మహాశక్తి యాగం...



### : శ్రీ పీఠం వేదికగా దేశ చరిత్ర లో 30 రోజులపాటు మహాశక్తి యాగనికి శ్రీకారం

### : పూజ్య శ్రీ స్వామి పరిపూర్ణానంద సరస్వతి

**కాకినాడ రూరల్,నవంబర్ 13(ప్రభాతవార్త):**

మండలంలోని రమణయ్యపేట శ్రీ పీఠం లో కొలువైన శ్రీ ఐశ్వర్యాంబికా సమేత సుందరేశ్వర స్వామి గోశాల ప్రాంగణంలో పూజ్యశ్రీ దయానంద స్వామి ఆశీస్సులతో స్వామి పరిపూర్ణానంద ఆధ్వర్యంలో దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా కార్తీకమాసం చివరివరకు మహాశక్తి యాగం నిర్వహిస్తున్నట్లు స్వామి పరిపూర్ణానంద పేర్కొన్నారు. సోమవారం యాగశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో స్వామి పరిపూర్ణానంద యాగం యొక్క విశిష్టతను, సుమారు పదివేల భక్తులచే నిర్వహించే శతకోటి లలిత కుంకుమార్చన గురించి వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఈ సమావేశంలో స్వామీజీ మాట్లాడుతూ

శ్రీ పీఠం వేదికగా వంద కోట్ల కుంకుమ అర్చన దేశం లోనే జరగడం ,బగలాముఖి దేవతను పూజించటం దేశ చరిత్ర లో ఇది ఒక మైలు రాయిగా నిలుస్తుందన్నారు.ముప్పై రోజుల పాటు అమ్మవారి దీక్ష తీసుకొని ఉదయం ఏనిమిది గంటల నుండి మహాశక్తియాగం మొదలుపెట్టి అమ్మవారికి 27 నక్షత్రాలకు శాంతి, అతి రుద్ర యాగం జరుగుతుందని , అమ్మవార్లను ఆవాహనం చేసిజపం, తర్పణం ,హెూమాంలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటల నుండి ఏనిమిది గంటల వరకు బగలామాత అమ్మవారికి 41 రకాల వనమూలికలతో హెూమం నిర్వహిస్తామని తెలిపారు. కార్తీకమాసం ముప్పై రోజుల పాటు ప్రతి రోజు సాయంత్రం గోమయంతో ప్రత్యేకంగా తయారుచేసిన ప్రమిదలను ఉపయోగించి కోటి దీ పార్చన దృఢ సంకల్పంతో చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు కుంకుమార్చన అనంతరం భక్తులకు



మహా అన్నప్రసాదాన్ని వితరణ చేయడం జరుగుతుందన్నారు. ఈ యాగంలో రాష్ట్రం నలుమూలల నుండి పీఠాధిపతులు, స్వామీజీలు పాల్గొంటారన్నారు. దేశంలోని ఏడుపాయల నుండి సేకరించిన గంగను తీర్థప్రసాదంగా భక్తులకు ఇచ్చేందుకు సర్వం సిద్ధం చేశామని తెలిపారుమానవ ప్రయత్నాలకు అతీతంగా మానవాళికి మేలు జరగాలని ఈ కోటి కుంకుమ అర్చన యాగం చేయాలని సంకల్పించమని అన్నారు.దైవ బలం తో మాత్రమే ఈ యాగం పూర్తి స్థాయి లో సఫలీకృతం అవుతుందన్నారు.ఈ యాగం కాకినాడ లో నిర్వహించడం కాకినాడ ప్రజలు చేసుకున్న పూర్వ జన్మ సుకృతం అన్నారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు కాకినాడ భానుగుడి సెంటర్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి ఊరేగింపుగా ఉత్సవమూర్తులను తీసుకొని రావడం జరుగుతుందన్నారు. లోకకళ్యాణార్ధం, సకల దోష నివారణకు, అఖండ శక్తి ప్రాప్తికి నిర్వహించే శతకోటి లలిత కుంకుమార్చన, మహాశక్తి యాగంలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.

# జగనన్న ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధితో దూసుకెళ్తుంది

## : హెూంమంత్రి తానేటి వనిత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



విద్య, వైద్య, వ్యవసాయ రంగాలలో వినూత్న సంస్కరణలను తీసుకొచ్చి సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగ్రామిగా నిలిపిన సంక్షేమాభివృద్ధి సారథి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర హెూంమంత్రి, ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం 160వ రోజు కొవ్వూరు మండలం దొమ్మేరు, పెనకనమెట్ట గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులతో కలిసి హెూంమంత్రి విస్తృతంగా పర్యటించారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి బాగోగులను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా వారి కుటుంబాలకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని కుటుంబ సభ్యులకు వివరించారు. గడప గడపకు కార్యక్రమంలో అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ.. హెూంమంత్రికి హారతులతో ఆహ్వానాలు పలికారు. సోమవారం ఉదయం దొమ్మేరు లో జగనన్న లే అవుట్-1 లో ప్రారంభించగా రాత్రి పెనకనమెట్ట వరకూ కొనసాగించారు. పెనకనమెట్ట గ్రామంలో ఉదయం లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైయస్సార్ చిత్రపటానికి నివాళులర్పించి గ్రామంలో గడప గడపకు కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి హెూం మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా హెూంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలోని అమలు కానని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ లోనే అమలవుతున్నాయన్నారు. దేశంలో ఎక్కడా జరగనన్ని విద్యాసంస్కరణలు మన రాష్ట్రంలో జరిగాయన్నారు. వైద్య రంగంలో వినూత్న మార్పులు తీసుకొస్తూ జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి కుటుంబాన్ని కి ఉచితంగా వైద్యాన్ని అందించామన్నారు. మ్యానిఫెస్టోలో చెప్పినవే కాకుండా చెప్పని హామీలను కూడా చేసి చూపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సీఎం రూపొందించారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా 100 శాతం సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమంపై ముద్రించిన బుక్లెట్ అందిస్తూ ప్రతి కుటుంబానికి అంకెలతో సహా వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులను హెూంమంత్రి తానేటి వనిత ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకాశ దీప పూజలకు సిద్ధం చేస్తున్న ధ్వజస్తంబాలు

**శంకవరం నవంబర్ 13 ప్రభాతవార్త**

పవిత్ర కార్తీక మాస ప్రారంభాన్ని పురస్కరించుకుని ఆకాశ దీప పూజలు నిర్వహించేందుకు ఆలయాల్లో గల ధ్వజస్తంభాల ను ఆలయ నిర్వాహకులుసన్నద్ధం చేస్తున్నారు. మండలంలోని కత్తిపూడి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి స్వామి ఆలయంలో గల ధ్వజస్తంభాన్ని గత మూడు రోజులుగా శుభ్రం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆలయ పూజారి సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ కార్తీక మాసం ప్రారంభ సందర్భంగా నేటినుండి నెలరోజులపాటు సూర్యాస్తమయానికి ముందే కార్తీక దామోదరుడికి పూజలు చేసి ఆకాశదీపం వెలిగిస్తామన్నారు.పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

## రాజకీయ లబ్ది కోసమే వర్గీకరణ డ్రామా...మాలమహానాడు

**అమలాపురం,నవంబరు13,ప్రభాతవార్త.**

కోల్డ్ స్టోరేజ్ లో వున్న ఎస్సీ వర్గీకరణ అంశం మళ్ళీ తెరమీదకు తేవడం రాజకీయ డ్రామా అని, 25సం లుగా జరగని వర్గీకరణ తల్ల క్రిందులుగా తపస్సు చేసినా వర్గీకరణ జరగదని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం ఏ కే భీమారావ్ అన్నారు.అమలాపురం ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయ సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణను దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చెత్తబుట్టలో పడవేసిందని అన్నారు. దేశ ప్రధాని ఒక కులానికి కొమ్ము కాయడం కుల తత్వపు పోకడలను రెచ్చగొట్టడమేనని జిల్లా అధ్యక్షులు పెనిపే రాధాకృష్ణ ఆరోపించారు.రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు జగడం సత్యనారాయణ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ బుద్ధి మంద మైందని సత్తా ఉంటే ప్రైవేట్ రంగం లో రిజర్వేషన్ల కోసం ఉద్యమం చేయాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా మంద కృష్ణ మాదిగ, మాదిగలను మభ్యపెట్టడం మానుకుని దళిత రాజ్యాధి కారానికి ఐక్యత ఉద్యమంలో నడవాలన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు నామాడి శివాజీ,దళిత యువ నాయకులు మాకే సిద్దు,పట్టణ నాయకులు ఉబ్బన శీను,రేవు ప్రసాద్,మాకే మల్లేశ్వరరావు,అయితాబత్తుల మధు,సిహెచ్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## చతుర్ధశ్యాంతి యమధర్మ స్థూపంలో పూజాదికాలు.

**అమలాపురం,నవంబరు13,ప్రభాతవార్త.**

ఊర్ధ్వ,అదోలోకాలు పద్నాలుగు లోకాలకు ప్రతీకగా పద్నాలుగు అరలతో వేయి కేజీల బరువుతో లక్షా యాభై వేల రూపాయలతో నిర్మించిన 'చతుర్ధశ్యాంతి యమధర్మ స్థూపం'లో పూజాదికాలు నిర్వహిస్తామని అక్షయపాత్ర ప్రతినిధులు తెలిపారు.ఎర్రవంతెన, నల్లవంతెన మధ్యగల శ్రీ దక్షణామూర్తి శక్తి స్థల్ నందు ప్రతీ నెలా బహుళ చతుర్ధశి తిథిలో సాయంత్రం వేలాది జ్యోతులు వెలిగిస్తూ జ్యోతిర్లింగార్చన నిర్వహిస్తా మన్నారు.ఉదయం సమవర్తి యమధర్మరాజు పూజా మహెూత్సవాన్ని జరుపుతామన్నారు.సత్యం ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ సలాది సత్యనారాయణ (సత్యం), రవిదేవి దంపతులు రూ25 వేలు, కొమ్ముల మాలతి చెన్నై రూ 10 వేలు,రేకపల్లి సోమేశ్వరరావు రూ5 వేలు విరాళాలు అందించారని వారు పేర్కొన్నారు.



## సీతానగరంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

**జగ్గంపేట నవంబర్ 13 (ప్రభాతవార్త):**



జగ్గంపేట మండలం సీతానగరం లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా జరిగిన మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రంఆధ్వర్యంలో మహిళా శక్తి కమిటీ ఎస్వీఎస్ అప్పలరాజు, హాజరై నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమం గ్రామంలో మహిళలతో కలసి ఇంటింటికీ తిరుగుతూ మహాశక్తి పథకాలను వివరించారు. ఈసందర్భంగా ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ జగన్ రెడ్డి పరిపాలనలో అధిక ధరలతో పేదల బతుకులు అస్తవ్యస్తం అయ్యాయని కరెంట్ బిల్లులు, గ్యాస్, పెట్రోల్ డీజిల్, నిత్యవసర వస్తువులు అన్నీ పెరిగిపోయాయని అన్నారు.ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళల్లోకి సామాజిక ఆర్థిక భద్రత కల్పించడానికి మహాశక్తి అనే పథకం రూపొందించిందని తెలిపారు. మహిళల్ని మహాశక్తిగా రూపొందించి సమాజ అభివృద్ధికి వారి తోడ్పాటు పూర్తిగా అందేలా చూస్తుందని రాష్ట్రంలో మహిళలపై దాడులు ఆగాలన్న మహిళలు ఆర్థికంగా సామాజికంగా పురోభివృద్ధి సాధించాలన్న తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, సీతానగరం టిడిపి అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ (బుజ్జి), వార్డ్ మెంబర్ కోడూరి సత్యనారాయణ, తాతినేని నాగేశ్వరరావు, కాకర్ల కృష్ణాజి, పల్లయ్య, గూడపాటి పెద్ద, ఆత్మకూరి కృష్ణ, దేగల సత్తిబాబు, ఎండి కాజా, అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 2024లో జనసేన టిడిపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు తద్యం

-శతఘ్ని టీం తో రాజానగరం నియోజకవర్గంలో దూకుడు పెంచిన బత్తుల

-అవినీతికి పాల్పడితే ప్రశ్నిస్తా.. -శ్రమించి పనిచేస్తే సహకరిస్తా.. -రాజానగరం జనసేనపార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**నవంబర్ 13(ప్రభాతవార్త):**

2024లో జరుగనున్న ఎన్నికలలో జనసేన, టిడిపి పార్టీల సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయడం తద్యమని రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ దధీమా వ్యక్తం చేశారు. రాజానగరం రాయల్ కన్వెన్షన్ హాల్లో రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాలకు చెందిన శతృఘ్ని టీం తో జనసేన పార్టీ విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బలరామకృష్ణ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలకు శతఘ్ని టీం సభ్యులు ప్రతి ఒక్కరూ ఇప్పటినుండి సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అధికార పార్టీ చేపడుతున్న అవినీతి కార్యక్రమాలను ప్రతీ ఒక్కరూ ప్రశ్నించే విధంగా తయారై ప్రజలకు సహకరించాలని సూచించారు. తనకు పదవులు ముఖ్యం కాదని ప్రజా శ్రేయస్సే ముఖ్యమని,జనసేన పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని బలరామకృష్ణ సూచించారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే తాను ప్రశ్నిస్తూనే ఉంటానే తప్ప ఏ ఒక్కరికి సహకరించినని శ్రమించి పని చేసే వారికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. నియోజకవర్గంలో పంటలకు నీరందక రైతుల పడుతున్న కష్టాలను చూసి తన కడుపు తరుక్కుపోతుందని, లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ రైతులకు ఏ విధంగానూ సహకరించటం లేదని వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండిస్తున్న పామాయిల్ పంటకు నేడు టన్నుకు 10 నుండి 12 వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారని దీని వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి రానున్న ఎన్నికల్లో పనిచేసే వారికే ఓటు వేయాలని బలరామకృష్ణ సూచించారు. జనసేన,టిడిపి మేనిఫెస్టో ప్రతి ఒక్కరికిఈ ఉపయోగపడేలా ఉంటుందని జన సైనికుడు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఆలోచించే అవకాశం ఇవ్వాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోనూ జన సైనికుడుగా పదవులు లేకపోయినా ప్రతి ఒక్కరూ కష్టాలలోనూ పాలుపంచుకుంటూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పనిచేస్తున్న తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలంటూ బలరామకృష్ణ నియోజకవర్గ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి,






రాజనగరం కోరుకొండ సీతానగరం మండలాల శతఘ్ని ఇన్చార్జిలు జన సైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక సాధికార బస్సు యాత్రని విజయవంతం చేయండి-ఎమ్మెల్యే పర్వత

**ప్రత్తిపాడు నవంబర్ 13 ప్రభాతవార్త:**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో నవంబర్ 23న జరగబోయే సామాజిక సాధికార బస్సు యాత్రని విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులతో,నాయకులతో,కార్యకర్తలతో ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలో పర్యటిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమం ప్రత్తిపాడు నియోజకవర్గంలో నవంబర్ 23న జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైస్సార్సీపీ శ్రేణులకు ఎమ్మెల్యే పర్వత పిలుపునిచ్చారు.ఈ సభని విజయవంతం చేసి ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టడానికి సిద్ధంగా ఉందని రాష్ట్ర నుండి వచ్చిన నాయకులకు తెలియచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలియచేసారు.పార్టీ ఆదేశించిన కార్యక్రమం కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు,జడ్పీటీసీలు,సర్పంచులు, ఎంపిటీసీలు,రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు,సొసైటీ చైర్మన్లు,సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు,మార్కెట్ కమిటీ సభ్యులు,వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# త్వరలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడుతుంది

## ఇన్చార్జి సత్య ప్రభ రాజా

**రౌతులపూడి, నవంబరు 13 ( ప్రభాతవార్త ):**

రాష్ట్రంలో టిడిపి, జనసేన కలయికతో త్వరలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడుతుందని నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజాఅన్నారు.సోమవారం మండలంలోని పారుపాకలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ, బాబు షూరిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ, మేనిఫెస్టో వివరించారు. అనంతరం ప్రజా వేదిక నిర్వహించి. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు స్వస్తి పలకడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పడాల తిరుమల వెంకన్న దొర, కోసూరి శ్రీనివాస్ వర్మ, సూరిబాబు, శ్రీను, నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.



# డిసెంబర్ 10వ తేదీన కాపు వన సమారాధన

## : కాపు సద్భావన సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి వెల్లడి

**కాకినాడ రూరల్, నవంబర్ 13(ప్రభాతవార్త):**

కాకినాడ ఆంధ్రా కాపు సద్భావన సంఘం, కాపునాడు ఆధ్వర్యంలో నిర్వహించే కాపు వన సమారాధన డిసెంబర్ 10వ తేదీన కార్తీక మాసం ఆఖరి ఆదివారం ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు వన సమారాధన వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి కాపు సోదర సోదరీమణులంతా తరలిరావాలని ఆంధ్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు పిలుపునిచ్చారు. స్థానిక కాకినాడ ఎన్ఎఫ్సీఎల్ రోడ్ శుభం కాపు కళ్యాణ మండపంలో ఆంధ్ర కాపు సద్భావన సంఘం గౌరవ అధ్యక్షులు కాపు రత్న బసవ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సద్భావన సంఘం సమావేశంలో సంఘ అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం సుమారు 22 వేల మంది కాపు సోదర సోదరీమణులు కుటుంబ సమేతంగా పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు వన సమారాధనకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గౌరవ అధ్యక్షులు బసవ ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షులు సలాది మూర్తి మాట్లాడుతూ ఉదయం శమీ పూజ, అల్పాహారం, మధ్యాహ్నం విందు, పిల్లలకు ఆటల పాటల పోటీలు వివిధ కార్యక్రమాలు, సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు వినాయక మాధవరావు, అడపా ప్రకాష్ నాయుడు, మాధవరపు పట్టాభి రామయ్య, కార్యదర్శులు సిద్ది నూకరాజు, దామిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి రంగనాయకులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బిందాన సురేష్, కార్యవర్గ సభ్యులు నిరంజన్ నాయుడు, కర్ణాసుల సత్యనారాయణ, పేపకాయల నానాజీ జంక్షన్ బాబ్జి వినయ్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# సాధువులకు నూతన వస్త్రాలు పంపిణీ.

**మామిడికుదురు.నవంబర్13 ప్రభాతవార్త.**

మండలం లోని అప్పనపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల బాలాజీ స్వామి వారిని దీపావళి సందర్భంగా పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టి బాబు ఆదివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అర్చక స్వాములు,వేద పండితులు ఎమ్మెల్యే కు ఆశీర్వచనం అందించారు. అనంతరం ప్రతి సంవత్సరం దీపావళి పర్వదినం సందర్భముగా దేవస్థానం తరుపునుండి సాధువులకు ఇచ్చే నూతన వస్త్రాలను సుమారు 150 మందికి స్థానిక శాసన సభ్యులు కొండేటి చిట్టిబాబు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మీ, వెంకటేశ్వర రావు,ఎంపీటీసీ బొంతు నీలిమ,ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ,ధర్మ కర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు,బత్తుల విజయ గంగా రత్నం,గూటం శ్రీనివాస్ గారు,కొమ్ముల సూరిబాబు, పెదమల్లు ఉషారాణి, మానుపాటి సూర్యకుమారి, ఆలయ ఉప ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల శింగరాచార్యులు,భక్తులు, గ్రామస్థులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారని ఆలయ సహాయ కమీషనర్, కార్య నిర్వహణాధికారిణి గ్రంధి మాధవి తెలిపారు.



# చెందుర్తి గ్రామంలో అరుదైన బియ్యం పంట

**గొల్లప్రోలు, నవంబర్ 11(గొల్లప్రోలు):**



చేబ్రోలు గ్రామానికి చెందిన ఓదూరి నాగేశ్వరావు అనే రైతు చెందుర్తి గ్రామంలో తనకు గల 3 ఎకరాల పొలంలో ఈ ఏడాది బ్లాక్ రైస్( మణిపూర్ బాస్మతి రైస్) అనే అరుదైన రకం బియ్యాన్ని పండించినట్టు తెలిపారు.నాగేశ్వర్రావు మాట్లాడుతూ ఈ నల్ల బాస్మతి బియ్యం వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తూ వీటిని తినడం వల్ల యాంటీ డయాబెటిక్,యాంటీ ఇనఫ్లామెటరీ,యాంటీ మైక్రోబియల్ ,యాంటీ ఒబెసిటీ వంటి వ్యాధులను అరికట్టే విటమిన్లు ఈ బియ్యంలో పుష్కలంగా లభిస్తాయి అని పరిశోధనలో తేలినట్లు తెలిపారు.ఈ నల్ల బియ్యాన్ని పూర్తిగా సేంద్రీయ పద్ధతిలో ఎటువంటి క్రిమిసంహారక మందులు వాడకుండా పండించినట్టు తెలిపారు.ఏ మందులు లేకుండా ఎకరాకి 25 బస్తాలు దిగుబడి వచ్చిందని, ప్రస్తుతం ఈ బియ్యం ధర మార్కెట్లో కిలో 450 రూపాయలు ఉన్నట్లు తెలియజేశారు.ఇవే కాకుండా విభిన్నమైన పంటలు పండించడంలో చేబ్రోలుకి చెందిన నాగేశ్వర్రావు ప్రసిద్ధి గాంచారు.గతంలో జపాన్ కి చెందిన మియాజా మామిడి పండు రకాన్ని పండించడం జరిగింది అని తెలిపారు.

# ఆదిత్య లో విజయవంతంగా ముగిసిన సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ పోటీలు

## -విజేత వేల్స్ జట్టు-రన్నర్స్ మంగుళూరు

**గండేపల్లి నవంబర్ 13 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్య ప్రాంగణంలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ(పురుషులు) టోర్నమెంట్ 2023 పోటీలు హెూరా హెూరీ గా ఆద్యంతం రసవత్తరంగా సాగి విజయవంతంగా ముగిసినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. నాలుగు రోజుల పాటు అత్యంత ఉత్సాహంగా సాగిన ఈ పోటీలలో నాల్గవ రోజు మైసూర్ యూనివర్సిటీ వర్సెస్ మంగుళూరు యూనివర్సిటీ మధ్య జరగగా మంగుళూరు 64-53 స్కోర్ తో గెలుపొందింది .యోగి వేమన యూనివర్సిటీ వర్సెస్ వేల్స్ యూనివర్సిటీ మధ్య జరిగిన మ్యాచ్ లో వేల్స్ 37-29 స్కోర్ తో గెలుపొందింది.యోగి వేమన యూనివర్సిటీ వర్సెస్ మంగుళూరు జరిగిన మ్యాచ్ లో మంగుళూరు జట్టు 36-27 స్కోర్ తో గెలుపొందింది. అలాగే మైసూర్ వర్సెస్ వేల్స్ యూనివర్సిటీ మధ్య జరిగిన మ్యాచ్ లో వేల్స్ జట్టు 53-26స్కోర్ తో గెలుపొందింది. అదేవిధంగా యోగివేమన వర్సెస్ మైసూర్ జట్ల మధ్య జరిగిన పోటీలో 44-46 స్కోర్ తో మైసూర్ జట్టు విజయం సాధించింది. మంగుళూరు వర్సెస్ వేల్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో వేల్స్ జట్టు 51-46 స్కోర్ తో గెలుపొందింది-నాలుగు జట్ల మధ్య హెూరాహెూరీగా సాగిన పోటీలో అత్యధిక పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచిన వేల్స్ జట్టు విజేతగా నిలిచింది. మంగుళూరు జట్టు ద్వితీయ స్థానంలోనూ,యూనివర్సిటీ ఆఫ్ మైసూర్ జట్టు తృతీయ స్దానంలో యోగి వేమన యూనివర్సిటీ జట్టు నాల్గవ స్థానంలో నిలిచాయి. విజేత జట్టుకు ట్రోఫీ మెడల్స్ ప్రశంసా పత్రాలు మాజీ ఎమ్మెల్యే ఆదిత్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, జే. ఎన్ . టి.యు.కే. వైస్ ఛాన్సలర్ ప్రో.జి.వి. ఆర్.ప్రసాద్ రాజు,ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, జింబాబ్వే కు చెందిన ఎడ్యుకేషనల్ కౌన్సిలర్స్ లవ్ మోర్ లు పాల్గొని ట్రోఫీ మెడల్స్ ప్రశంసా పత్రాలను అందించారు. దక్షిణాది (ఆంధ్ర,తెలంగాణా, తమిళనాడు,కర్ణాటక,కేరళ,పాండిచ్చేరి) ఆరు రాష్ట్రాలకు చెందిన 113 యూనివర్సిటీలకు చెందిన 103 టీమ్ లు సుమారు 1200 మంది అనుభవజ్ఞులైన న్యాయనిర్ణేతలు పర్యవేక్షణలో పూర్తి పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించామని ఆదిత్య క్యాంపస్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి, టోర్నమెంట్ కన్వీనర్ డాక్టర్ జి.పి.రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్యామ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ నందుగల వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, ఆదిత్య ఫిజికల్ విభాగాధిపతి జి.వి.ప్రతాప్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.టోర్నమెంట్ ను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ సతీష్ రెడ్డి శుభాభినందనలు తెలియజేశారు.

# కులగణన పై పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం

**నవంబర్ 17 శుక్రవారం 3 గంటలకు రాజమహేంద్రవరం హెూటల్ మంజీరా లో : జిల్లా కలెక్టర్ మాధవీలత**

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

నవంబర్ 17 వ తేదీ శుక్రవారం రాజమహేంద్రవరం లో నిర్వహిస్తున్న కుల గణన కు సంబందించిన ఉభయ గోదావరి జిల్లాల ప్రాంతీయ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని సూచనలు సలహాలు ఇచ్చేందుకు ఆసక్తి ఉన్న వారు నవంబర్ 15 బుధవారం లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని 5 జిల్లాలకు చెందిన మంత్రులు , ఎంపి. లు , ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యే లు, జెడ్పీ చైర్మన్ లు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు , సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మేధావి వర్గం, తదితరులతో సమావేశం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈమేరకు సంబంధిత జిల్లా కలెక్టర్ లకు లేఖ రాయడం జరిగిందని, ఈనెల 15 లోగా సంబంధిత అధికారుల పాల్గొనే వక్తల వివరాలు అందించాలని కోరడం జరిగిందన్నారు. రాజమహేంద్రవరం లోని హెూటల్ మంజీరా నందు నవంబర్ 17 వ తేదీ శుక్రవారం సా 3 గంటల నుంచి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్న దృష్ట్యా తప్పక హాజరై తమ విలువైన సూచనలు, సలహాలు ఇవ్వడం కోసం రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రాంతీయ స్థాయిలో సమావేశం రాజమహేంద్రవరం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కులగణన పై సూచనలు సలహాలు ఇచ్చే వ్యక్తులు, ప్రతినిధులు ముందస్తుగా ఆయా రెవెన్యూ డివిజన్ అధికారులకు సమావేశంలో ప్రసంగించడానికి ఈనెల 15 వ తేదీ లోగా సంబంధిత ఆర్డీవో లకు ముందస్తు గా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆమేరకు ఆయా జిల్లా కలెక్టర్ల చొరవ తీసుకుని వివరాలు పంపాలని కోరామన్నారు. కుల గణన ప్రక్రియ ఫలవంతం అయ్యే విధంగా తమ విలువైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అవిడిలో పెట్రోల్ పోసుకుని వివాహిత ఆత్మహత్యాయత్నం

- భార్యాభర్తలు మృతి
- కుమారుడికి గాయాలు
- పరామర్శించిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట, నవంబర్ 13, (ప్రభాత వార్త)**

దీపావళి పండుగ వేళ అంతా ఆనందంలో ఉండగా ఆ ఇంట్లో మాత్రం తీవ్ర విషాదం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం అవిడి కట్లమ్మ కాలనీలో ఆదివారం రాత్రి పెదపూడి మంగాదేవి (42) అనే మహిళ పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో ఆమెతో పాటు కాపాడేందుకు ప్రయత్నం చేసిన భర్త ఆదినారాయణ మృతి చెందారు. కుమారుడు ప్రసాద్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదినారాయణ సోమవారం మృతి చెందాడు. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణమని తెలుస్తోంది. స్థానికంగా వీరు లూజు పెట్రోల్ అమ్ముతారని స్థానికులు చెబుతున్నారు. కొత్తపేట ఎస్సై వి. మణికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా అడిషనల్ ఎస్పీ ఖాదర్ భాషా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రుల పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

**ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారు పరామర్శ :**

కొత్తపేట మండలం అవిడి గ్రామంలో భార్య భర్తలు పెదపూడి ఆదినారాయణ, పెదపూడి మంగాదేవిలు మృతి చెందడం పట్ల ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పెదపూడి మంగాదేవి, ఆదినారాయణ మృతదేహాలను పరిశీలించారు. గాయపడిన ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆదివారం రాత్రి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనందరావు పరామర్శించారు. ఘటనకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.





# గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం తోనే సాధ్యం

- అభివృద్ధి కరువైన కొమరాజులంక

## టీడీపీ కొత్తపేట ఇంచార్జి బండారు సత్యానందరావు

**రావులపాలెం, నవంబరు 13 (ప్రభాతవార్త) :**

ఒక్క ఛాన్స్ ఇవ్వండి అభివృద్ధి చేస్తామని చెప్పి గద్దెనెక్కిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధిని అటకపైకి నెట్టిందని టీడీపీ కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు ఆరోపించారు. సోమవారం రావులపాలెం మండలం కొమరాజులంకలో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో బండారు పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు, ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను స్థానికులకు వివరించి ష్యూరిటీ బాండ్లను, పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గద్దెనెక్కి నాలుగున్నర యేళ్ళైనా గ్రామంలో సరైన రహదారి లేకుండా చేసి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని అన్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో అభివృద్ధి పేరిట ప్రజలను స్థానిక ఎమ్మెల్యే మోసం చేశారని అన్నారు. ప్రధాన రహదారి శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్నా రోడ్డు గురించి పట్టించుకోవడంలేదని అన్నారు. గ్రామంలో సమస్యలు తిష్ట వేసుకునుంటే పట్టించుకునే నాధుడే కరువయ్యాడని సత్యానందరావు ఆరోపించారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన ఆవశ్యకత, అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, మేడపాటి కాసురెడ్డి, గుర్రాల నాగభూషణం, కొప్పిశెట్టి ప్రసాద్, గుర్రాల రాజు, బెజవాడ సతీష్, గ్రామ, మండల శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.



# వరదకు కొట్టుకుపోయిన రక్షణ గట్టు

## స్పందించిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం నవంబర్ 13, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం దరియాలతిప్ప ఎస్సీ ఫీల్డ్ లేబర్ సొసైటీకి చెందిన పంటపొలాల వెంబడి ఉన్న గోదావరి వరద రక్షణగట్టు ఇటీవలి వచ్చిన వరదలకు కూలిపోయింది. దీంతో రైతాంగం తమ పంటలను కోల్పోవడంతో సమస్యను రైతులు ఎమ్మెల్యే గొల్లపల్లికి వివరించారు. సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ తన సొంతఖర్చులతో గట్టు పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమవారం దరియాలతిప్ప లోని ఐలాండ్-3 పరిధిలోని భూమలను ఆ చెంతనే శరవేగంగా జరుగుతున్న రక్షణ గట్టు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత ఏడాది వచ్చిన వరదలకు రక్షణగట్టు కొట్టుకుపోయి తమ పొలాలు ముంపుకుగురయ్యాయని దీంతో పెట్టుబడులు సైతం నష్టపోయామన్నారు. ఉప్పునీరు పొలాల్లోకి వస్తుందని రక్షణగట్టు నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే అశోకు విన్నవించడంతో ఆయన స్పందించి సొంతఖర్చు లతో గత మూడు రోజులుగా పనులు సాగిస్తున్నారన్నారు. శాశ్వతప్రాతిపదికన పనులకు ప్రభుత్వం ద్వారా నిధులు రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తిరుకోటి నాగేశ్వరరావు, కార్యదర్శి కొల్లు మాధవస్వామి, రైతు నాయకులు కోరుకొండ ఆనంద్, సబ్బంతి శ్రీను, లోకేష్, కొల్లు నూకాంబరం, గిడ్ల బాలయోగి పాల్గొన్నారు.



# చదువుతో పాటు కళలు, క్రీడల్లో రాణిస్తున్న నిశ్చల

## - బాలల దినోత్సవం సందర్భంగా

**రావులపాలెం, నవంబరు 13 (ప్రభాతవార్త) :**

చిన్న వయసులోనే చదువుతో పాటు కళలు, క్రీడల్లోనూ రాణిస్తూ నేటి తరం బాలలకు స్ఫూర్తిగా నిలుస్తోంది రావులపాలెంకు చెందిన మన్యం యుక్త నిశ్చల. బాలల దినోత్సవం సందర్భంగా ఆమె గురించి ప్రత్యేక కథనం. రావులపాలెంకు చెందిన మన్యం గంగాధర్, జ్యోతిర్మయి ఏకైక కుమార్తె నిశ్చల స్థానిక శ్రీ చైతన్య స్కూల్లో 6వ తరగతి చదువుతోంది. చదువుతో పాటు కూచిపూడి నృత్యం, చదరంగం (చెస్) ఆటలోనూ పలు బహుమతులు సాధిస్తోంది. జోనల్ స్థాయి చెస్ టోర్నమెంట్ లో ప్రధమ బహుమతి సాధించింది. అలాగే పలు పోటీల్లో బహుమతులు గెలుచుకుంది. అలాగే కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబరిచి రాజమహేంద్రవరం ఆనం కళాకేంద్రంలో నాట్య మయూరి, నంది అవార్డులు అందుకుంది. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో నృత్య ప్రదర్శనలు ఇచ్చి అందరి మన్ననలు పొందుతోంది.



# విద్యుత్ఘాతానికి గురై దింపు కార్మికుడు మృతి..

**అంబాజీపేట, నవంబర్ 13, ప్రభాతవార్త..**



కొబ్బరి చెట్టు ఎక్కే సమయంలో విద్యుత్ షాక్ కు గురై దింపు కార్మికుడు మృతి చెందాడు.స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చిరతపూడి శివారులంకవారిపేటకు చెందిన కొబ్బరి దింపు కార్మికుడు దువ్వ వీరరాఘవులు (35) ఇంటికికూత వేటు దూరంలో ఉన్న ఓ కొబ్బరితోటలో దింపు తీసేందుకు కొబ్బరి చెట్టుఎక్కుతున్న సమయంలో పక్కనే ఉన్న విద్యుత్ వైర్లు తగిలి షాక్ కు గురై మృతిచెందాడన్నారు. మృతుడికి భార్య,ఇరువురు కుమారులు ఉన్నారు. వీరరాఘవులువిద్యుత్ నకు గురైనట్లు అంబాజీపేట పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలాన్ని సర్పంచ్ కోట బేబిరాణి, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, సొసైటీఅధ్యక్షుడు బొంతు శ్రీను తదితరులు పరిశీలించి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు.

# అన్ని వర్గాలకు సమన్యాయం టిడిపితోనే..మాచవరంలో "బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ"..

**అంబాజీపేట,నవంబర్ 13, ప్రభాతవార్త..**

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం టిడిపితోనే సాధ్యమని క్లస్టర్ ఇన్చార్జి గణపతి వీరరాఘవులు అన్నారు.మండలంలోని మాచవరం గ్రామంలో "బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ"లో భాగంగా 110 బూత్ లలో సోమవారం ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు, తెలుగుదేశం పార్టీ ఇటీవల ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను కరపత్రాలు పంచుతూ వివరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి,జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొంతు పెదబాబు,యూనిట్ ఇంఛార్జ్ దొమ్మేటి బాబు ప్రసాద్, బూత్ కన్వీనర్ అయ్యగారి నాగేశ్వరరావు, మండల ఐటీడీపీ అధ్యక్షులు మట్టా నాగేంద్ర, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అలాగే క్లస్టర్-9 పరిధి పుల్లేటికుర్రు 148 బూత్ లో బూత్ కన్వీనర్ మర్రి రామకృష్ణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి.. భవిష్యత్తు గ్యారెంటీ.. కార్యక్రమాన్ని ఇంటింటా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్-9 ఇన్చార్జి దాసరి వీర వెంకట సత్యనారాయణ,టిడిపి గ్రామ కార్యదర్శి దొమ్మేటి సురేష్, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు. వాకలగరువు 128వ బూత్ లో యూనిట్ ఇన్చార్జి కేతా అర్జునుడు, బూత్ కన్వీనర్లు చప్పిడి శ్రీను, పితాని ఈశ్వరరావు, క్రాప నాగభూషణం, ఏడిద నాగబాబులు ఇంటింటా తిరుగుతూ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు.



# రసాయన సాగు కన్నా సేంద్రియ సాగుతో ఆరోగ్య భద్రం

**గోకవరం నవంబర్ 13ప్రభాత వార్త**

గోకవరం మండలం ఎస్ పి ఎం డి పిఎం లు ఆదేశాల మేరకు పకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలను ప్రజలందరికీ అందుబాటు ఉండేలా స్టాల్ నిర్మించారు , ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై శివ నాగబాబు వనపర్తి బుజ్జి కూరగాయలు స్టాల్ ను సందర్శించారు అనంతరం మండల ఇంచార్జ్ దేవి మీడియాతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల అధిక దిగు బడి కోసం విచ్చలవిడిగా రసాయనాలు, క్రిమిసం హారక మందులు వాడుతుంటారు. వీటితో పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. సహ జంగా పండే కూరగాయలు దొరకడం ఇబ్బందిగా.. మారుతోంది. వాటి ధరలు రోజురోజుకు ఆకాశా న్నంటుతున్నాయి. దీంతో పలువురు మగువలు సేంద్రియ విధాన సాగుపై దృష్టి పెట్టారు. ఆరోగ్య కరమైన కూరగాయలు పండించడంతోపాటు ఇంటి ఖర్చు ఆదా చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తు న్నారు. వీరికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అండగా నిలిచి సలహాలు, సూచనలు ఇస్తున్నారు.స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం గురించి తెలు అయిదేళ్లుగా సేంద్రియ పద్ధతిలో వ్యవ సాయం చేస్తామని అని అన్నారు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మహిళలను ప్రకృతి. వ్యవసాయ ప్రాజెక్టు వారు ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నారు. వారు అప్పటి వరకు చేసిన పద్ధతులతోపాటు ప్రత్యేక శిక్షణతో మరికొన్ని మెల కువలు నేర్పుతున్నారు. వారితో ఇతర మహిళలకు అవగాహన కల్పించి ఇంటి వద్దనే సేంద్రియ సాగు చేపట్టేలా చేస్తున్నారు. ఇలా పండించిన కూరగాయలను వినియోగించగా మిగిలిన వాటిని ఇతరులకు అమ్ముకు నేలా వారిని తీర్చుదిద్దుతున్నారు. దీంతో ఆ మహిళలు తమ ఇంటి అవసరాలు తీరడంతోపాటు మంచి ఆదాయాన్నీ పొందుతున్నామంటు న్నారు. ఈ మధ్యకాలంలో ఎక్కువ మంది సేంద్రియ పద్ధతిలో పండిం చిన వాటి కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు. ఇది గ్రహించిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మండల కేంద్రాల్లో ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసి తక్కువ ధరకు అమ్ముతున్నారు. ఇంటి ఆవరణలో, 1 మా ఇంటి ఆవరణలో ఉన్న అయిదు సెంట్లలో వివిధ రకాల లోకి సరిపడగా మిగిలిన వాటిని చుట్టు ప్రక్కల



వారికి అమ్మి ఆదాయం ఆర్జిస్తున్నా. రసాయ - నాలు లేని పంట కావడంతో మంచి ఆరోగ్యం తోపాటు ఆదాయం కూడా లభిస్తోంది. ఆరోగ్యం కోసం. మంచి ఆరోగ్యం కోసం ఇంటి పంట ఎంతో మేలు. నేను చేస్తున్న పద్ధతి చూసి నాకు మరికొన్ని మెలకువలు నేర్పి ప్రాజె క్టులో భాగం చేశారు. మరింత మందిని సేంద్రియ పద్ధతి వైపు మళ్లించడానికి కృషి చేస్తున్నాను. 2 శిక్షణ ఇచ్చి సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయల వల్ల ఆరోగ్యం బాగుంటుంది. ఎంపిక చేసిన గ్రామాల్లోని ప్రజలకు తెలిపి వారితో సాగు చేయిస్తున్నాం. అలా పండించిన వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి పక్క గ్రామాల ప్రజలకు తెలియజేస్తున్నాం. రసాయనాలు లేని పంటలు పండించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ప్రచారం చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో యూనిట్ సభ్యులు రంప ఎర్రం పాలెం శివ సోమేశ్వరి , కామరాజుపేట జి ఉమాదేవి. కొత్తపెల్లి కే మంగరత్నం.. తిరుమలాయపాలెం జి కృష్ణ,.ప్రశాంత్ గుమ్మడిదొడ్డు కే లక్ష్మి,. కొత్తపల్లి డిజిటల్ శ్రీనివాస్. కార్యక్రమంలో పాల్గొన్నారు

# నెహ్రూ (చాచాజీ) పుట్టినరోజు.. బాలలకు పండుగ రోజు..!



**రాజమండ్రి బ్యూరో నవంబర్ 13 (ప్రభాతవార్త):**

హలో ఫ్రెండ్స్.. జవహర్ లాల్ నెహ్రూ బాలలకు ఎంతో ఇష్టమైన నేత పిల్లలందరూ చాచాజీ మావయ్య గా ముద్దుగా పిలుచుకునే నెహ్రూ జన్మదినం "బాలల దినోత్సవం" ఎలా అయ్యిందో తెలుసుకుందాం..

నవభారత నిర్మాతగా, స్వతంత్ర భారతావని మొట్టమొదటి ప్రధానమంత్రిగా.. ఒక ప్రధానికి తండ్రిగా మరో ప్రధానికి తాతగా స్వాతంత్ర్య సమరయోధుడు గా అంతులేని కీర్తిని సంపాదించిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు నవంబర్ 14. ఈ రోజున దేశంలోని చిన్నారులందరూ "బాలల దినోత్సవం" ను కన్నులపండువగా జరుపుకుంటారు. చాచాజీ జన్మదినం రోజునే బాలల పండుగను జరపటానికి కారణం.. పిల్లల పట్ల ఆయనకు ఉన్న ప్రేమే. అందుకే "జాతి భవిష్యత్తు నాలుగ్గోడల మధ్యనే రూపుదిద్దుకుంటుంది కాబట్టి.. దేశంలోని బాలబాలికల అభివృద్ధికై తన పుట్టిన రోజును బాలల దినోత్సవం"గా జరుపుకోవాలని చాచాజీ ఆకాంక్షించారు.కాబట్టి.. చాచాజీ ఆశించినట్లుగా మన దేశంలో ప్రతి సంవత్సరం ఆయన పుట్టిన రోజైన నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవంను జరుపుకుంటున్నాము. ఈ బాలల దినోత్సవాన్ని ప్రపంచంలోని అన్ని దేశాలూ ఒక్కో రోజున జరుపుకుంటాయి. అయితే మన దేశంలో మాత్రం రోజా పువ్వులన్నా, పసిపిల్లలన్నా విపరీతంగా ప్రేమించే చాచాజీ జన్మదినాన జరుపబడుతోంది.బాలల దినోత్సవం దేశమంతటా ఒక పండుగలాగా నిర్వహించబడుతోంది. తమకంటూ ఓ ప్రత్యేక వేడుక ఉందన్న ఆనందం ఈరోజున చిన్నారుల్లో ముఖాల్లో స్పష్టంగా కనిపిస్తుంటుంది. ప్రతి పాఠశాలలోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని మరిపించే రీతిలో ఈ వేడుక వైభవంగా జరుగుతుంది. ఈ సందర్భంగా నిర్వహించే అనేక కార్యక్రమాలు పిల్లలకి మంచి ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని కలిగిస్తుంటాయి.తన పుట్టిన రోజును పసిపిల్లలకు పండుగ రోజుగా జరపాలని కోరుకున్న చాచాజీ జీవితం గురించి ఈ సందర్భంగా క్లుప్తంగా తెలుసుకుందాం. జవహర్లాల్ నెహ్రూ 1889 నవంబర్ 14వ తేదీన అలహాబాదులో జన్మించారు. క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారు.చాచాజీ జైలు జీవితం గడుపుతూనే "డిస్కవరీ ఆఫ్ ఇండియా" అనే గ్రంథాన్ని 1943లో రచించారు. ఈ క్రమంలో తన స్వీయ చరిత్రతో పాటు, కుమార్తె ఇందిరాగాంధీకి జైలునుంచే ఎన్నో లేఖలు రాశారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో నెహ్రూ చేసే ప్రసంగాలు యువతీ యువకులను ఎంతగానో ఆకట్టుకునేవి, ఉత్తేజపరిచేవి.దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత మొట్టమొదటి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నెహ్రూ.. నవభారత రాజకీయ రంగంలో విశిష్టమైన పాత్రను పోషించారు. ఈ సమయంలో ఆయన అనేక పరిశ్రమలను స్థాపించి, పారిశ్రామికంగా దేశాన్ని ఎంతో ముందంజలో నడిపించారు. పంచవర్ష ప్రణాళికలను రూపొందించి అమలుపరిచారు. భారీ ఆనకట్టలను సైతం నిర్మించి వాటి ద్వారా రైతులకు నీరు అందించి పంటలు బాగా పండేందుకు దోహదపడ్డారు.రక్షణబలం ఎక్కువగా ఉండే భారీ రాజ్యాల బారి నుంచి బడుగు దేశాలను కాపాడేందుకు చాచాజీ అలీనోద్యమాన్ని చేపట్టి, ఆ ఉద్యమానికి నాయకత్వం వహించారు. శాంతికాముకుడైన



ఈయన.. ప్రపంచ శాంతిపై చైనాతో పంచశీల ఒప్పందం కుదుర్చుకున్నారు.తన 75 సంవత్సరాల జీవిత కాలంలో 52 సంవత్సరాలపాటు రాజకీయాల్లోనే గడిపిన చాచాజీ.. చాలా కాలం జైళ్లలోనే గడిపారు. 18 సంవత్సరాలపాటు ప్రధానమంత్రి పదవిని దీక్షా పట్టుదలలతో నిర్వహించిన ఈ త్యాగశీలి.. 1964 మే 27వ తేదీన పరమపదించారు. న్యూఢిల్లీలోని శాంతివనంలో నిర్మించిన చాచాజీ సమాధి... జాతీయ స్మారక చిహ్నంగా వెలుగొందుతోంది.

# అల్ ఇండియా మెడికల్ సైన్స్ ఫలితాల్లో రాజవొమ్మంగి విద్యార్థిని ప్రతిభ

**రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త**



అల్లూరిజిల్లా రంపచోడవరం జిల్లా రాజవొమ్మంగి గ్రామానికి చెందిన ముప్పన పవిత్ర ఆల్ ఇండియా మెడికల్ సైన్స్ (ఏ. ఐ. ఐ. ఎం. ఎస్ )ఎం.డి ఫలితాల్లో 99.55 మార్కులను సాధించి అల్ ఇండియా లో 304వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటింది. గైనకాలజీ చదవడం తన ఆశయం అని పవిత్ర అన్నారు. రాజవొమ్మంగి గ్రామరైతు కుటుంబమైన ముప్పన అమర్నాథ్, హైమావతి దంపతుల మొదటి సంతానమైన పవిత్ర ఈ గ్రామంలో ప్రాథమిక విద్యాబ్యాసం చేయడం జరిగింది. తదుపరి రాజమండ్రిలో చదువును కొనసాగించడం జరిగింది. పవిత్రకు మండలంలో పలువురు అభినందనలు తెలిపారు

# మోడేకుర్రులో జనసేనకు అవకాశం ఇద్దాం

**కొత్తపేట నవంబర్ 13 (ప్రభాతవార్త)**



కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామంలో సోమవారం జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేనకు అవకాశం ఇద్దాం ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిద్దాం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్ళి ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జనసేనకు అవకాశం ఇస్తే కచ్చితంగా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బొక్కా ఆదినారాయణ, మండల అధ్యక్షుడు కంఠంశెట్టి సత్య ప్రసాద్ (చంటి), మండల ఉపాధ్యక్షుడు చింతపల్లి సత్తిపండు, గ్రామ అధ్యక్షుడు కోటిపల్లి పండు, చింతపల్లి ఈశ్వరరావు, కేతా ధనరాజ్, చెరుకూరి శ్రీను, మైగపుల భూషణం, పైడికొండల వెంకటేష్, మైగాపుల చిన్న, మైగాపుల సుబ్రహ్మణ్యం, దార్లంక శ్రీనివాస్, కురసా కొండా, వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల జిఓలో నిబంధనలు సడలించండి

## డిప్యూటీ సీఎం కొట్టుసత్యనారాయణకు తాడేపల్లిగూడెం జర్నలిస్టుల వినతి



**తాడేపల్లిగూడెం,నవంబర్13,ప్రభాతవార్త** జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల జీవోలో తగిన మార్పులు చేయాలని తాడేపల్లిగూడెంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ కు విజ్ఞప్తి చేసారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేసారు. ఏపీయూడబ్ల్యూజే, తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా ఇటీవల జర్నలిస్టులకు 3 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించడం పట్ల డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ కు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించడం జరిగింది. అక్రిడిటేషన్ నిబంధనలో సడలింపులు ఇవ్వాలని, జర్నలిస్టు పేరు మీద గాని, అతని భార్య పేరు మీద గాని ఆస్తి ఉంటే ఇంటి స్థలం రాదనే షరతును తీసివేయాలని, 60-40 నిష్పత్తిలో కాకుండా నామమాత్రపు ధరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ కు విన్నవించడం జరిగింది. ఈ మేరకు రెండు రోజులు క్రితం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి కి రాసిన లేఖ ప్రతిని డిఫ్యూటీ సీఎం కొట్టుకు అందజేసారు. దీనిపై ఆయన స్పందిస్తూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు వచ్చేలా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాలో కూడా పెడథోరణులు పెరిగిపోయాయని, ఎమ్మెల్యేలు, ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలతో బురద జల్లడమే కొన్ని మీడియా సంస్థలు పనిగా పెట్టుకున్నాయని, ఇది ఎంతమాత్రం తగదన్నారు. ఇటువంటి మీడియా సంస్థల వలన మీడియా విశ్వసనీయత కోల్పోయిందని, ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అయినప్పటికీ అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని డిఫ్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తెలియజేసారు.



# మొదటిఘాట్‌లో కొండను ఢీకొన్న కారు

**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలనుండి తిరుపతికి వెళుతున్న కారు అదుపుతప్పి మొదటిఘాట్‌లో చివరిమలుపు వద్ద గోడను ఢీకొంది. కారుడ్రైవర్ అతివేగం, అజాగ్రత్తకారణంగా జరిగిన ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు తమిళనాడు భక్తులకి స్వల్పగాయాలయ్యాయి.
ప్రమాదం జరగడంతో ఘాట్‌లో ట్రాఫిక్ స్తంభించింది. క్షతగాత్రులను టిటిడి విజిలెన్స్ సిబ్బంది స్విమ్స్‌కు తరలించారు.

# తాడేపల్లిగూడెంలో 23 కేజీల గంజాయి స్వాధీనం - ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**తాడేపల్లిగూడెం,నవంబర్13,ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో పోలీసులు 23 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని దానిని కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసారు. దీనికి సంబంధించి పట్టణ ఎస్.ఐ. కె.సుధాకర్ రెడ్డి సోమవారం వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా ఎస్.పి. యు.రవిప్రకాష్, తాడేపల్లిగూడెం డిఎస్పీ శరత్ రాజ్‌కుమార్‌ల ఆదేశాలతో టౌన్ సి.ఐ. ఎస్.ఎస్.వి.నాగరాజు కు వచ్చిన పక్కా సమాచారం మేరకు ఈ దాడి నిర్వహించారు. పట్టణ శివారున ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఆదివారం గంజాయి కలిగి అక్కడ తచ్చాడుతున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. గంజాయి తరలిస్తున్న షేక్ అక్బర్, ఒరుగంటి షాలేంరాజు అనే ఇద్దరు యువకులను గంజాయితో పట్టుకున్నారు. వారి నుంచి 23 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వీరిని కోర్టుకు హాజరుపరచనున్నారు.
మత్తు, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, తమ జీవితాలను సన్మార్గంలో తీర్చిదిద్దుకోవలసిన గురుతరమైన బాధ్యత యువతపై ఉందన్నారు. ఈ దాడిలో మరొక టౌన్ ఎస్.ఐ. గరగ జ్యోతిప్రసాద్, హెడ కానిస్టేబుల్ జి.శ్రీను, కానిస్టేబుల్స్ సి. శ్రీనివాసరావు, కె.రాజు, కె.మహేష్ లు ఉన్నారు.

## కార్తీక శుద్ధ విదియ గాజుల అలంకారం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 13, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో 15న బుధవారం అమ్మవారికి గాజుల అలంకార వేడుక అత్యంత వైభవముగా నిర్వహించుటకు వైదిక కమిటి నిర్ణయించినందున శ్రీ అమ్మవారితో సహా ఆలయ ప్రాంగణము గాజుల అలంకారము వేడుక దీక్షాపూర్వకముగా నిర్వహించ బడుతుందని డిప్యూటీ కలెక్టర్ అండ్ ఆలయ ఈవో కెఎస్ రామారావు, ఏఈవో పి.చంద్రశేఖర్'లు తెలిపారు.

# పెట్రోలు పోసుకుని మహిళ ఆత్మహత్య

## కాపాడబోయిన భర్త మృతి, కుమారుడికి గాయాలు

### - పరామర్శించిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కొత్తపేట, నవంబర్ 13, ప్రభాతవార్త :** దీపావళి పండుగ వేళ అంతా ఆనందంలో ఉండగా ఆ ఇంట్లో మాత్రం విషాదం. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం అవిడి కట్లమ్మ కాలనీలో ఆదివారం రాత్రి పెదపూడి మంగాదేవి (42) అనే మహిళ పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో ఆమెతో పాటు కాపాడేందుకు ప్రయత్నం చేసిన భర్త ఆదినారాయణ మృతి చెందారు. కుమారుడు ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదినారాయణ సోమవారం మృతి చెందాడు. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణమని తెలుస్తోంది. స్థానికంగా వీరు లూజు పెట్రోల్ అమ్ముతారని స్థానికులు చెబుతున్నారు. కొత్తపేట ఎస్సై వి.మణికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా అడిషనల్ ఎస్పి ఖాదర్ భాషా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రుల పరిస్థితిని వైద్యులను అడిగి తెల్సుకున్నారు. కొత్తపేట మండలం అవిడి గ్రామంలో భార్య భర్తలు పెదపూడి ఆదినారాయణ, పెదపూడి మంగాదేవిలు మృతి చెందడం పట్ల ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పెదపూడి మంగాదేవి, ఆదినారాయణ మృతదేహాలను పరిశీలించారు. గాయపడిన ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెల్సుకున్నారు. అలాగే కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆదివారం రాత్రి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు. వివరాలను అడిగి తెల్సుకున్నారు.

# వైఎస్సార్సీ ఆరోగ్యశ్రీ పథకం నూతన ప్రొసీజర్లు ప్యాకేజీ పెంచాలి

## - బకాయిలు 27లోపు చెల్లించాలి - ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి లేఖ

**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం వైఎస్సార్ ఆరోగ్యశ్రీపథకం పరిధిలో నూతనంగా పెంచిన ప్రొసిజర్స్‌కు ఇస్తున్న ప్యాకేజీ పెంచాలని ఆ పరిధిలోని ప్రైవేటు హాస్పిటల్స్ కోరుతున్నాయి.ఆ మేరకు ప్రభుత్వానికి ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోషియేషన్ వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దా తిరుమల కృష్ణబాబు లేఖ రాసినట్లు కీలక సమాచారు.ఆరోగ్యశ్రీ ఆస్పత్రులపై 92శాతం మంది ప్రజలు ఆధారపడుతున్నారని ఈ లేఖలో వివరించారు.ఆరోగ్యశ్రీ పరిధిలో తాజాగా పెంచిన ప్రొసిజర్లతో కలిపి 3,200ల వైద్య సేవలు అమలు చేయాల్సివుందని పేర్కొన్నారు.గతంతో పోల్చుకుంటే చికిత్సల ధరలు 100శాతం కంటే ఎక్కువ పెరిగాయని లేఖలో వివరించారు.దీని వలన నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో తీవ్రమైన ఆర్థిక భారం పెరిగిందని లేఖలో వివరించారు.
ఈ అంశంపై పలు పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి వెళ్ళినా, పరిష్కరించే వైద్యఆరోగ్య స్పందించలేదని స్పష్టం చేసారు.దీనికి తోడు గత ఆరునెలలకు ప్రభుత్వంఆరోగ్యశ్రీ పరిధిలో రూ.1000 కోట్లు బకాయిలు ఉన్నాయని లేఖలో వివరించారు.ఇంత మొత్తంలో బకాయిలుండటం వలన అన్నింటి ఇబ్బంది పడుతున్నామని లేఖలో వివరించారు.ఈ పరిస్థితుల్లో తమ సేవలు కొనసాగించడం కష్టంగా ఉంటుందని ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోషియేషన్ తన లేఖలో స్పష్టం చేసింది.ఈ నెల 27వలోపు తమకు నిధులు విడుదల చేసి సహకరించాలని ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోషియేషన్ ప్రభుత్వాన్ని కోరింది.నిధులు లేకుండా ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించలేమని వివరించింది.

# ఒక్కొక్కరి అంతుచూస్తాం - ఇసుకలో దోచుకున్నదంతా బయటికి తీస్తాం - మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

**అమరావతి, నవంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** భవన నిర్మాణ కార్మికులను ఆర్థాకలితో అలమటించేలా వైకాపా ప్రభుత్వం చేసిందని మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు మండిపడ్డారు.. సోమవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయనమీడియాతో మాట్లాడారు.. రాష్ట్రంలో సామాన్యుడికి ఇసుక అందుబాటులో లేకుండా పోయిందన్నారు. మద్యం, ఇసుక రెండు కళ్లుగా జగన్‌రెడ్డి భావిస్తున్నారని అన్నారు.. మద్యం, ఇసుకయే రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా మారిందన్నారు.. తాడేపల్లి ప్యాలెస్‌కు క్యాష్ వెళ్లాలంటే మద్యం, ఇసుక ఉండాలన్నారు. రాష్ట్రంలో ఇసుక కుంభకోణంలో అక్షరాలా 50వేల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు.. నాలుగున్నర సంవత్సరాల్లో ఒక ఏడాదిపాటు ఇసుక పాలసీని రాష్ట్రంలో లేకుండా నడిపారని దుయ్యబట్టారు.. ఈ ఒక్క ఏడాదితోపాటు సిఎం, మంత్రులు, వైకాపా ఎమ్మెల్యేలు ఇతర అధికారులు అడ్డగోలుగా



దోచుకున్నారని దుయ్యబట్టారు.. భవన నిర్మాణ రంగాన్ని కుదేలు చేశారని ఆరోపించారు.. దాదాపు 45 లక్షల భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టారన్నారు. సంవత్సరం తర్వాత ఇసుక పాలసీ తెచ్చి జెపీ వెంచర్స్ అనే ఒక బినామీ కంపెనీని తెచ్చారని, ఆ సంస్థను అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా దోపిడీ చేశారన్నారు.. వైకపా నాయకుల అడ్డగోలు విధానాలు, దోపిడీ భరించలేక జెపి వెంచర్స్ మధ్యలో టర్న్‌కీ అనే ఒక సంస్థను తీసుకొచ్చారన్నారు.. ఆ సంస్థ కూడా ఒక ఏడాదిపాటు ఒక సబ్‌కాంట్రాక్టు నిర్వహించి వారుకూడా పక్కకు తప్పుకున్నారని అన్నారు.. ప్రభుత్వం , ప్రభుత్వ పెద్దలు, మైనింగ్ డైరెక్టర్‌గా ఉన్న వెంకట్‌రెడ్డి , జగన్ ప్యాలెస్ సిబ్బంది ఏజెంట్లను పెట్టుకుని అడ్డగోలు దోపిడీకి తీరతీశారన్నారు. 40 వేల కోట్ల ఇసుకలో దోచిన వైనాన్ని చంద్రబాబు గతంలోనే ఎండగట్టటం జరిగిందన్నారు. జెపీ వెంచర్స్‌కు ఇచ్చిన కాంట్రాక్టు మే నెల 12వతేదీతో ముగిసిందని,ఒప్పంద పత్రాలు కూడ మేం ఆ రోజు చూశామన్నారు.. ఒప్పందం మగిసి 6 నెలలు అవుతోందన్నారు.. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలన్నీ నిలిపివేయాలని మార్చి నెలలో నేషనల్‌ట్రిబ్యునల్ నుంచి ఆదేశాలు వచ్చాయని తెలిపారు.. ఇసుక అనుమతుల్ని కూడ రద్దుచేసిం దన్నారు. స్టేట్ లెవల్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్టు అసిస్టెంట్ అథారిటీ అనుమతులన్నీ రద్దు చేశామని తెలిపారు.వెంకటరెడ్డి తన ఇంటినే ఆఫీసుగా మార్చిఇసుకతో డబ్బుకొల్లగొడుతున్నారాన్నరు.

# కేదార గౌరీ వ్రతానికి కదలి వచ్చిన భక్తులు మహిళల మనోభావాలకు గుర్తింపు

**శ్రీకాళహస్తి,నవంబర్ 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే పవిత్రమైన కేదార గౌరీ వ్రతానికి సోమవారం మహిళా భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు.అంతేకాక వ్రతం సోమవారం రావటంతో మహిళా భక్తులకు వరంగా మారింది, ఆలయాధికారులు ముందుజాగ్రత్తగా రాయల వారి మండపంలో ఏర్పాట్లు చేసారు.పట్టణంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. మొదటి పూజలు ఉదయం 7గంటలకే ప్రారంభించారు. ఆలయాధికారి కె వి సాగర్‌బాబు దంపతులు, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు హాజరయ్యారు.

**6వేల మంది వ్రత పూజలు:** ఈ సామూహిక కార్యక్రమాలకు సుమారు 6వేల మంది మహిళలు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చారు. వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా గతానుభవం ఉన్న ఎఇఒ ఏకే ధనపాల్ చక్కటి ప్రణాళికను రూపకల్పన చేసి ఆచరింపజేసారు.అమ్మవారి అలంకరణ అదరిపోయే విధంగా తీర్చి దిద్దారు. ఆలయ పౌరోహితులు,వేదపండితులు వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.దేవస్థానం ఏర్పాట్లను మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఆదివారం సాయంత్రం నుంచే ఆలయంలో మహిళలు నోములు నోచుకోవటం కనబడింది.అయితే అధికారులు 'మహిళల మనోభావాలను గుర్తించి అమ్మవారి వద్ద ప్రసాదాలు సమర్పించటానికి' అనుమతించి మన్ననలను పొందారు.అంతేకాక సోమవారం మహిళలు తట్టలు పట్టుకొని రాగా వారిని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఒ వికె సాగర్‌బాబులు ఆహ్వానించారు.

**20 ఏళ్ళ నుంచి సామూహిక వ్రతం:** ప్రతి ఏడాది వేలాది మంది మహిళలతో నిర్వహించే కేదార గౌరీ



విశేషాలంకరణలో అమ్మవారు

వ్రతాన్ని ఆలయంలో సుమారు 20 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నారు. గతంలో పట్టణానికి చెందిన మహిళలు, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు నోమునోచుకోవటానికి ఆలయానికి వచ్చే వారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయం ఎదుట అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి పసుపు దారాల్ని కట్టుకునే వారు. కాని మహిళా భక్తుల సంఖ్య పెరగటంతో ఈ వ్రతాన్ని సామూహికంగా నిర్వహించాలని గతంలో ఉన్న ధర్మకర్తల మండలి చైర్మెన్ కొండుగారి శ్రీరామమూర్తి హయాంలో సామూహిక కేదార గౌరీ వ్రతాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని సామూహికంగా నిర్వహించుటకు ప్రారంభించారు

**గ్రామాల నుంచి తరలి వచ్చిన మహిళా భక్తులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహిళలకు సంబంధించిన ఉత్సవం 'కేదారగౌరీ వ్రతం' ఈ వ్రతానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మందిభక్తులు వస్తారు. దీనికి గాను ఆలయాధికారులు చక్కటి ఏర్పాట్లు చేసే వారు. ఏ ఏడాది ఏడాది మహిళా భక్తుల సంఖ్య పెరుగుతుంది. వచ్చిన కొందరు మహిళా భక్తులు ఆలయంలోనే ఎక్కడ బడితే అక్కడ ఏకాంతంగా కూర్చొని నోములు నోచుకున్నారు. అమ్మవారి ఆలయం వద్ద తట్టలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాటు చేసిన సామూహిక కేదార గౌరీ వ్రతాన్ని మహిళలు ఆచరించి ఆలయ ఆవరణలో భక్తి భావాన్ని పునీతం చేసారు.వ్రతానికి సంబంధించి ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి వినిపించగా ఆలయ అభిషేక గురుకుల్ రాజేష్ గురుకుల్ పూజలు నిర్వహించగా ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్,పూజలు జరిపారు.ఏర్పాట్లును ఆలయ ఎసి మల్లికార్జున ప్రసాద్, ఎఇఒలు ధనపాల్, సతీష్‌మాలిక్,టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం నాయుడు, హరియాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

# సీమలో రైల్వే డబ్లింగ్ పనులు

## పలు రైళ్ల రద్దు, మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 13 ప్రభాతవార్త** రాష్ట్రంలోని గుంటూరు-గుంతకల్లుల మధ్యడబ్లింగ్ రైలు మార్గం పనులు జరుగుతున్నందున, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ డోన్-నంద్యాల సెక్షన్‌లో తిరిగే పలు రైళ్ల రాకపోకలను రద్దు చేయడం తోపాటు మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. డోన్-నంద్యాల సెక్షన్, డోన్-మల్కాపురం స్టేషన్‌ల మధ్య 12.84 కిలోమీటర్ల డబుల్ లైన్ రైలు మార్గం పనులను ఈ నెల 18 నుంచి 21 వరకు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించే ఈ ప్రీ-ఇంటర్ లాకింగ్, నాన్-ఇంటర్ లాకింగ్ సాంకేతిక పనుల ద్వారా నూతనంగానిర్మించిన ఈ డబుల్ లైన్ రైలు వర్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేయనున్నారు. గుంటూరు- కాచిగూడ-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17251/52, హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329, మచిలీపట్నం నుంచి మంత్రాలయం వెళ్లే నెంబర్ 07067 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు.

**ఈ నెల 19 న ఉంచి 21 వరకు రద్దు చేసి రైళ్లు :** గుంతకల్లు-డోన్‌ల మధ్య తిరిగే నెంబర్ 07288 ప్రత్యేక ఎక్స ప్రెస్, డోన్-గుత్తి-డోన్‌ల మధ్య తిరిగే నెంబర్07289/90, డోన్-కర్నూలుల మధ్య తిరిగే నెంబర్ 07291, కర్నూలు-నంద్యాల-కర్నూలుల మధ్య తిరిగే నెంబర్ 07499/98, కర్నూలు-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07292, గుంటూరు- సికింద్రాబాద్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17253/54, విజయవాడ-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 17330, గుంటూరు-డోన్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 18228/27, ఈ నెల 19న మంత్రాలయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు.

**దారి మళ్లించిన రైళ్లు :** మచిలీపట్నం నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 17211, ఈ నెల 21న యశ్వంతపూర్ నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17212 కొండవీడు ఎక్స ప్రెస్ రైలు సర్వీసులను నంద్యాల, ఎర్రగుంట్ల, గుత్తి ఫోర్ట్, ధర్మవరం మీదుగా మళ్లించారు. ఈ నెల 18, 21 తేదీల్లో రేణిగుంట నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 00761, ఈ నెల 19న, హజరత్ నిజాముద్దీన్ నుంచి రేణిగుంటకు బయల్దేరే 00762 ఎక్స్‌ప్రెస్ రైళ్లను రేణిగుంట, గూడూరు, విజయవాడ, వరంగల్లు మీదుగా మళ్లించారు. యశ్వంతపూర్ నుంచి పూరి వెళ్లే నెంబర్ 22884 పూరి వీక్లీ గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌ను, ఎర్రగుంట్ల, గుత్తి ఫోర్ట్‌ల మీదుగా మళ్లించారు.

# కెమికల్ ఫ్యాక్టరీని మూసివేయాలని స్థానికుల ఆందోళన

## - డిసెంబర్ 31 నాటికి మూసివేస్తామని హామీ

**జగ్గయ్యపేట, నవంబర్ 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామ శివార్లలోగల గ్రీన్‌టెక్ ఎన్విరో సొల్యూషన్ కెమికల్ ఫ్యాక్టరీ తక్షణమే మూసివేయాలని నినాదాలు చేస్తూ గ్రామ ప్రజలు సోమవారం ఫ్యాక్టరీ ట్యాంకర్ లారీని అడ్డగించి ఆందోళన చేపట్టారు. గతంలో పలు మార్లు ఫ్యాక్టరీ మూసివేస్తామని చెప్తూ కాలం వెల్లదీస్తూ కాలుష్యాన్ని వెదజల్లటం ఆపకుండా కొనసాగిస్తున్నారని, ఆయుష్షు-ఆరోగ్యాలను హరిస్తున్న ఈ కాలుష్యాన్ని నివారించాలంటే నిబంధనలు పాటించని కెమికల్ ఫ్యాక్టరీని మూసివేయటమే మార్గమంటూ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు సైతం ప్రజలకు మద్దతుపలికాయి. ఆందోళన సమాచారం తెలుసుకున్న చిల్లకల్లు ఎస్ఐ కృష్ణబాబు వచ్చి గ్రామ ప్రజలతో మాట్లాడి ఫ్యాక్టరీ యాజమాన్యాంతో సెల్‌ఫోన్‌లో సంప్రదించారు. ఈనెల 20వ తేదీన గ్రామానికి వచ్చి, డిసెంబర్ 31 నాటికి ఫ్యాక్టరీని ఇక్కడి నుండి తరలిస్తామని



కాలుష్యాన్ని వెదజల్లుతున్న కెమికల్ ఫ్యాక్టరీని మూసివేయాలని ఆందోళన చేస్తున్న ప్రజలు

యాజమాన్యం హామీ ఇచ్చిందని ఎస్ఐ తెలియజేస్తూ ఆందోళన విరమించాలని కోరారు. ఎస్ఐ ఇచ్చిన హామీతో ప్రజలు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోట కృష్ణ, సోమోజు రామనాథం, షేక్ గౌస్‌మియా, దంతాల నరేంద్ర, జె వెంకట్రావు, బాలు, గ్రామస్తులు సుహాసిని, శ్రీలక్ష్మి, తిరపయ్య, సైదులు, ఎల్లయ్య, వెంకటరత్నం, బిజెపి నాయకులు, న్యాయవాది అన్నెపాక ప్రఫుల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం..ఆడబిడ్డ నిధి

>> ప్రతిపాదించగా ఆమోదించినట్టు తెలిపారు. దీన్ని జత చేశామన్నారు. అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు, మరియు కౌలు రైతుకు ఏటా రూ.20వేలు ఆర్థికసాయం కల్పించటం, హార్టికల్చర్ సాగుకు రాయితీలు ఇవ్వటం, పాడి రైతులకు నేరుగా ప్రోత్సాహకాలు కల్పించటం, ఇంటింటికీ మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి రక్షిత మంచినీటి కుళాయి కనెక్షన్, బిసిలకు రక్షణ చట్టం ద్వారా బిసిలకు రక్షణ కల్పించి వారికి అన్నివిధాలా అండగా ఉండటం , సంపన్న ఆంధ్రప్రదేశ్ పథకం ద్వారా అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పన్నుల, ధరల భారాన్ని , విద్యుత్ చార్జీలను తగ్గిస్తూ మౌలిక వసతులను అభివృద్ధి పరచటం, రాష్ట్ర స్థూల ఉత్పత్తిని మెరుగుపరచే విధంగా చర్యలు తీసుకోవటం, పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులను చేస్తే పీ4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) . ఐదేళ్లలో కనీస రెట్టింపు ఆదాయం, అమరావతే రాజధానిగా ప్రకటిస్తూ ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాన్ని కొనసాగిస్తూ అన్ని ప్రాంతాల అభివృద్ధి, ఉచిత ఇసుక పథకాన్ని పునరుద్ధరిస్తూ, పేదల సొంతింటి కలను నెరవేర్చటం, భవన నిర్మాణ రంగాన్ని ఆదుకోవటం , కార్మికుల సంక్షేమం ద్వారా కనీస వేతనాలను పెంపొందించటం, వలసలను నివారించటం వంటి పథకాలను ఈ ప్రిలిమినరీ మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇన్ క్లోజివ్ గ్రోత్ చాలా అవసరమని, పైస్థాయి నుంచి కిందిస్థాయి వరకు పేదరికాన్ని ఏ విధంగా నిర్మూలించాలి.. అదేదిశగా పయనిస్తామని తెలిపారు.. ఆర్థికపరమైన సహాయాన్ని అందిస్తామని, పేదరికం, అసమానతలు పెరు గుతూ పోతున్నాయని, వాటిని రూపుమాపాల్సి ఉందన్నారు. జనసేన తరపున ముత్తా శశిధర్ మాట్లాడుతూ, మంచి వాతావరణంలో టిడిపి-జనసేన మేనిఫెస్టో కమిటీ సమావేశం జరిగిందన్నారు.. వైనాట్ 175 అంటూ జగన్‌రెడ్డి చెబుతుంటే, ప్రజలు ఎందుకు వైకాపాకు 151 సీట్లు ఇచ్చామని నవ్వుకుంటున్నారని అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండానే, మేనిఫెస్టోని అమలు చేశామని ప్రజలను మోసగించటమే కాకుండా మేనిఫెస్టో విధానాన్నే అపహాస్యం చేస్తున్నారని అన్నారు.. మహానాడులో టిడిపి ప్రకటించిన సూపర్‌సిక్స్ హామీలతోపాటు గత నాలుగు సంవత్సరాలుగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రజా పోరాట్లో పాల్గొన్న సమయాల్లో కొన్నివర్గాల నుంచి, వైకాపా ప్రభుత్వంలో నష్టపోయిన బాధితులు,పేదప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు జనసేన కూడ ఆరు ప్రతిపాదనలు చెప్పటం జరిగిందన్నారు. సంపన్న ఆంధ్రప్రదేశ్- అమరావతే రాజధాని, ఉచిత ఇసుక ద్వారా పేదలకు ఇల్లు నిర్మించటంతోపాటు భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించటం, జనసేన సౌభాగ్యపదం ద్వారా నిరుద్యోగ యువతను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసి ఎక్కడికక్కడ ఉద్యోగాలు కల్పించటం, వ్యవ సాయాన్ని భాగ్యపథంగా తీసుకెళ్లటం ద్వారా రైతులు, కౌలు రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చటమేనన్నారు.

# క్రికెట్ బెట్టింగ్‌లో అప్పులపాలై సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

**రొంపిచర్ల (పల్నాడుజిల్లా),నవంబర్13 ప్రభాతవార్త :** మండలంలోని అలవాల గ్రామానికి చెందిన బి గంగిరెడ్డి (34) బలవన్మరణానికి పాల్పడ్డారు. పూర్తి వివరాలు గ్రామస్తులు తెలిపారు. గంగిరెడ్డి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు ఏడాది క్రితం వివాహం జరిగింది. ప్రస్తుతం ఐదు నెలల పసిపాప ఉంది. గంగిరెడ్డి క్రికెట్ బెట్టింగ్ ఆడే వాడని చెప్పుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన అధిక వడ్డీలతో అప్పులపాలయ్యారని అంటున్నారు. క్రమంగా ఆయనపై వత్తిడి పెరగటంతో ఆర్థికంగా మానసికంగా కుంగిపోయారు. చివరకు పల్నాడు జిల్లాలోని సాతులూరు వద్ద రైలు పట్టాలపై తనువు చాలించారు. మృత దేహాన్ని రైల్వే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# కెసిఆర్ కుటుంబం చేతిలోనే 60శాతం బడ్జెట్

## కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే




సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే

**హైదరాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త:** తెలంగాణ వచ్చిన తరువాత కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ కోసం 1200 మంది యువకులు ప్రాణత్యాగం చేశారన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అనుకున్నాం కానీ జరగలేదన్నారు. పది ఏండ్లు తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. తెలంగాణ నిర్మాణం కోసంన సోనియగాంధీ మాట ఇచ్చారన్నారు. అది నెరవేరుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో 60శాతం కెసిఆర్ కుటుంబ సభ్యులచేతుల్లో ఉందన్నారు.

తెలంగాణ ఏ ఒక్కరి వల్ల రాలేదని విఠల్ అన్నారు. త్యాగాలు ప్రజలవి, బోగాలు కెసిఆర్ కుటుంబానికి అన్నారు. పౌర సమాజం తరుపున విజ్ఞప్తి చేస్తున్నాం, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కి కృతజ్ఞతలు తెలుపాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం నుంచి నిరుద్యోగ యువత వేగవంతంగా ప్రచారం చేయబోతున్నారన్నారు. దంచుడే, దించుడే నినాదంతో పౌర సమాజం ముందుకు వెళ్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తప్పులు చేస్తే ప్రశ్నిస్తామన్నారు. బేషరతుగా కాంగ్రెస్ పార్టీకి మద్దత ఇస్తున్నామన్నారు.

ఉద్యమ ద్రోహులను పక్కన పెట్టుకుని బిఆర్ఎస్ పార్టీ అన్నారు. పార్టీ పేరుతో తెలంగాణ తీసేసిన వాళ్లకు మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఉద్యమ ద్రోహులు, ఉద్యమాకరులు ఎవరూ అనేది తెలుసుకోవాలన్నారు. పదేళ్ల పాలనలో అమరుల అడ్రస్ దొరకడం లేదన్నారు. కెసిఆర్ ఆదుకోవాలన్నారు. కానీ పంజాబ్ రైతులు చనిపోతే పరిహారం చెల్లిస్తారన్నారు.

**ఓటమి భయంతో బిఆర్ఎస్ ప్రభుత్వం నాటకాలు: కిరణ్‌కుమార్‌రెడ్డి**

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తమ గెలుపు ఖాయం అని టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. తొమ్మిదిన్నర సంవత్సరాల బిఆర్ఎస్ దరిద్రపు పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాలను బిఆర్ఎస్, బిజెపి కలిసి ఎలక్షన్ కమిషన్ మీద ఒత్తిడి తెచ్చి నిలిపివేయాలని చూస్తుందన్నారు. ఎంసిఎంసిలో మీడియా సర్టిఫికెట్ ఇచ్చిన ప్రచారాలను ఆపనటం కాంగ్రెస్ పార్టీ తప్పుపడుతుందన్నారు. ఓటమి భయంతో ప్రశాంత్ కిషోర్‌తో కలిసి బిఆర్ఎస్ నాటకాలు ఆడుతుందన్నారు. మెట్రోలో ప్రకటనలు రాకుండా అడ్డుపడుతున్నారన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలపై వైఫల్యాలు కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజల్లోకి వెళ్లకుండా కుట్ర చేస్తున్నారన్నారు. ప్రజలకు అన్ని తెలుసునని ప్రకటనలు రాకుండా ఆపినంత మాత్రనా ప్రభుత్వంపై అసంతృప్తి పోదని, కాంగ్రెస్ గెలుపు తథ్యం అన్నారు. ఈసి సూచనల మేరకు మార్పులు చేసినా మళ్లీ ఇబ్బందుల పెడుతున్నారని, ఎన్నికల సంఘం సిఈఓ వికాస్ రాజ్‌ను సంప్రదించిన తరువాత స్పందించకపోతే న్యాయస్థానాన్ని వెళ్తామన్నారు.

# మున్నేటిలో పడి ముగ్గురు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం

**- అపస్మారక స్థితిలో ఉన్న ఇద్దరికి స్వయంగా చికిత్స చేసిన ఎమ్మెల్యే**



స్వయంగా చికిత్స అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్

**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** నంవదిగామ మండలం అయితవరం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మున్నేటిలో ప్రమాదవశాత్తుపడి మృతి చెందారు.వారితో పాటు యేటిలో దిగిన మరో ఈతకు దిగిన ఇద్దరు యువకులు పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఘటనలో మృతులను నందిగామ దీక్షా కళాశాలల్లో ఇంటర్ చదువుతున్న చేజర్ల దానివినిష్(17),.స్థానిక ఎంఎల్ఏ కారుడ్రైవరుగా పని చేస్తున్నచేజర్ల గణేశ్(29),యడవల్లి గణేశ్, గాలి సంతోష్‌కుమార్‌గా గుర్తించారు.ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలంలోని కీసర వద్ద కృష్ణ ఉపనది మున్నేరులో ప్రమాదవశాత్తు అయిదుగురు యువకులు ఈతకు దిగి లోతు తెలియక నీటిలో మునిగిపోయారు.వారు భయంతో కేకలు వేయగా,సమీప ప్రజలు వారిని బయటకు తీసారరు.అప్పటికే వారిలో ముగ్గురు యువకులు మృతి చెందారు.కొన ఊపిరితో ఇద్దరిని నందిగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ప్రస్తుతం వీరి పరిస్థితి తరలించారు.సమాచారం అందిన వెంటనే నందిగామ శాసనసభ్యుడు డాక్టర్ మొండితో అరుణ్‌కుమార్,శాసనమండలి సభ్యుడు మొండితోక అరుణ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో స్వయంగా పాల్గొన్నారు. ఘటనలో కొన ఊపరితో బయటపడిన వారికి శ్వాసకోశ వైద్యనిపుణుడైన ఎంఎల్ఏ డాక్టర్ జగన్మోహనరావు వైద్యసహకారం అందించారు.వారిని తక్షణం ప్రతిపాదికన ఎంఎల్ఏ స్వయంగా ప్రభుత్వాస్పత్రికి తీసుకుని వెళ్ళారు..నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించిన వారిలో హైదారాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న దండా రవి(29), ఎడవల్లి సిద్ధు(24)ల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెల్చిచెప్పారు.వారితో కలిసి ఎంఎల్ఏ వారికి వైద్యచికిత్స చేసారు.వారు కొంత తేరుకున్న దశలో వెంటనే విజయవాడలోని ఒక ప్రముఖ ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటన పట్ల ఎంఎల్ఎ,ఎంఎల్సీ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్‌లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని,వారి ప్రభుత్వపరమైన సహాయం అందిస్తామని తెలిపారు.అయితవరం గ్రామానికి చెందిన ముగ్గురు మృతి చెందటం,ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆ గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకుంది.చనిపోయిన ముగ్గురు పేద కుటుంబాలకు చెందిన వారు.మరణించిన వారిలో ఒకరు విద్యార్థిగా,మిగిలిన ఇద్దరు చిరుద్యోగులుగా ఉన్నారు.కుటుంబాలకు వారే ఆధారంగా ఉనా న్రు.ఈత తెలిసిన వీరు పండుగగా కావడంతో మున్నేటి వెళ్ళారు.అయితే నదిలోతు అంచనావేయడంలో పోరబడటంతో నదిలో మునిగిపోయారు.

# నేను ఐటి దాడులకు భయపడే వ్యక్తిని కాదు: మైనంపల్లి

**సంగారెడ్డి బ్యూరో, నవంబరు 13, ప్రభాతవార్త:** నేను అక్రమంగా ఆస్తులు సంపాదించ లేదు...నేను సక్రమంగా సంబంధించి సమాజ సేవ చేస్తున్నా....నేను ఐటీ రైడ్‌లకు భయపడే వ్యక్తిని కాదు అని మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం సాయంత్రం మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు సందీప్ రమాకాంత్ పార్టీకి రాజీనామా చేసి దాదాపు 200 మంది కార్యకర్తలతో మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ నా ఇంటిపైన ఐటీ రైడ్‌లు జరుగుతున్నాయని సమాచారం వచ్చింది అన్నారు. వాళ్లు అధికారంలో ఉన్నా, నాకు సమాచారం ఇచ్చిన వాళ్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. మెదక్ జిల్లాను పూర్తిగా నాశనం చేసి సిద్దిపేట అభివృద్ధి చేసుకున్నారు. మెదక్ అభివృద్ధి జరగాలి అంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే ఇంటికి రెండు పింఛన్‌లు ఇస్తామని మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తాం అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం లేదు, దొరల పాలన సాగుతుంది. నన్ను డిస్టబ్ చేయాలి అని చూస్తున్నారు, నేను భయపడే వ్యక్తిని కాదు. ప్రాణం ఉన్నంత వరకు మైనంపల్లి ప్రజాసేవ కోసం పనిచేస్తారు అన్నారు. ప్రభుత్వ అధికారులు బీఆర్ఎస్‌కు తొత్తులుగా పనిచేయడం సరికాదన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తే ప్రజలు తిరగబడే పరిస్థితి వస్తది అన్నారు. అనారోగ్యం కారణంగా ఎవరు చనిపోయే పరిస్థితి ఉండదన్నారు. రూ.పది లక్షల వరకు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. కార్యకర్తలు గడప గడపకు బీఆర్ఎస్ వైఫల్యాలతో పాటు కాంగ్రెస్ 6 పథకాలను వివరించాలన్నారు. మెదక్ నియోజక వర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ముందుంటానని అన్నారు కార్యక్రమంలో జీవన్‌రావు, వెంకటరమణ, పాండరిగౌడ్, రాజేందర్‌రెడ్డి, లల్లు, మాణిక్యం, లాక్కర్సు శ్రీనివాస్, శివ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు

**● మంత్రి, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి**

**మహేశ్వరం, నవంబరు 13, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పి.సబితాఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ పరిధిలోని 17వ డివిజన్ హనుమాన్ నగర్, 4వ డివిజన్ వెంకటగిరి కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విద్యాశాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి ఆయా కాలనీలలో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీ వాసులు సబితా ఇంద్రారెడ్డికి ఘన స్వాగతం పలికారు. తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం ఆమె ఓటర్లను కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాలనీ సంక్షేమానికి కృషి చేశానని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. ఎల్లప్పుడూ మీ మధ్యలోనే ఉంటానని, అందరి ఆశీర్వాదాలు కావాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అదికారంలోకి వచ్చిన వెంటనే 400కే గ్యాస్ అందిస్తారని అన్నారు. 2వేలు ఉన్న ఆసరా పెన్షన్లు రూ.5వేలు, 4వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ రూ.6వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రతినెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రూ.3వేలు అందిస్తామని,రైతుబీమా లాగా 93లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు బీమా సౌకర్యం కలిగిస్తామన్నారు. నియోజకవర్గంలోని బడంగ్ పేట్, మీర్‌పేట్, తుక్కుగూడ, జల్‌పల్లి జంట కార్పొరేషన్లు, మున్సి పాలిటీలలో 832కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.



సోమవారం ప్రచారం చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

# నటించడంలో మోడీ, కెసిఆర్ ఇద్దరూఇద్దరే

## మాజీ మంత్రి పుష్పలీల

**హైదరాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త:** నటించడంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి, సిఎం కెసిఆర్ ఇద్దరూ ఇద్దరే అని మాజీ మంత్రి పుష్పలీల అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోడి సభలో జరిగిన ఘటన స్టంట్‌లాగా ఉందన్నారు. భేటీ పడావో బేటి బచావో అంటూ నటనా చక్రవర్తి మోడి అన్నారు. మాదిగలను తొమ్మిది సంవత్సరాలుగా పట్టించుకోని మోడి ఇప్పుడు ప్రేమ వలకపోస్తూ వచ్చారన్నారు. మాదిగ సమాజం మంది కృష్ణ మాదిగను చూసి ఆశ్చర్యపోతుందన్నారు. నేను ఉద్యమంలో కుటుంబం వదిలో అరెస్టు అయ్యానని, నా పేరు ఎప్పుడు కృష్ణ మాదిగ ప్రస్తావించలేదన్నారు. అవకాశ వాద రాజకీయాలు చేస్తున్నాడన్నారు.

దళితుల ప్రక్షాన ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఓటు అడిగే అర్హత ఉందన్నారు. కవితను వదిలి సోనియాగాంధీ మీద ఈడి కేసులు పెడుతుంటేనే అందరికి పరిస్థితి అర్ధమవుతుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ దోస్తీలన్నారు. సుప్రింకోర్టులో ఉన్న కేసును అధికారం చేతులో పెట్టుకుని ఇక్కడి వచ్చి మాట్లాడినంత మాత్రన ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. నిన్న బ్లాక్ డే అంటూ నా జాతీని మోసం చేస్తున్నారదన్నారు.

# నేటి నుంచి పవిత్ర కార్తీక మాసం ప్రారంభం

## రాష్ట్రంలోని దేవాలయాలకు ఆధ్యాత్మిక శోభ

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త :** అత్యంత పవిత్రమైన కార్తీక మాసం మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. ప్రతీ ఏటా దీపావళి పర్వదినం మరునాడు కార్తీకమాసం ప్రారంభమవుతుంది. అయితే, దీపావళి తరువాతి రోజు సోమవారం సూర్యోదయానికి అమావాస్య రావడంతో మంగళవారం సూర్యోదయం సమయానికి పాడ్యమి ఉండటంతో ఆ రోజు నుంచి ఆకాశదీపం ప్రారంభమవుతోందనీ, అందుకే మంగళవారం నుంచి కార్తీక మాసం ప్రారంభమవుతున్నట్లు భావించాలని పండితులు పేర్కొంటున్నారు. కాగా, కార్తీక మాసం నెల రోజులూ అత్యంత నియమ నిష్టలతో ఉంటారు. ముఖ్యంగా నదీ తీర ప్రాంతాలలో ఉన్న దేవాలయాల్లో దైవ దర్శనం చేసుకుని దీపాలు వెలిగిస్తారు. కార్తీక మాసం నియమాలు పాటించే వారు కేవలం శాఖాహారం మాత్రమే తీసుకుంటారు. ఉల్లి, వెల్లుల్లి, మద్య మాంసాలకు దూరంగా ఉంటారు. దానధర్మాలు గోప్యంగా చేసిన వారికి ఎక్కువ ఫలితాలు ఉంటాయని పండితులు చెబుతున్నారు. ఇక కార్తీక మాసంలో అత్యంత విశేషమైన రోజుల్లో ఈనెల 17న నాగుల చవితి, 20న మొదటి సోమవారం, 24న క్షీరాబ్ది ద్వాదశి, 27న కార్తీక పౌర్ణమి జరుపుకోవాలి. ఈరోజున అన్ని దేవాలయాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో దేవాలయాల్లో దీపాలు వెలిగించి ఉసిరికపై ఒత్తితో దాన్ని వెలిగించి దైవ దర్శనం చేసుకుంటారు. డిసెంబర్ 13న పోలి స్వర్గంతో కార్తీకమాసం పూర్తవుతుంది. ఇదిలా ఉండగా, కార్తీక మాసం శివుడికి, మహా విష్ణువుకు అత్యంత ప్రీతికరమైనదని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక పురాణంలో కార్తీక సోమవారం, జ్వాలా తోరణం, మహా శివుడి ప్రాముఖ్యతను తెలియజేసే బలి పాడ్యమి, ఎకాదశి, క్షీరాబ్ది ద్వాదశి శ్రీమహావిష్ణువు ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తాయి. కార్తీక పురాణంలో కూడా మొదటి 15 అధ్యాయాలు ఈశ్వరుడి ప్రాముఖ్యతను, ఆఖరి 15 అధ్యాయాలు శ్రీహరి ప్రాధాన్యతను తెలియజేస్తాయి. మరోవైపు, కార్తీక మాసం దృష్ట్యా రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని అన్ని ప్రముఖ దేవాలయాలతో పాటు భద్రాచలం, యాదాద్రి, వేములవాడ, కాళేశ్వరం ఆలయాల్లో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

# 9 సార్లు ఎంపిగా పనిచేసిన వాసుదేవ ఆచార్య కన్నుమూత

## హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి

### సంతాపం ప్రకటించిన సిపిఎం కేంద్ర, తెలంగాణ కమిటీలు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** సీపీఐఎం పార్టీలో సీనియర్ నేత, 9 సార్లు ఎంపీగా ఎన్నికైన కమ్యూనిస్టు నేత వాసుదేవ ఆచార్య మరణించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఆచార్య గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉండటంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ సోమవారం మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వాసుదేవ ఆచార్య భార్య ఇటీవలనే మరణించారు. పశ్చిమబెంగాల్‌లోని పురూలియాలో 1942 జులై 11న వాసుదేవ ఆచార్య జన్మించారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. 1980 నుంచి 2014 మధ్య లోక్‌సభకు 9 సార్లు ఎన్నికయ్యారు. ఎంపీగా ఉన్న సమయంలో పలు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. రైల్వే స్టాండింగ్ కమిటీలో 25 ఏళ్లపాటు సభ్యులుగా వ్యవహరించారు. పలు కార్మిక ఉద్యమాలకు వాసుదేవ ఆచార్య నేతృత్వం వహించారు. వాసుదేవ ఆచార్య మృతి పట్ల సీపీఎం కేంద్ర కమిటీతో పాటు, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్ర కమిటీలు సంతాపం ప్రకటించాయి.

# స్కూటీ, టిప్పర్ ఢీకొని ఇద్దరు పిల్లల దుర్మరణం

**● పర్వదినాన మెదక్‌లో తీవ్రవిషాదం**

**మెదక్ అర్బన్, నవంబరు 13, ప్రభాతవార్త:** దీపావళి పండుగ పూట రోడ్డు ప్రమాదం ఓ కుటుంబంలో తీవ్ర విషాదం నింపిన సంఘటన ఆదివారం మెదక్ పట్టణం కోలిగడ్డ వద్ద జరిగింది. స్కూటీ, టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు పిల్లల తలలపై నుండి టిప్పర్ చక్రాలు వెళ్లడంతో నుజ్జు నుజ్జు అయ్యాయి.

టేక్మాల్ మండలం తంప్లూర్‌కు చెందిన హోంగార్డు శ్రీనివాస్ గతంలో మెదక్ డీఎస్పీ వద్ద పని చేసేవాడు. అతన గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన భార్య అన్నపూర్ణ సర్వ శిక్షా అభియాన్‌లో పనిచేస్తూ మెదక్‌లోను ఉంటుంది. తన 14 ఏళ్ల లోపు ప్రణయ్, ప్రణీత్‌లు ఇద్దరు కుమారులతో కలిసి ఆదివారం స్కూటీపై మార్కెట్ వైపు నుంచి వస్తుండగా వెనక నుంచి వచ్చిన టిప్పర్ ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. స్కూటీపై వెనక కూర్చున్న ఇద్దరు కుమారులు రోడ్డుపై పడడంతో వారి తలలపై నుండి టిప్పర్ చక్రాలు వెళ్లాయి. దీంతో ఇద్దరు పిల్లల తలలు నుజ్జు నుజ్జు కావడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. స్కూటీ నడుపుతున్న అన్నపూర్ణ రోడ్డు ప్రక్కన పడిపోవడంతో ప్రాణాలతో బయటపడింది. కానీ కళ్ల ముందే ఇద్దరు కుమారులు మాంసపు ముద్దలుగా పడి ఉన్న మృతదేహాలను చూసి ఆ తల్లి బోరున విలపించింది. ఇద్దరు పిల్లల మృతి చూసిన ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు. ఇద్దరి మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన అన్నపూర్ణ సంగారెడ్డిలోని ప్రైవేటు ఆసుపత్రిలో పొందుతుంది. ఇద్దరు పిల్లల దహన సంస్కారాలను సోమవారం మెదక్ పట్టణంలోని నిర్వహించారు.

# విప్లవద్రోహి చంద్రన్నను నమ్మొద్దు

## సిపిఐ మావోయిస్టు జెడబ్ల్యుఎంపి కార్యదర్శి వెంకటేశ్

**హుస్నాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లా ముతానతరం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన 2023లో పార్టీనుండి లొంగిపోయే క్రమంలో పార్టీ నిధులను కాజేసి వెళ్ళాడని బందారపు మల్లన్న అలియాస్ చంద్రన్నను విప్లవ ప్రలు అమరవీరుల కుటుంబాలు నమ్మిపోసవద్దని సిపిఐ మావోయిస్టు పార్టీ జెఎండబ్ల్యుపి కార్యదర్శి వెంటేశ్ విజ్ఞప్తి చేశారు.1986ప్రాంతంలో మంథని ఏరియాలో దళసభ్యునిగా పనిచేసి దళకమాండర్‌గా జిల్లా కమిటీ సభ్యునిగా పనిచేస్తున్న కాలంలో పార్టీ అవరాల నిమితనతం గడ్చిరోలి జిల్లాకు బదిలీ చేయగా ఈ పరిస్థితిలో ఎదుగుదిగుడులను తట్టుకోలేక పెరుగుతున్న నిర్బంధాలను తట్టుకోలేక ప్రాణభయంతో లొంగిపోయాడని అపుడు పార్టీకి చెందిన నిధులను తీసుకువెళ్ళాడని వెంకటేశ్ ఆరోపిస్తూ అతనిని విప్లవ కుటుంబాలు నమ్మవద్దని వెంకటేశ్ సూచించారు.

# ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీని బదలీ చేయాలి

## కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీని బదలీ చేయాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా ఎస్పీ అధికార బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్‌ను తక్షణమే ఎన్నికల విధుల నుంచి తప్పించాలని ప్రవీణ్ కుమార్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. కాగజ్‌నగర్ పట్టణంలో బీఆర్ఎస్, బీఎస్పీ శ్రేణుల మధ్య పరస్పర ఘర్షణలో పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. కోనేరు కోనప్ప బెదిరింపులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు కోసం పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా చేసే దుస్థితి ఏర్పడిందన్నారు.

# దీపావళి పర్వదినాన టపాసుల ప్రమాదాలు

## గాయాలతో ఏడుగురి చూపు ప్రశ్నార్థకం

### అజాగ్రత్తలే ప్రమాదాలకు కారణం : వైద్యులు

**హైదరాబాద్ (నార్సింగి), నవంబరు 13, ప్రభాతవార్త :** దివ్వెల పండగ దీపావళి రోజున కొందరు అజాగ్రత్తగా బాణాసంచను కాల్చి కళ్లకు గాయాలు చేసుకున్నారు. మరికొందరు తమ ప్రమేయం ఏమీ లేకున్నా ఇతరులు కాల్చిన బాణాసంచా శకటాలు వచ్చి కళ్లకు తగులడంతో చూపును కోల్పోయే ప్రమాదంలో పడ్డారు. ఇంటిల్లిపాది అందరూ కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాల్సిన ఈ పర్వదినం వేడుకలు సరైన జాగ్రత్తలు పాటించని కారణంగా కొందరి కంటిచూపును ప్రశ్నార్థకంగా మార్చింది. బాణాసంచాను కాల్చే సమయంలో పేలని వాటిని మళ్లీ పేల్చేందుకు ప్రయత్నించవద్దని, కాళ్లకు చెప్పులు, కళ్లకు అద్దాలు పెట్టుకొని కాల్చాలని అనేకమార్లు దిన పత్రికలు, ప్రసార సాధనాలలో కంటి వైద్య నిపుణుల సలహాలు, సూచనలు ప్రసారం చేసినా ఫలితం ఆశించిన రీతిలో లేకపోయింది. ముఖ్యంగా చిన్న పిల్లలు బాణాసంచాను కాలుస్తుండగా ఖచ్చితంగా పెద్దలు దగ్గరగా ఉండాలని చేసిన సూచనలను చాలా మంది పట్టించుకోకపోవడం వలన ఈ సారి దీపావళి పర్వదినం నాడు కూడా చాలా మంది బాణాసంచాను పేలుస్తూ కళ్లకు గాయాలు చేసుకున్నారు. ఆది,సోమ రెండు వారాల్లో బాణాసంచ పేల్చడం వలన కళ్లకు గాయాలై మొత్తం 67.మంది బాధితులు మెహిదీపట్నంలోని సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.రాజలింగం వివరించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో అత్యవసరంగా శస్త్ర చికిత్సలు నిర్వహించి, మా పరిశీలనలోనే ఉంచుకున్నామని తెలిపారు. మరో ఐదుగురికి అత్యవసర వైద్యం అందించి ఇళ్ల



బాణాసంచా పేలుస్తూ కళ్లకు గాయాలు చేసుకున్న వారు

పంపామన్నారు. మిగిలిన 60.మంది ఔట్ పేషంట్లని పేర్కొన్నారు. చాలా మందికి కళ్లవద్ద ఉన్న మృదువైన చర్మం పూర్తిగా కాలిపోవడంతో కళ్లు మూసుకునేందుకు సైతం అవస్థలు పడుతున్నారని, కొందరి కళ్ల నుంచి రక్తం, కన్నీళ్లు కారుతున్నాయన్నారు. అందరికి అత్యున్నతమైన వైద్యంను అందిస్తున్నామని, సాధ్యమైనంత వరకు అందరికి చూపును తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం వివరించారు.

**బాణాసంచా బాధితులు**

బాణాసంచాను పేలుస్తూ కళ్లకు గాయాలు చేసుకున్న వారందరికి సరోజిని ఆసుపత్రిలో కంటి వైద్య నిపుణులు అత్యవసర చికిత్సలు అందజేస్తున్నారు. వీరిలో బాచుపల్లికి చెందిన యం.కృష్ణ(5), సిద్దపేటకు చెందిన రిగ్విద్(11)లు అత్యవసర వైద్యం పొందుతూ ఆసుపత్రిలోనే వైద్యుల పరిశీలనలో ఉన్నారు. శివశంకర్, నాగ్‌నాథ్, జోసెఫ్, సమీర్, సుమన్, రాహిల్, వైష్ణవిలు సోమవారం సాయంత్రం డిశ్చార్జి అయ్యారు. తమ బిడ్డలను జాగ్రత్తగా చూసుకోవడంలో వారు చూపిన నిర్లక్ష్యం చిన్నారుల కంటి చూపుకే ప్రమాదం తీసుకువచ్చిందని డాక్టర్లు అభిప్రాయపడ్డారు. అందరికి చూపు వచ్చేలా చికిత్సలు చేస్తామని సరోజినిదేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం వివరించారు.

**ఖానాపూర్‌లో కాలిపోయిన బాణాసంచా దుకాణం**

గండిపేట మండలం ఖానాపూర్ గ్రామంలో అర్ధరాత్రి సమయంలో ప్రమాదవశాత్తు ఓ బాణాసంచా దుకాణం కాలి బూడిదయ్యింది. అందులో ఉంచిన ఓ సిలిండర్ పేలి, గదిపై ఏర్పాటు చేసిన రేకులన్నీ పగిలిపోయాయి. మూడంతస్థుల వరకు మంటలు ఎగిసి పడడంతో పక్కనే ఉన్న ఇళ్లు పొగతో నల్లగా మారిపోయింది. ఇనుప రేయిలింగ్ మొత్తం కరిగి వంగిపోయింది. బాణాసంచా దుకాణంలోని పటాకులన్నీ భారీ శబ్దంతో పేలుతుండడం, పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడుతుండడంతో స్థానిక ప్రజలు పరుగులు తీశారు. ఏమి జరుగుతుందో తెలియక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఇళ్ల నుంచి పారిపోయారు. ఫైర్ ఇంజన్లు వచ్చి మూడు గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేశాయి. మాజీ సర్పంచ్‌లు తలారి మల్లేష్ ముదిరాజ్, రామేశ్వరం నర్సిహ్మాలు ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకొని సంబంధిత అధికారులకు సమాచారం అందించి, పరిస్థితిని చక్కదిద్దారు.

# కార్తీకమాస విశిష్టత



**హైందవ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార్యవ్యవహారాలు, కాలమానాన్ని బట్టి చూసినట్లయితే తెలుగువారికి సంబంధించిన, చాలా విశిష్టమయిన మాసం కార్తీకమాసము. వరుసగా చూసినట్లయితే కార్తీకమాసము 8వది. ఈ మాసమ్‌లో చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలిసి ఉండటంవలన మాసానికి కార్తీకమాసమని పేరు వచ్చింది.**

పరమేశ్వరుడికి మాఘమాసం (మహా శివరాత్రి రోజులు, అమ్మవారికి ఆశ్వీయాజ మాసం (శరన్న వరాత్రిరోజులు), విష్ణుమూర్తికి ధనుర్మాసం (మార్గ శిరం) రోజులు ఎంతో ప్రాధాన్యమయినవి ఆయా దేవతలకు ప్రతీకరమయినవి. కానీ కార్తీక మాసము మాత్రం ముగ్గురికి సంబంధించి గొప్పదేనని చెప్పుకో వచ్చు. కార్తీక మాసంలో హరిహరాదులను ఎంతో యిష్టంగా ఆరాధించవచ్చు. అమ్మవారిని (లక్ష్మీదేవిని) నిత్యం పూజించవచ్చు. ఈ కార్తీకమాసమ్ ఆధ్యాత్మి కపరంగా, ఆరోగ్యపరంగా ఎంతో శ్రేష్టమయినవి. కార్తీకమాసమ్‌లోని ముప్పదిరోజులు కూడా ఎన్నో పండగలు పర్వదినాలుగా చేసుకోవచ్చును. కార్తీక మాసమ్ గురించి 'ధర్మసింధు' గ్రంథంలో ఎంతో వివరంగా చెప్పబడింది. దీపావళి పండుగ వెళ్లిపోతూనే దీపాలకాంతుల్ని వెదజల్లే కార్తీకమాసమ్ ఆరవంభమవుతుంది. కార్తీకమాసము నదీస్నానాలు, దానాలు, జపాలు ఎన్నో గొప్ప ఫలితాన్నిస్తాయి. పన్నెండు మాసాల్లో ఏ మాసానికి కూడా దీపం అనే పేరు లేదు. కానీ కార్తీకమాసానికి అంతట ప్రాధాన్యత ఇవ్వబడింది. పరమేశ్వరుడికి ప్రీతికరమయిన సోమవారం. కార్తీక దీపం స్వరూపమయినది. అగ్ని తత్వానికి ఆరాధ్యమయినది. ఉభయ సంధ్యల్లో కార్తీకమాసమ్‌లో దీపం ప్రధాన మయినది అగ్నిని ఆరాధించినట్లయితే నిత్యం, యజ్ఞాలు, హోమలు చేసినంత పుణ్యఫలితం చేకూరుతుంది. కార్తీక మాసమ్‌లో సూర్యోదయానికి ముందు పెట్టిన దీపం విష్ణుమూర్తికి చెందుతుంది. అదేవిధంగా సూర్యోదయానికి తరువాత పెట్టినదీపం పరమశివునికి చెందుతుంది. కార్తీకమాసంలో విష్ణువుకు ఉన్నటువంటి నామమ్ కార్తీకదామోదరుడు. కార్తీకమసంలో దీపాలు నువ్వులనూనెతోనే పెట్టాలి.. కార్తీకమాసంలో కార్తీక పౌర్ణమితోపాటు, బలిపాడ్యమి, యమవిదియ, ఏకాదశి, క్షీరాభిద్వాదశి, భగినీ తృతీయ, నాగుల చవితి, చివరి రోజుయినటువంటి పోలి అమావాస్య (స్వర్గారోహనం) స్వర్గ ప్రయాణం, కార్తీక దీపోత్సవం ఇలాంటి పర్వదినాలు ఎన్నో ఉన్నాయి. ఏదేమయినా హరిహరాదులకు ఎంతో ప్రీతికరమయిన మాసమ్ కార్తీకమాసం. నెలరోజులపాటు ప్రతి ఇళ్లు ఒక దేవాలయంగానే కన్పిస్తుంది. కార్తీకమాసంలో ఎక్కువగా పరమశివుణ్ణే ఆరాధిస్తాము. కార్తీకమాసమ్‌లో ఉల్లి, వెల్లుల్లి, మధ్యం మాంసం తీసుకోరాదు. ఇంతేకాకుండా కార్తీకమాసం ఆరంభం అయ్యిందంటే హరిహరాదుల



తనయుడు శ్రీ శబరిమల ధర్మశాస్తా హరిహరపుత్రుడు అయ్యప్ప స్వామి మాలలు వేసుకునే భక్తులు ఎక్కడ చూసినా నీలి/నలుపు వస్త్రధారణతో దర్శమిస్తారు. కార్తీకమాసంలో భజనలు, కీర్తనంతో ఊరంతా మారు మ్రోగి పోతుంది. చన్నీటిస్నానాలు ఎకభుక్తమ్, భూతలశయనం, ప్రతి ఒక్కరిలోనూ అయ్యప్పనే చూడడం ఇవాన్నీ అయ్యప్ప దీక్షలో ముఖ్యభాగాలుగానే చెప్పుకోవాలి. భక్తితోపాటు ఆరోగ్యం కూడా బాగుంటుంది. కార్తీకమాసం తులసి పూజ ఎంతో ప్రాధాన్యమయినది. కార్తీకమాసమ్‌లో వెలిగించే దీపాలను 'కార్తీక దీపాలు' అంటారు. కార్తీక మాసంలో ఆచరించే విధానాలు ఆరు రకాలుగా ఉంటాయి. కేవలం ఒక్క సోమవారంకానీ, ఆరోగ్యం సహకరించే వారయితే మాసాంతం వరకుగానీ పూర్తిగా ఉపవాసం ఉంటూ తులసి తీర్థం పుచ్చుకుంటూ, కేవలం ఒక్క సోమవారం మాత్రమే ఆచరించేవారు తెల్లవారి భోజనం చేయవచ్చును ఉదయాన్నే ఆహారాన్ని తీసుకొని రాత్రి ఉపవాసం ఉండవచ్చు. దీనినే ఏకభుక్తమ్ అంటారు.

ప్రొద్దంతా ఉపవాసం ఉండి, (పదోష కాలలో) శివార్చ చేసి భోజనం చేయవచ్చు. దాన్నే 'నక్త వ్రతమ్' అని అంటారు.

ఉదయమంతా ఏదీ తీసుకో కుండా ఉపవాసమ్ ఉండి సాయంత్రం పూట ఎవం˘యినా ఆయాచితంగా పెట్టిన ఆహారాన్ని స్వీకరించ వచ్చును.

ఇన్ని విధాలుగా చేయలేనివారు సూర్యోద యానికి ముందే స్నానాదులు ముగుంచుకుని శివున్ని స్మరించు కున్నట్ల యితే సరిపోతుంది. ఇలా కూడా చేయలేని వారు కనీసం నువ్వులను దానం చేసినా కూడా కార్తీక మాస నియమాలను ఆచరిస్తూ, ముప్పది రోజులు వ్రతం చేసినట్లే అవుతుంది.

నదీస్నానాలతో దీపాలతో, పూజలతో, జనాలు, తపాలతో సాగి పోయేదే కార్తీక మాసం. కార్తీక మాసంలో దీపాలు పెట్టినట్లయితే సంవత్సరమంతా దీపాలు పెట్టిన ఫలితం దక్కుతుంది. ❑

# చలిలో కాస్త జాగ్రత్త



**చలికాలం మొదలైపోయింది. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే చిన్నా పెద్దా, అందరూ జబ్బు పడే ప్రమాదముంది. కాబట్టి పోషకాహారం. మెరుగైన జీవనశైలి పద్ధతులు పాటించాల్సిందే. ఇమ్యూనిటీనీ పెంచుకోవాల్సిందే. అందుకు ఏం చేయాలంటే.**

**వెచ్చగా..** ఈ కాలంలో శరీరం ఎప్పుడూ వెచ్చగా ఉండేలా చూసుకో వాలి. అందుకోసం శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు వేసుకో వాలి. ఇలా చేస్తే జలుబు, దగ్గు జ్వరం లాంటి వాటిని దూరం పెట్టొచ్చు.

**సూర్యరశ్మి తాకేలా..** రోజూ ఉదయం కనీసం 20-30 నిమిషాలు ఎండలో కూర్చోవాలి. ఇలా చేస్తే శరీరం వెచ్చగా ఉండటంతోపాటు కావాల్సిన విటమిన్-డి కూడా అందుతుంది.

**ఒమేగా-3 ఫ్యాటీ అమ్లాలున్న ఆహారం :** చలికాలంలో జలుబు, దగ్గు, కీళ్ల నొప్పులు ఎక్కువగా బాధిస్తాయి. వీటిని ఎదుర్కోవాలంటే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలున్న ఆహారాన్ని రోజూ తీసుకోవాలి. వీటిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటివల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. కాబట్టి రోజూ ఎండు ఫలాలు, ఆవిసె గింజలు, పొద్దు తిరుగుడు గింజలు, చేపలను తింటే సరి.

**పండ్లు, కూరగాయలు :..** ఈ కాలంలో వీటిని ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారు. వీటిలో పోషకాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు, విటమిన్ ఎ,బి, సిలు మెండు, పీచు, క్యాల్షియం కూడా అధికమే. పండ్లు, తాజా కూరగాయలను ఎక్కువగా తీసుకోవడం వల్ల జీవ క్రియలు సాఫీగా సాగడమే కాకుండా రోగనిరోధక శక్తి పెరుగుతుంది కూడా.

**నీళ్లు ఎక్కువగా..** ఈ కాలంలో చాలామంది నీళ్లను తక్కువగా తాగుతారు. ఇలా చేయడం వల్ల రోగనిరోధక శక్తి, జీర్ణవ్యవస్థ బలహీనమవుతాయి. ఇవి ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపిస్తాయి. అలాగే చర్మం, జట్టుపై కూడా, అలా జరగకుండా ఉండాలంటే సమృద్ధిగా నీళ్లు తాగాల్సిందే. వీలైతే గోరు వెచ్చని నీళ్లు తాగడం మరీ మంచిది. ఇవి శరీరంలోని మలినాలను బయటకు పంపుతాయి. ఈ సమయంలో వేడి వేడి సూపులు, హెర్బల్ టీలు తాగితే శరీరానికి కావాల్సిన నీరు అందుతుంది. ❑

# కండిషనర్ రాస్తున్నారా !

**ఎన్ని రకాల ఉత్పత్తులు వాడుతున్నా జుట్టు రాలుతుంటే ఈ సహజ కండిషనింగ్ ప్యాక్‌లు వాడి చూడండి. ఫలితం ఉంటుంది.**

- రెండు గుడ్ల తెల్లసొనలో చెంచా చొప్పున ఆలివ్‌నూనె. వెనిగర్, తేనె వేసి బాగా కలపాలి. ఆపై దీన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకూ పట్టించాలి. ఆపై హెయిర్‌క్యాప్ పెట్టి, పది నిమిషాల తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి.
- కప్పు అరటిపండు గుజ్జులో కొద్దిగా పాలు, చెంచా చొప్పున తేనె. ఆలివ్‌నూనె.. గుడ్డు కలిపి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు ప్యాక్ వేస్తే మంచి కండిషనర్‌లా పనిచేస్తుంది. వెంట్రుకలు రాలే సమస్య తగ్గుతుంది.
- చెంచా కొబ్బరినూనెలో చెంచా చొప్పున తేనె, నిమ్మరసం, గులాబీనీరు, పెరుగు వేసి బాగా కలపాలి. తలస్నానం చేశాక ఈ మిశ్రమాన్ని జుట్టుకు రాసి రెండు నిమిషాల ఆగి మరోసారి చన్నీళ్లతో శుభ్రం చేస్తే చాలు. ❑



# దగ్గు తగ్గకపోతే..



జలుబుతోనో జ్వరంతోనే దగ్గు వస్తే ఓ వారానికో పదిరోజులకో తగ్గుతుంది. అలా కాకుండా కొన్ని వారాలూ నెలల తరబడి ఉంటుంటే అది దీర్ఘకాలిక వ్యాధిగా మారిందని గుర్తించాలి. దాన్ని తగ్గించుకునేందుకు ఎన్ని మందులు వాడినా కొన్ని సందర్భాల్లో ఎలాంటి ఫలితం కనిపించదు. అలాంటప్పుడు బి12 పరీక్ష చేయించుకుంటే మేలు అంటున్నారు వైద్య నిపుణులు. దగ్గు తగ్గకపోవడానికి బి12 లోపం కూడా ఒక కారణమే అని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది లోపించడం వల్ల దగ్గుతోపాటు చర్మం పాలిపోవడం, డిప్రెషన్, తరచూ తలనొప్పి, కండరాలు పట్టేయడం.. వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. కాబట్టి ఈ బి12 విటమిన్ లోపించిందీ అనుకుంటే అది ఎక్కువగా ఉండే చేపలు, చికెన్, గుడ్లు, పాల ఉత్పత్తుల్ని ఆహారంలో భాగంగా తీసుకోవడంతోపాటు సప్లిమెంట్లు వాడితే ఫలితం ఉంటుంది. ❑

# ఇవి తింటే.. బరువు తగ్గొచ్చు

**శరీరంలో క్యాలరీలు పెరగాలంటే ప్రత్యేకంగా ఆహారం తీసుకుంటాం. కొన్ని రకాల ఆహారంతో క్యాలరీలు తగ్గుతాయంటున్నా నిపుణులు. ఈ నెగెటివ్ క్యాలరీ ఫుడ్..**



**రెండు రకాలు..** క్యాలరీలు రెండు రకాలు. ఆహారం ద్వారా పెరిగే క్యాలరీల్లో మొదటి రకంలో పోషక గుణాలు తక్కువగా ఉండి బరువును మాత్రమే పెంచడానికి సహకరి స్తాయి. రెండో రకంలో పీచు, నీరు అత్యధికంగా ఉం టాయి. ఇవి జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి అవసరం. శరీరానికి వచ్చే క్యాలరీల కన్నా జీర్ణమవడానికి ఎక్కువ ఖర్చు అవుతాయి. ఈ నెగెటివ్ క్యాలరీ ఫుడ్ మాత్రమే బరువు సమస్యను దూరంగా ఉంచుతుంది.

**ఆకుకూరలో..** సెలరీ ఆకు కూరలో పీచు ఎక్కువ. ఎ,సి విటమిన్లు, ఫోలేట్ పుష్కలం. జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి ఖర్చు అవుతుంది. తద్వారా శరీరం అతితక్కువ క్యాలరీలు పొందు తుంది. అలాగే బ్లూ, స్ట్రా, రాస్‌బెర్రీస్‌ను అరకప్పు తీసుకుంటే వీటిలోని తక్కువస్థాయి గ్లైసెమిక్ ఇండెక్స్ (జిఐ), ప్రొటీన్లు క్యాలరీలను పెంచవు. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కారకాలను దరిచేరనివ్వవు.

**కాయగూరలు..** పీచు, పొటాషియం, సి విటమిన్, లైకోపిన్ యాంటీ ఆక్సిడెంట్లు ఉండే టొమాటోతో బరువు తగ్గొచ్చు. క్యారట్‌లో పీచు అధికం, తక్కువ తీసుకున్నా కడుపు నిండినట్టుంది. ఎక్కువ ఆకలి వేయదు. బ్రకలీలోని క్యాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్ కె.ఐరన్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచు తాయి. ఐరన్, ఫోలిక్ యాసిడ్ రక్తహీనత రాకుండా కాపాడ తాయి. మొదడును చురుకుగా ఉంచు తాయి. ముఖ్యంగా బరువు సమస్యను దూరం చేస్తుంది. కీరదోసలో నీటిశాతంతోపాటు విటమిన్లు, ఖనిజాలు, పీచు ఎక్కువ. ఇది జీర్ణమవడానికి అధిక శక్తి అవసరం.

**పండ్లు :** పెచ్చకాయలో నీటిశాతం ఎక్కువ ఎ, బి6, సి విటమిన్లు లైకోపిన్ ఉండా వ్యాధి నిరోదక శక్తిని పెంచుతాయి. హృద్రోగాలను దరి చేరనివ్వదు. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ❑

# మీకూ ఇలాంటి అపోహాలున్నాయా?



నాజూగ్గా ఉండాలనుకునే వారు వివిధ రకాల ఆహార నియమాలను పాటిస్తుంటారు. తక్కువగా తినడమో లేక పూర్తిగా నోరు కట్టేసుకోవడమో చేస్తుంటారు. మరికొందరు ఫ్యాట్, డైటింగ్ అంటూ శరీరానికి అవసరమైన ఆహార పదార్థాలను కూడా పూర్తిగా దూరం పెడుతుంటారు. ఫలితంగా అనవసరంగా అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటుంటారు. వివిధ ఆహార పదార్థాలను కూడా పూర్తిగా దూరం పెడుతుంటారు. ఫలితంగా అనవసరంగా అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటుంటారు. వివిధ ఆహార పదార్థాలపై ఉన్న అపోహాలే దీనికి ప్రధాన కారణం.

**శరీరానికి కొవ్వులు కూడా కావాలి!**



కొవ్వు పదార్థాలనగానే ఆమడదూరం పోతుంటారు చాలామంది. వాటిని తింటే ఎక్కడ లావైపోతామోనని వాళ్ల భయం. కానీ శరీరానికి కొవ్వులు కూడా చాలా అవసరమంటున్నారు పోషకాహార నిపుణులు. ఈ క్రమంలో శరీరానికి అవసరమైన కొన్ని ఆహార పదార్థాలు, వాటిపై ఉండే కొన్ని అపోహాలు.. వాస్తవాలు గురించి తెలుసుకుందాం.




**అపోహ:** గుడ్డులోని పచ్చసొన ఆరోగ్యానికి హానికరం...

**వాస్తవం :** గుడ్డు పచ్చ సొనలో మిటమిన్లు ఎ,డి,ఇ,కె, బి 12తో పాటు ఫోలేట్, ఐరన్ రిబోఫ్లేవిన్ తదితర ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఒక పెద్ద గుడ్డులో సుమారు 185 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ ఉంటుంది. ఇవన్నీ పచ్చ సొనలోనే ఉంటాయి. అయితే బ్లడ్ కొలెస్ట్రాల్‌కు ఈ డైటరీ కొవ్వులు ఏ మాత్రం ప్రధాన కారణం కాదు.

**అపోహ:** పాలు, పాల సంబంధిత పదార్థాలు తింటే ఇన్‌ఫ్లమేషన్ సమస్యలు కలుగుతాయి.

**వాస్తవం :** పాలల్లో క్యాల్షియం, విటమిన్-డి, వివిధ రకాల కొవ్వులు, ప్రొటీన్లు, ఇతర సమ్మేళనాలు ఉంటాయి. అయితే ఈ పోషకాల నిష్పత్తి ఒక్కో ఆహార పదార్థాంలో ఒక్కోలా ఉంటుంది. ఆ మేరకు అవసరాన్ని బట్టి పాలు, పాల పదార్థాలను తీసుకుంటే శరీరానికి ప్రయోజనమే తప్ప.. హానికరం కావు.



**అపోహ:** అరెంజ్ జ్యూస్‌లో చక్కెర ఎక్కువగా ఉంటుంది...

**వాస్తవం :** ఇంట్లో తయారు చేసుకునే ఆరెంజ్ జ్యూస్‌లో మనం కలిపే చక్కెర తప్ప.. ఇతర పండ్ల మాదిరగనే షుగర్ లెవెల్స్ ఉంటాయి. అందుకే తాజా పండును పిండి తీసిన రసం పంచదార లేకుండా తాగితే మంచిది. ఒక బయటి స్టోర్లు, ఫ్రూట్ జ్యూస్ సెంటర్లలో రుచి కోసం చక్కెరతో పాటు ఇతర పదార్థాలను ఎక్కువగా కలుపుతుంటారు. అందుకే వాటికి దూరంగా ఉండడం మంచిది.

**అపోహ:** కొవ్వులు శరీర బరువును పెంచుతాయి..

**వాస్తవం :** శరీరానికి అన్ని రకాల కొవ్వు పదార్థాలు హానికరమైనవి కావు. చెడు కొవ్వు పదార్థాలు, ఎక్కువకొవ్వు పదార్థాలను తినడం వల్ల లావయ్యే అవకాశం ఉంది. కొవ్వుల గురించి విభిధ రకాల అభిప్రయాలున్నా.. పోషకాల పరంగా అవి శరీరానికి చాలా అవసరం. అయితే సరైన పరిమాణంలో, శరీరానికి మేలు చేసే కొవ్వు పదార్థాలను మాత్రమే తీసుకోవాలి.

**అపోహ:** కార్బోహైడ్రేట్లు తీసుకుంటే లావవుతారు..

**వాస్తవం :** కార్బోహైడ్రేట్లు లేదా పిండి పదార్థాలు శరీర బరువును పెంచవు. మనం తీసుకునే ఆహారంలో క్యాలరీలు మోతాదుకు మించి ఉన్నప్పుడే బరువు పెరుగుతారు. అంతే తప్ప కార్బోహైడ్రేట్లు అధిక బరువుకు కారణం కావు. ❑

# ఇలా సర్దితే సౌకర్యమే !

మనం ఎక్కువ సమయం గడిపే వంటగది ఏ మాత్రం అసౌకర్యంగా ఉన్నా.. దాని ప్రభావం ఇతర పనులపైనా పడుతుంది. మానసికంగానూ ఒత్తిడికి గురి చేస్తుంది. గది ఎంత చిన్నగా ఉన్నా.. చిన్న చిన్న చిట్కాలతో సౌకర్యవంతంగా తీర్చిదిద్దుకోవచ్చు.

- పదార్థాలన్నీ కనిపించేటట్లు పెట్టుకుంటే.. వంట చేసేటప్పుడు హడావిడి తగ్గుతుంది. అందుకోసం పదార్థాలను పారదర్శకంగా ఉండే సీసాల్లో పోసి స్టిక్కర్ వేస్తే సరి. అలానే నిత్యం అవసరమయ్యే ఉప్పు, కారం, పసుపూ, తాలింపు గింజలు వంటి వాటిని చిన్న చిన్న బాటిళ్లలో వేసుకుని ఓ ట్రేలో పెట్టుకోండి. పచ్చళ్లు ఓ దాంట్లో, కాఫీ,టీ పొడి.. పంచదారల్ని మరో దాంట్లోపెడితే సరి. వంట చేసేటప్పుడు అవసరమైనది మాత్రం దగ్గర పెట్టుకుంటే సౌకర్యంగా ఉంటుంది. స్థలమూ సర్దుబాటు అవుతుంది.
- అల్మారాలను సర్దేటప్పుడు వాటి అడుగున సాధారణంగా వార్తాపత్రికలను వేస్తుంటాం. ఇవి కొన్ని రోజులకే పాతబడిపోతాయి. తరచూ మార్చాలంటే తీరిక దొరకదు అలాని వదిలేస్తే. చూడ్డానికీ బాగోదు. ఈ సారి వాటికి బదులుగా చార్ట్‌పేపర్లను వాడి చూడండి. ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి. అలానే. ప్రత్యేకంగా వస్తోన్న డిజైనర్ షెల్ఫ్ షీట్స్‌నీ ఎంచుకోవచ్చు. వీటి వెనుక ఉన్న కాగితం తీసేస్తే నేరుగా అరలో అతికించేయొచ్చు. జిడ్డూ, నీళ్లూ వంటిపడ్డా. సులువుగా తుడిచేయొచ్చు.
- సరకులు తెచ్చాక కొన్నింటిని సీసాల్లో, డబ్బాల్లో పోస్తాం. మరికొన్ని మాత్రం అవసరమైనపప్పుడు చింపి అలానే పెట్టేస్తుంటాం. ఇలా తెరిచిన ప్యాకెట్లు చాలానే ఉంటాయి. ఇవి వంట గదిని చిందరవందరగా కనిపించేలా చేస్తాయి. తర్వాత ఆయా పదార్థాలూ పెద్దగా ఉపయోగపడవు. ఇలాంటి వాటిని పెట్టేందుకు ఓ పెద్ద ప్లాస్టిక్ డబ్బాని ఎంచుకోండి. ఓ సీలర్ కూడా కొనుక్కుంటే ప్యాకెట్లను సీల్‌చేసి అందులో భద్రపరిచేయొచ్చు. అవసరమున్నప్పుడు వాడుకోవచ్చు. ❑



# అందమైన 'లేయర్ జ్యుయెలరీ'



నగల్లో సరికొత్త ట్రెండ్లు నిరంతరం పుడుతూనే ఉంటాయి. వాటి ఆదరణ కూడా అలాగే సాగుతూ ఉంటుంది. అలా చెప్పుకోదగిన జ్యువెలరీ ట్రెండ్.. 'లేయర్ జ్యువెలరీ'! ఈ తరహా స్టయిల్‌లో నెక్లెస్‌లు, మొదలుకుని ఉంగరాల వరకూ ఉన్నాయి.

**లేయర్ నెక్లెస్ :** వేర్వేరు పొడవులతో ఉన్న గొలుసు లను ఒకదాని కింద ఒకటిగా అమర్చి తయారుచేసే ఈ రకం నెక్లెస్ మెడలో నిండుగా కనిపిస్తుంది. సన్నటి చెయిన్లే అయినా ఐదు లేదా ఆరు ఉండటం వల్ల భారీ లుక్ కూడా వస్తుంది. నాలుగు వరసలను కలుపుతూ ఓ వైపు పెద్ద పెండెంట్ ఉన్నవి సరికొత్త ఫ్యాషన్. వేడుకల్లో ఈ రకం నగపట్టు చీరలు, ఫ్యాన్సీ చీరలు రెండింటికీ నప్పుతుంది.

**లేయర్ బ్యాంగిల్స్:** ఇది కూడా కొత్త ట్రెండే ! పెద్ద సైజు మొదలుకుని చిన్న సైజు వరకూ మోచేతి దిగువ నుంచి ముంజేతి వరకూ ధరిస్తే. దాన్నే లేయర్ బ్యాంగిల్ స్టయిల్ అంటారు. ఇందుకోసం పెద్దవి కాకుండా మధ్యస్తంగా ఉండే గాజులు ఎంచుకోవాలి. అన్ని గాజులూ ఒకే రకంగా ఉండాలి. రాళ్లు పొదిగి నవైతే అన్నీ అవే ఉండాలి. సాదా గాజు లైనా అన్నీ అవే గాజులుండాలి. లేయర్ బ్యాంగిల్స్ టీనేజీ అమ్మాయిలకు చక్కగా నప్పుతాయి.



**లేయర్ బ్రేస్‌లెట్స్:** గాజులువేసుకోవటానికి ఇష్టపడని వాళ్ల కోసమే ఈ స్టయిల్. ఫ్యాన్సీ డ్రెస్సులను ఇష్టంగా ధరించే అమ్మాయిలకు లేయర్ బ్రేస్‌లెట్లు బాగా సూటవు తాయి. ఒకే చేతికి వేసుకునే ఈ బ్రేస్‌లెట్లు మోకాళ్ల వరకూ ఉండే స్కర్ట్‌లు, మినీలు వేసుకునే వాళ్లకు సూటవుతాయి.

**లేయర్ రింగ్స్ :** వేలి ఉంగరాలు నాలుగైదు కలిపి పెట్టుకుంటే చేతికే అందమొస్తుంది. ఒకే ఒక భారీ ఉంగరం బదులు ఇలా సైజులవారీ గా ఉంగరాలు ధరించటం లేటెస్ట్ ఫ్యాషన్. ఆధునికం లేదా సాంప్రదాయం.. ఎలాంటి వస్త్రధారణకైనా ఈ రకం ఉంగరాల స్టయిల్ బాగుంటుంది. కొన్ని సాదా, మరికొన్ని రాళ్లు పొదిగినవి.. ఇలా ప్రయోగాలు చేసి నప్పిన ఉంగరాలను లేయర్లుగా ధరించాలి. ❑





# వన్డే వరల్డ్ కప్ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా కోహ్లీ

## భారత్ కెప్టెన్ రోహిత్ శర్మకు భారీ షాక్

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్ లెవెన్ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా భారత్ ప్లేయర్, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ వ్యవహరించనున్నారు. ఇదే సమయంలో ప్రస్తుత వన్డే ప్రపంచ కప్‌లో ఆడి తొమ్మిదింటిలో తొమ్మిది విజయాలు సాధించి భారత్‌ను సెమీస్‌కు చేర్చిన కెప్టెన్ రోహిత్ శర్మకు మాత్రం భారీ షాక్ ఇచ్చింది వరల్డ్ కప్ లెవెన్ (టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్-2023)కు సంబంధించిన డ్రీమ్ టీమ్, క్రికెట్ ఆస్ట్రేలియా. కోహ్లీని సారథిగా చేసిన క్రికెట్ ఆస్ట్రేలియా ఆ జట్టులో రోహిత్ శర్మకు కెప్టెన్‌గానే కాక కనీసం ఆటగాడిగా కూడా చోటు కల్పించకపోవడం గమనార్హం.

వన్డ్ వరల్డ్ కప్‌లో అత్యుత్తమంగా రాణించిన ప్లేయర్లను కలుపుకొని ఆస్ట్రేలియా ఉత్తమ జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు ఆస్ట్రేలియా ప్లేయర్లు కాకుండా భారత్ ప్లేయర్ కోహ్లీని కెప్టెన్‌గా చేర్చారు. 12 మంది సభ్యులతో కూడిన జట్టులో విరాట్ కోహ్లీ కాకుండా మరో ముగ్గురు భారత ఆటగాళ్లకు స్థానం కల్పించారు. విరాట్‌తో పాటు, రవీంద్ర జడేజా, జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ షమీలు ఆస్ట్రేలియా ఉత్తమ జట్టులో ఉన్నారు. అలాగే దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా నుండి ఒక్కొక్కరు, న్యూజిలాండ్ నుండి ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. ఈ జట్టుకు ఓపెనర్లుగా క్వింటన్ డికాక్, డేవిడ్ వార్నర్‌లను చేర్చారు. అలాగే మొదటి వరల్డ్ కప్‌లోనే చరిత్ర సృష్టించిన రచిన్ రవీంద్ర వన్ డౌన్ బ్యాటర్‌గా, మిడిల్ ఆర్డర్‌లో విరాట్ కోహ్లీ ఐడెన్ మార్క్రమ్ ఉన్నారు. 201 పరుగులతో ఆఫ్గానిస్థాన్ కలను తుడిచిపెట్టిన గ్లెన్ మాక్స్‌వెల్, బౌలింగ్ ఆల్ రౌండర్లు మార్కో జాన్సెన్, జడేజాలతో పాటు, జట్టు ఫినిషర్‌గా ఎంపికయ్యాడు.

# పాక్ బౌలింగ్ కోచ్ పదవికి మోర్నీ గుడ్ బై



**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్ టోర్నీలో లీగ్ దశతోనే సరిపెట్టుకున్న పాకిస్థాన్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ క్రికెట్ జట్టు బౌలింగ్ కోచ్ పదవికి మోర్నీ మోర్కెల్ రాజీనామా చేశాడు. ఈ విషయాన్ని స్వయంగా పాక్ క్రికెట్ బోర్డు (పిసిబి) సోమవారం ప్రకటించింది. మోర్కెల్ స్థానంలో ఎవరిని నియమిస్తారనే విషయంపై పాక్ క్రికెట్ బోర్డు ఎటువంటి ప్రకటన చేయలేదు. ఈ మాజీ దక్షిణాఫ్రికా పేసర్ ఈ ఏడాది జూన్‌లో ఆరు నెలల ఒప్పందంపై పాకిస్థాన్ జట్టులో చేరాడు. మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత పాక్ తన తొలి సిరీస్‌ను లంకపై ఆడింది. మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా పాక్ ఘోర ప్రదర్శన చేసింది. ఆసియా కప్‌లో ఫైనల్‌కు చేరడంలో విఫలమైన పాక్, వరల్డ్ కప్‌లో సెమీస్ చేరకుండానే నిష్క్రమించింది. దీంతో పాక్ జట్టు కోచ్ పదవికి గుడ్ బై చెప్పేశాడు. మోర్కెల్ అంతర్జాతీయ క్రికెట్‌లో దక్షిణాఫ్రికా తరపున 86 టెస్టులోలన 309 వికెట్లు, 117 వన్డేల్లో 188 వికెట్లు పడగొట్టాడు. 2006లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన ఈ స్పీడ్ స్టార్ 2018ల తన చివరి టెస్ట్ మ్యాచ్‌తో ఇంటర్నేషనల్ టీంకు బై చెప్పాడు.

# ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించిన జట్లు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో గ్రూప్ స్టేజ్ ముగియడంతో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీలో అడే జట్ల విషయంలో ఒక స్పష్టత వచ్చింది. భారత్ వేదికగా జరగుతున్న వన్డే వర్డ్ కప్ చివరి దశకు చేరుకుంది. అక్టోబరు 5వ తేదీన అహ్మదాబాద్ వేదికగా ప్రారంభమైన ఈ మెగా టోర్నీలో ఈ నెల 12వ తేదీ నాటికి గ్రూప్ వరల్డ్ కప్-2023 పాయింట్ల పట్టికలో టాప్ 8 జట్లు 2025లో పాకిస్తాన్ వేదికగా జరగాల్సి ఉన్న ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించనున్నాయి. ఈ విషయాన్ని ఇప్పటికే ఐసీసీ ప్రకటించింది. వన్డే వరల్డ్ కప్‌లో అడిన 10 జట్లలో భారత్, దక్షిణాఫ్రికా, అస్ట్రేలియా, న్యూజిలాండ్‌లు సెమీస్‌కు చేరాయి. వీటితో పాటు, పాయింట్ల పట్టికలో 5వ స్థానంలో ఉన్న పాకిస్తాన్, అఫ్గానిస్తాన్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్ కూడా అర్హత సాధించాయి. శ్రీలంక, నెదర్లాండ్స్‌ల ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించడంలో విఫలమయ్యాయి. కాగా 2025 సంవత్సరంలో జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీని వన్డే ఫార్మాట్‌లో అడిస్తారా లేక టీ 20కి మారుస్తారా అనేదానిపై ఇంకా క్లారిటీ లేదు. దీనిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి వివిధ దేశాల క్రికెట్ బోర్డులతో చర్చలు జరుపుతోంది. వన్డే ప్రపంచకప్‌కు భారత్‌లో వస్తున్న అదరణ చూసి ఛాంపియన్ ట్రోఫీని కూడా ఇదే ఫార్మాట్‌లో కొనసాగించాలని డిమాండ్లు వస్తున్నప్పటికీ బ్రాడ్‌కాస్టర్లు మాత్రం దీనిని పొట్టి ఫార్మాట్‌కు మార్చాలని అంతర్జాతీయ క్రికెట్ మండలిపై వత్తిడి తీసుకువస్తున్నట్లు తెలియవచ్చింది. ప్రపంచ కప్ టోర్నీ ముగిసిన తదుపరి దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# నాదే తప్పు

## విరాట్ కోహ్లీ విషయంలో శ్రీలంక కెప్టెన్ పశ్చాత్తాపం



**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో భారత్ ప్లేయర్ విరాట్ కోహ్లీ పట్ల తాను చేసిన వ్యాఖ్యలు అలా చేసి ఉండాల్సింది కాదని శ్రీలంక కెప్టెన్ కుశాల్ మెండిస్ పశ్చత్తాపం వ్యక్తం చేశారు. వరల్డ్ కప్‌లో కోహ్లీ విషయంలో కుశాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌కు ముందు ప్రెస్ మీట్‌లో కోహ్లీ 49వ సెంచరీ గురించి అడుగుతూ మీరు అతన్ని అభినందించాలనుకుంటున్నారా అన్న ప్రశ్నకు మొండీస్ స్పందిస్తూ కోహ్లీని నేనెందుకు అభినందించాలని అనడం వైరల్‌గా మారింది. అయితే తాజాగా శ్రీలంక కెప్టెన్ ఈ విషయంపై వివరణ ఇస్తూ కోహ్లీ పట్ల సానుకూలంగా స్పందించాడు. కోహ్లీ వన్డేల్లో 49వ సెంచరీలు కొట్టడం సాధారణమైన విషం కాదు. కోహ్లీకి శుభాకాంక్షలు చెప్పకపోవడం బాధగా ఉందన్నారు. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ రికార్డ్ బ్రేక్ చేసినందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. రానున్న రోజుల్లో కోహ్లీ మరిన్ని రికార్డులు బ్రేక్ చేస్తాడని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## వన్డేలో పరుగుల వరద పారించిన

# టాప్ 10 బ్యాటర్లు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్-2023 టోర్నీ తుది దశకు చేరుకుంది. ఈ వరల్డ్‌కప్ లీగ్‌దశ భారత్-నెదర్లాండ్స్ మ్యాచ్‌తో ముగిసింది. ఈ మెగా టోర్నీలో ఓటమి అనేది లేకుండా ఆడిన 9 మ్యాచ్‌లలోనూ భారత్ విజయం సాధించింది. ఫలితంగా 18 పాయింట్లతో భారత్ టాప్ ప్లేస్‌తో లీగ్ దశను ముగించి సెమీస్‌కు సిద్ధమవుతోంది. మరో రెండు రోజుల్లో ఈ సెమీ ఫైనల్స్‌కు సంబంధించిన మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలోనే పసికూన నెదర్లాండ్స్ 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగున నిలిచింది. అయితే ప్రతీసారి లాగే ఈ ఎడిషన్‌లోనూ బ్యాటర్ల హవా కొనసాగింది. కళ్లు చెదిరే సిక్స్‌లు, అబ్బురపరచే బౌండరీలతో పలువురు బ్యాటర్లు స్టేడియాన్ని హోరెత్తించారు. ఈ నేపథ్యంలోనే దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ అత్యధికంగా 4 దఫాలు సెంచరీ బాదగా, టోర్నీలో ఆయా జట్లకు చెందిన మరికొంత మంది 100 పరుగుల మార్క్‌ను అందుకున్నారు. భారత్ జట్టు బ్యాటర్లు సెంచరీల్లో ఒకింత వెనుకబడినప్పటికీ పరుగుల్లో మాత్రం ఏ మాత్రం తగ్గేదే లే అన్నట్లు వ్యవహరించారు. ప్రస్తుత మెగా టోర్నీలో అత్యధిక పరుగుల జాబితాలో ఏకంగా ముగ్గురు భారత్ జట్టు బ్యాటర్లు ఉన్నారు. పరుగుల వరద పారించిన టాప్ 10లో 594 పరుగులు చేసిన భారత్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, 591 పరుగులు చేసిన దక్షిణాఫ్రికాకు చెందిన క్వింటన్ డికాక్, 565 పరుగులు చేసిన న్యూజిలాండ్‌కు చెందిన రచిన్ రవీంద్ర, 503 పరుగులు చేసిన భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ, 499 పరుగులు చేసిన ఆస్ట్రేలియా బ్యాటర్ డేవిడ్ వార్నర్, 442 పరుగులు చేసిన దక్షిణాఫ్రికాకు చెందిన రస్సీ వాన్‌డర్ డస్సెన్, 426 పరుగులు చేసిన ఆస్ట్రేలియా మిచెల్ మార్ష్, 421 పరుగులు చేసిన భారత్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్, 418 పరుగులు చేసిన న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ మిచెల్, 404 పరుగులతో ఇంగ్లండ్ జట్టు బ్యాటర్ డేవిడ్ మలన్ ఉన్నారు.



# బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్‌కు పతకాల పంట

## 17 పతకాలను సాధించిన షట్లర్లు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** జపాన్ పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ టోర్నీలో భారత పారా షట్లర్లు పతకాల పంట పండించారు. జపాన్‌లో జరిగిన ఈ టోర్నీలో ఏకంగా 17 పతకాలను భారత్ షట్లర్లు సాధించారు. అందులో 3 స్వర్ణాలు, 4 రజతాలు, 10 కాంస్య పతకాలు ఉన్నాయి. మెన్స్ సింగిల్స్ ఎస్ఎల్ 3 కేటగిరీలో స్టార్ షట్లర్ ప్రమోద్ భగత్ 21-16, 21-19 తేడాతో సహచర ఆటగాడు మనోజ్ సర్కార్‌పై గెలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ఇక మెన్ డబుల్స్ ఎస్ఎల్ 3, ఎస్ఎల్ 4 కేటగిరీలో నేహాల్ గుప్తా-నవీన్ శివకుమార్ జోడీ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో మరో భారత జంట దీప్ రంజన్-మనోజ్ సర్కార్ జోడీని 19-21, 21-18, 17-21 తేడాతో చిత్తు చేసింది. అలాగే ఉమెన్స్ డబుల్స్ ఎస్ఎల్ %, ఎస్‌యూ 5 కేటగిరీలో మానసి-తులసిమతి మురుగేశన్ ద్వయం ఫైనల్‌లో పారాలింపిక్స్ చాంపియన్స్‌కు షాకిచ్చింది. ఇండోనేషియాకు చెందిన ఆక్టిలా-సాదియాపై 16-21, 11-21 తేడాతో గెలిచి బంగారు పతకానిన సాధించింది.

# ఉద్యోగులకు చుక్కలు చూపిస్తున్న ఐటి కంపెనీలు..

**ముంబై, నవంబరు 13:** గడచిన కొన్ని సంవత్సరాలుగా ఐటి బూమ్ పీక్స్‌కు చేరుకుంది. ఎవరిని ముట్టుకున్నా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అంటూ నాలుగు రాళ్లు వెనకేసుకోవాలని చూస్తున్నారు. కానీ ఇప్పుడు కాలం మారింది. ప్రస్తుతం ప్రపంచ మార్కెట్ల పతనంతో దేశీయ టెక్



కంపెనీలు అత్యంత గడ్డుకాలాన్ని చూస్తున్నాయి. వస్తున్న ఆదాయాలకు తగ్గుతున్న మార్జిన్లు తోడుకావడంతో పాటు పెరిగిన ఉద్యోగుల ఖర్చులతో కంపెనీలు రూటు మార్చేశాయి. ఈ క్రమంలో జీతాల పెంపుల కోసం కంపెనీలు మారే టెక్కీలకు కళ్లెం వేస్తున్నాయి. టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి టాప్ టెక్ దిగ్గజం కంపెనీలు తమ ఉద్యోగులకు అవసరమైన నైపుణ్యాలను నేర్పిస్తూ, కొత్త నియామకాలను దాదాపుగా తగ్గించేశాయి. దీంతో అట్రిషన్ రేటు తగ్గింది. చాలా మంది ఐటి ఉద్యోగులు ప్రస్తుతం వారు పనిచేస్తున్న కంపెనీల్లోనే కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాధాణంగా ఐటి రంగంలో వేతన పెంపులు 7-12 శాతం మధ్య ఉంటాయి. అయితే కరోనా కాలంలో టెక్కీలకు డిమాండ్ పెరగడం వల్ల కంపెనీలు ఉద్యోగులను ఆకర్షించేందుకు వారి పాత జీతంపై 30-40శాతం పెంపును ఆఫర్ చేశాయి. అయితే ఇప్పుడు మాత్రం జీతాల పెంపు కోసం కంపెనీలు మారే ఉద్యోగులకు పెద్దగా ప్రయోజనం ఉండడం లేదు. కంపెనీలు సైతం ఖర్చుల మదింపులో భాగంగా ఎక్కువ వేతనాలను ఆఫర్ చేసేందుకు సుముఖంగా లేవని పలు నివేదికలు చెబుతున్నాయి. వాస్తవానికి తక్కువ జీతానికైనా ఉద్యోగం దొరికితే చాలని ఫ్రెషర్లు, రేసిషన్‌లో ఉద్యోగాలు కోల్పోయిన టెక్కీలు అనుకుంటున్నారు. టిసిఎస్ వంటి కంపెనీలు వార్షిక వ్యాపారంలో 440 మిలియన్ డాలర్లు నష్టపోతున్నందున కొత్త ఉద్యోగులను భారీగా తగ్గించాలి. ఫలితంగా ఐటి రంగంలో మొత్తం ఉపాధి తగ్గింది. గత కొన్ని నెలలుగా జిసిసి కంపెనీలు మాత్రమే టెక్ ఉద్యోగులను నియమించుకున్నాయి. ప్రస్తుతం లేబర్ మార్కెట్లో టెక్ వర్కర్ల సప్లై పెరిగినప్పటికీ, ఖాళీల సంఖ్య తక్కువగానే ఉన్నాయి. దీంతో కొత్త కంపెనీలోకి మారే ఉద్యోగులకు ఆఫర్ చేస్తున్న హైక్స్ సగానికిపైగా పడిపోయాయి. ప్రస్తుతం కంపెనీలు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డైటా సైంటిస్టులు, డేటా ఇంజినీర్లు, క్లౌడ్ ఇంజినీరింగ్ వంటి నిపుణులకు మాత్రమే మెరుగైన ప్యాకేజీలను ఆఫర్ చేస్తున్నాయి. చాలా కంపెనీలు కొత్త ప్రాజెక్టులు తగ్గడంతో అనేక మంది ఉద్యోగులను బెంచ్‌పై కొనసాగిస్తున్నాయి. పరిస్థితులు రానున్న త్రైమాసికాల్లో వేగంగా మారకపోతే కంపెనీల్లో ఉద్యోగుల ఊచకోత తప్పదని ఈ రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఈక్విటీ ఫండ్స్‌లోకి భారీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ అక్టోబర్‌లోనూ ఇన్వెస్టర్ల ఆదరణ చూరగొన్నాయి. నికరంగా రూ.20వేల కోట్లను ఆకర్షించాయి. సెప్టెంబర్‌లో వచ్చిన రూ.14,091 కోట్లతో పోలిస్తే 40శాతానికిపైగా పెరిగాయి. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) రూపంలో నెలవారీగా వచ్చే పెట్టుబడులు రూ.16,928 కోట్ల మైలురాయిని చేరాయి. సిప్ రూపంలో ఒక నెలలో వచ్చిన గరిష్ఠ స్థాయి పెట్టుబడులు ఇవే కావడం గమనించొచ్చు. అక్టోబర్ నెలలో నాలుగు కొత్త మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) విడుదల చేసింది. అక్టోబరు నెలలో నాలుగు కొత్త మ్యూచువల్ ఫండ్ పథకాలు నిధుల సమీకరణ కోసం మార్కెట్లోకి రాగా, ఇవి రూ.2,996 కోట్లను సమీకరించాయి. స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లోకి అత్యధికంగా రూ.4,495 కోట్ల మేర పెట్టు బడులు వచ్చాయి. గత కొన్ని నెలలుగా స్మాల్‌క్యాప్ మ్యూచువల్ ఫండ్ పథకాలు పెద్ద మొత్తంలో పెట్టుబడులను ఆకర్షిస్తుండడం గమనించొచ్చు. థీమ్యాటిక్ ఫండ్స్ రూ.3,896 కోట్ల పెట్టుబడులను



ఆకర్షించాయి. వరుసగా ఐదు నెలలె పాటు పెట్టు బడులను కోల్పోయిన లార్జ్‌క్యాప్ పథకాల దశ మారింది. ఇవి నికరంగా రూ.724 కోట్లను రాబట్టాయి. డెట్ మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లోకి నికరంగా రూ.42,634 కోట్ల పెట్టుబడులువచ్చాయి. సెప్టెంబర్‌లో డెట్ విభాగం నుంచి నికరంగా రూ.లక్ష కోట్లు బయటకు వెళ్లడం విశేషం. డెట్‌లో లిక్విడ్ ఫండ్స్ రూ.32,694 కోట్లను ఆకర్షించాయి. గిల్ట్ ఫండ్స్‌లోకి రూ.2వేల కోట్లు వచ్చాయి. గోల్డ్ ఇటిఎఫ్‌లోకి రూ.841 కోట్లు వచ్చాయి. అన్ని విభాగాల్లోకి కలిపి అక్టోబర్‌లో రూ.80,528 కోట్లు వచ్చాయి. మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమ నిర్వహణలోని ఆస్తులు సెప్టెంబర్ చివరికి ఉన్న రూ.46.58 లక్షల కోట్ల నుంచి రూ.46.71 లక్షల కోట్లకు పెరిగాయి.

# వాణిజ్యం

# పని గంటల విషయంలో మోతీలాల్ ఓస్వాల్ కొత్త రూల్!

**ముంబై, నవంబరు 13:** పనిగంటలపై ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలు టెక్ ప్రపంచంలో ప్రకంపనలు సృష్టిస్తూనే ఉన్నాయి. ఇప్పటికే పలు కంపెనీల అధినేతలు, ఆయా సంస్థలు సిఇఒలు తమదైన శైలిలో స్పందించారు. అయితే ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ కంపెనీ మాత్రం వాటికి కాస్త భిన్నంగా ప్రవర్తించి షాక్ ఇచ్చింది. దేశంలో పేరుమోపిన ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కొత్త పాలసీని రూపొందించింది. ఉద్యోగులు వారి షిఫ్ట్ టైమ్ 8-8.5 గంటలు దాటిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పనిచేయడానికి వీలులేదని పేర్కొంది. సిబ్బంది ఆరోగ్యం, ఉత్పాదకతను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. కేవలం పాలసీ ప్రవేశపెట్టడంతోనే సరిపెట్టలేదని గ్రూప్ చీఫ్ హెచ్‌ఆర్ నిరేన్ శ్రీవాస్తవ తెలిపారు. దీనిని పాటించేందుకు ముంబైలోని కంపెనీ ప్రధాన కార్యాలయం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిర్దేశిత సమయానికి 45 నిమిషాల గ్రేస్ పీరియడ్ అనంతరం ఇ-మెయిల్స్ పనిచేయకుండా సర్వర్లను మూసివేస్తున్నట్లు వెల్లడించారు. షిఫ్ట్‌కు మించి ఆఫీసులో ఎవరూ ఉండకుండా బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. కొత్త పాలసీపై గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ మోతీలాల్ ఓస్వాల్ స్పందించారు. పని గంటల సంఖ్య ముఖ్యం కాదని, ఉద్యోగుల మనశ్శాంతి, సంతృప్తి, శ్రేయస్సు మరియు ఉత్పాదకతను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ కొత్త విధానం వల్ల సిబ్బంది తమ ఆరోగ్యం,




కుటుంబ జీవితానికి ప్రాధాన్యత ఇచ్చే స్వేచ్ఛ దొరుకుతుందని అభిప్రాయపడ్డారు.

# యుఎస్ క్రెడిట్ రేటింగ్ తగ్గించిన మూడీస్

**వాషింగ్టన్, నవంబరు 13:** ప్రపంచ పెద్దన్నగా చెప్పుకుంటున్న అమెరికా వాస్తవానికి అతిపెద్ద అప్పుల సుడిగుండంపై తేలియాడుతున్న ఆర్థిక వ్యవస్థ. అందుకే అక్కడ ఏం జరిగినా అది మొత్తం ప్రపంచ దేశాలను అతలాకుతలం చేసేస్తుంది. తాజాగా దిగజారుతున్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ప్రఖ్యాత రేటింగ్ ఏజెన్సీ మూడీస్ అమెరికా క్రెడిట్ రేటింగ్ తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. గతంలో కొనసాగించిన స్థిర రేటింగ్ నుంచి ప్రతికూలంకి తగ్గించడం ప్రస్తుతం పెద్ద దుమారం సృష్టిస్తోంది. అమెరికా ఆర్థిక లోటు ఎక్కువగా ఉండడం, రుణ స్థోమత క్షీణించడం రేటింగ్ తగ్గింపుకు ప్రధాన కారణంగా ఏజెన్సీ పేర్కొంది. అయితే దీనిని అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వం నుంచి ఆగ్రహానికి మూడీస్ గురైంది. దీనికి ముందు మరో ప్రఖ్యాత రేటింగ్ సంస్థ ఫిచ్ కడూఆ అమెరికా ఆర్థిక వ్యవస్థకు అందిస్తున్న రేటింగ్‌ను తగ్గించిన విషయం విదితమే. ఫెడరల్ వ్యయం, రాజకీయ ధ్రువణత పెట్టుబడిదారులకు పెరుగుతున్న ఆందోళనకు కారణంగా ఉంది. యుఎస్ ప్రభుత్వ బాండ్ ధరలను 16 సంవత్సరాల్లో కనిష్టస్థాయికి తీసుకువెళ్లిన అమ్మకానికి దారి తీసింది. వడ్డీ ఖర్చులు బడ్జెట్‌లో ఎక్కువ వాటాను తీసుకుంటాయని, రుణ భారం




పెరుగుతూనే ఉంటుందని యుఎస్ ప్రధాన ఆర్థికవేత్త క్రిస్టోఫర్ హాడ్జ్ వ్యాఖ్యానించారు. ఇలాంటి తరుణంలో అమెరికా ఇజ్రాయెల్ యుద్ధానికి భారీగా ఆర్థిక సహాయాన్ని అందిస్తోందఇ. ఇది యుఎస్ ఖజానాపై మరింతగా భారాన్ని మోపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో అమెరికా ఆర్థిక వ్యవస్థపై రేటింగ్ తగ్గించడం వల్ల పెట్టుబడిదారుల్లో నమ్మకం తగ్గిపోతుందని, పైగా అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలితే అది భారత్ వంటి అదే వర్ధమాన దేశాల స్టాక్ మార్కెట్లను, వాణిజ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు భావిస్తున్నారు. దీని కారణంగా సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ముహురత్ ట్రేడింగ్ కూడా ప్రతికూలంగాప్రభావితం అవుతుందనే ఆందోళనలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

# ఈ స్టాక్స్ బ్రోకరేజ్ భారీ అంచనాలు!

**ముంబై, నవంబరు 13:** గడచిన దీపావళి నుంచి ఇప్పటి వరకు సంవత్ 2079లో దేశీయ స్టాక్ మార్కెట్లు మెరుగైన పనితీరును కనబరిచాయి. గ్లోబల్ మార్కెట్లలో ఒడుదుడుకులు, పతనం ఉన్నప్పటికీ బిఎస్ఇ లార్జ్‌క్యాప్ 8శాతం, స్మాల్‌క్యాప్ సూచి 33శాతం రాబడులను అందించాయి. ఈ క్రమంలో హిందువుల నూతన సంవత్సరంగా భావించే సంవత్ 2080 కోసం చాయిస్ బ్రోకింగ్ సంస్థ పెట్టు బడికి అనుకూలమైన కంపెనీలను ఇన్వెస్టర్లకు సూచిస్తోంది. ఈ క్రమంలో ముందుగా యాథార్థ్ హాస్పిటల్ అండ్ ట్రామా కేర్ సర్వీసెస్ కంపెనీ షేర్లు మంచి రాబడిని అందిస్తాయని సూచించింది. ఇది ఢిల్లీ- ఎన్సీఆర్ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైన్ కలిగి ఉంది. ప్రస్తుతం స్టాక్ ధర రూ.372ఉండగా, టార్గెట్ ధర రూ.523 గా బ్రోకరేజ్ వెల్లడించింది. అంటే ఇన్వెస్టర్లు దాదాపు 40 శాతం లాభాలను పొందనున్నారు. బ్రోకరేజ్ ఎంచుకున్న రెండవ కంపెనీ భారత్ డైనమిక్స్. ఇది మిలిటరీ ఆయుధాల తయారీ రంగంలో తన వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. దేశీయ మిలిటరీ అవసరాలు తీర్చడంలో కంపెనీ ఉన్నందున బ్రోకరేజ్ సానుకూలంగా ఉంది. ప్రస్తుతం స్టాక్ ధర రూ.1,038 ఉన్నప్పటికీ రానున్న కాలంలో 29.5 పెరిగి రూ.1,346ను చేరుకుంటుందని పేర్కొంది. ఇదే క్రమంలో



లుమ్యాక్స్ ఆటో టెక్నాలజీస్ కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు అనువైనవిగా పేర్కొంది. ఈ స్టాక్ ప్రస్తుతం ధర రూ.336గా ఉన్నప్పటికీ రానున్న కాలంలో రూ.457ను తాకుతుందని బ్రోకరేజ్ అంచనా వేస్తోంది. ఇక నాలుగో పేరుతో మహీంద్రా లైఫ్ స్పేస్ డెవలపర్స్ కంపెనీ షేర్లను చాయిస్ బ్రోకరేజ్ రానున్న యేడాది కోసం సూచించింది. కంపెనీ ఆర్థిక పనితీరు మెరుగ్గా ఉండడంతో పాటు కొత్త ప్రాజెక్టులు చేపట్టడంపై బ్రోకరేజ్ సానుకూలంగా ఉంది. ప్రస్తుతం స్టాక్ ధర రూ.495 వద్ద ఉన్నప్పటికీ, రానున్న కాలంలో రూ.594ని చేరుకుంటుందని పేర్కొంది. ఇక 5వ కంపెనీ దాల్మియా భారత్. సిమెంట్ వ్యాపారంలో ఉన్న కంపెనీ అధిక డిమాండ్ చూస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ తన ఖర్చులను తగ్గించుకోవడంపై ఎక్కువగా దృష్టిసారించిందని బ్రోకరేజ్ గుర్తించింది. ప్రస్తుతం షేర్ ధర రూ.2,109 వద్ద ఉన్నప్పటికీ, రానున్న కాలంలో రూ.2,515 స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తోంది. అలాగే కంపెనీ రేటింగ్ కూడా మెరుగుపడుతోంది. ఇదే క్రమంలో కంపెనీ ఎల్అండ్‌టి టెక్నాలజీ సర్వీసెస్ షేర్లను ఇన్వెస్టర్లకు బ్రోకరేజ్ సూచిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.